## ప్రైవేట్ ఆసుపత్రుల వారు రిజిస్టర్ చేయించుకోవాలి



16లో.. జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 29, ఏప్రిల్ 2025 | 16 పేజీలు


# ఆపరేషన్ కర్రెగుట్టలు షురూ..



- కర్రెగుట్టలపైకి చేరకుకున్న భద్రతా బలగాలు
- కరిగట్టలపై లాండ్ అయిన హెలీకాప్టర్
- మావోయిస్టులను చుట్టుముట్టిన భద్రతా బలగాలు
- 200 మంది మావోయిస్టులు ఉండే అవకాశం..?
- శాంతి చర్చలపై ఊసేఎత్తని మావోయిస్టు ప్రభావిత ప్రభుత్వాలు
- కేంద్ర ప్రభుత్వం కనుసన్నల్లోనే ఆపరేషన్
- మౌనం వహిస్తున్న మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలు
- శాంతి చర్చలు జరపాలని వేడుకోలు
- మావోయిస్టు కేంద్ర కమిటీ అభయ్ పేరిట మరో లేఖ విడుదల

**ములుగు క్రైం, ప్రభాతవార్త:** ఓ వైపు పహల్గా ఉగ్రవాదులకు ఊతం ఇచ్చిన దాయాది దేశం పాకిస్తాన్ పై యుద్ధం ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం మరోవైపు దేశ ప్రజలు ( మావోయిస్టు)లపై దండకారణ్యంలో మరో యుద్ధ వాతావరణాన్ని సృష్టించింది..గడిచిన వారంరోజులుగా దండకారణ్యంలోని కర్రిగట్టల్లో ఏం జరుగుతుందని దేశ వ్యాప్తంగా తీవ్ర చర్చాంశనీయంగా మారింది.మావోయిస్టులు ఆయుధాలు వీడి స్వచ్ఛందంగా లొంగిపోవాలని లేదంటే వారి అంతం తప్పదని 2026 మార్చి కల్లా మావోయిజంలేని భారత్ ను చూస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పలు దఫాలుగా ప్రకటించారు. ఆయన ప్రకటనపై విబిన్న స్వరాలు వినిపించినా నేడు దండకారణ్యంలోని కర్రిగుట్టల్లో జరుగుతున్న దాడులను చూస్తుంటే శత్రుదేశంపై భద్రతా బలగాలు పోరాడుతున్నాయా అన్న సందేహాలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి..



2లో..

## అక్రమ నిర్మాణాలపై చర్యలేవి



2లో..

- అనుమతులు లేకుండానే ఇంటి నెంబర్
- సాగు భూముల్లో అక్రమ నిర్మాణం
- అధికార పార్టీ పేరు చెప్పుకుని బెదిరింపులు
- అధికారుల్లో అయోమయం









## రాజుపేటలో ఇష్టారాజ్యంగా అక్రమ ఇండ్ల నిర్మాణాలు



2 లో..

- ఏజెన్సీ చట్టాలకు తూట్లు పొడుస్తున్న అధికారులు
- కళ్ల ముందు నిర్మాణాలు జరుగుతున్న పట్టింపు లేని వ్యవహారం

**నర్సంపేట, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** నర్సంపేట మండలాన్ని ఆనుకొని ఉన్న రాజుపేట ఏజెన్సీ గ్రామం, ఈ గ్రామం పరిధిలో ఉన్న భూములకు 1/70 పీసా చట్టం వర్తిస్తుంది. ఈ చట్టం ప్రకారం ఈ ఏజెన్సీ ఏరియాలో ఉన్న భూములు కొన్నేళ్ల క్రితం ప్రజలకు సాగు చేసుకోవడానికి ప్రభుత్వం భూములను ఇచ్చింది. ఇలాంటి భూములను ఎవరైతే సాగు చేసుకుంటారో వారి తదనంతరం వారసత్వం క్రింద తిరిగి సాగుచేసుకునే అవకాశం మాత్రమే ఉంటుంది. ఎలాంటి క్రయ, విక్రయాలు చేయడానికి అవకాశం లేదు. ఇలాంటి భూముల్లో నిర్మాణాలకు సైతం నిషేదం వర్తిస్తుంది. కాని రాజుపేట గ్రామంలో విచ్చలవిడిగా పదుల సంఖ్యలో ఇండ్ల నిర్మాణాలు కొనసాగుతూనే ఉన్నాయి.




# ఆపరేషన్ కర్రెగుట్టలు షూరూ..



మొదటిపేజీ తరువాయి

గడిచిన వారంరోజులు కరిగుట్టల్లో మకాం వేసిన మావోల అంతమే అంతిమ నిర్ణయంగా విశృత కూబింగ్ జరుగుతుంది..

### మావోల అంతం ఇక షూరు...

కరిగుట్టల్లో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులతోపాటు రాష్ట్ర కమిటీ సభ్యులు మావోయిస్టు మోస్టు వాండెట్ నేత పిఎల్ జిఏ మొదటి బెటాలియన్ కమాండర్ హిడ్మాతో పాటు మావోయిస్టు సభ్యులు అందరూ ఆ ప్రాంతంలో తలదాచు కున్నారని నిఘా వర్గాల సమాచారం మేరకు సాయుధ బలగాలు డిఆర్జీ ఎస్టీఎఫ్ సిఆర్పీఎఫ్ కోబ్రా బిఎస్ ఎఫ్ బలగాలు 10 వేల మందిని మోహరించింది కేంద్ర ప్రభుత్వం.. ఎత్తైన గుట్టలు కాకులు దూరని కారడవిలో సెర్చ్ ఆపరేషన్ భద్రతా బలగాలకు పెద్ద సవాల్ గా మారింది..గడిచిన వారంరోజుల వ్యవధిలో భద్రతా బలగాలు సాదించిన విజయం పెద్దగా లేదని చెప్పవచ్చును.44 డిగ్రీల ఉష్ణోగ్రత సెర్చ్ ఆపరేషన్ కొనసాగించలేని పరిస్థితి జవాన్ల అనారోగ్య పరిస్థితి ఇటువంటి తరుణంలో బలగాలను వెనక్కి రప్పించేందుకు చత్తీస్‌గఢ్ ప్రభుత్వం సిద్ధం అయ్యింది...కేంద్ర ప్రభుత్వం తో ఆదిశగా చర్చలు జరిపినట్లు తెలిసింది.రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనకు కేంద్ర హోంశాఖ అంగీకరించలేదు.అవసరమైతే అదునపు బలగాలను ఉపయోగించుకోవాలని అందుకు అవసరమైన ఏర్పాట్లు సిద్ధం చెసుకోవాలని ఆదిశగా అడుగులు వేసింది..కరిగట్టలకు సమీపంలో తెలంగాణా చత్తీస్‌గఢ్ ప్రాంతాలలో పెద్దఎత్తున పారామిలిటరీ అదనపు బలగాలను రంగంలోకి దింపింది..దీంతో గ్రామాల్లో ఎక్కడ చూసినా భద్రతా బలగాలే కనిపిస్తున్నారు.అసలు కరిగుట్టలగలో ఏం జరుగుతుంది అన్న ఆందోళన సామాన్య ప్రజానికంలో సైతం ఉత్పన్నం అవుతున్న ప్రశ్న..

### కర్రెగుట్టలపై లాండ్ అయిన హెలికాప్టర్

ఆపరేషన్ కర్రిగుట్టలు చేపట్టి నేటికి వారంరోజుల తర్వాత గట్టలపై హెలికాప్టర్ లాండ్ అయ్యింది.గడిచిన వారంరోజుల వ్యవధిలో భద్రతా బలగాలు గుట్టలపై చేరుకోవడాని పలు రకాల ఇబ్బందులను ఎదుర్కొన్నారు.భద్రతా బలగాలు అక్కడికి చేరుకున్నాక ఏరియాని తమ ఆధీనంలోకి తీసుకొని హెలికాప్టర్ లాండ్ అవ్వడానికి మార్గాన్ని సులభం చేసారు..దీంతో కర్రిగుట్టలను పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకున్నట్లు అయ్యింది..కర్రిగుట్టల్లో ని ప్రధాన గుహలు ఒక్కొక్కడినీ తమ ఆధీనంలోకి తీసుకున్న భద్రతా బలగాలు సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి..

### మావోయిస్టులను చుట్టుముట్టిన బలగాలు

కరిగుట్టల్లో మావోయిస్టులు మకాం వేసిన గుహలను భద్రతా బలగాలు చేదిందినట్లు ఉహగానాలు వినిపిస్తున్నాయి..ఇప్పటికే వారు ఉన్న గుహలను డ్రోన్ల సహయంతో గుట్టు రాబట్టిన బలగాలు ఆదిశగా అడులుగు వేస్తున్నట్లు తెలుస్తుంది. సుమారు 100 నుండి రెండు వందల వరకు మావోయిస్టులు ఉన్న స్థావరాలను ఇప్పటికే గుర్తించి బలగాలు అక్కడకు



भारत की कम्युनिस्ट पार्टी (माओवादी)

केंद्रीय कमेटी

प्रेस विज्ञप्ति

दिनांक: 25 अप्रैल, 2025

चेरుకొనే పక్రియ కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది. నేడో రేపో ఆపరేషన్ కరిగుట్టలు ఓ కొలిక్కి వచ్చే అవకాశం కనిపిస్తుంది...

### కగార్ పై రాష్ట్ర ప్రభుత్వాల మోనం..

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కాగార్ పై మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలు మోనం వహిస్తున్నాయి.శాంతి చర్చలకు మీము సిద్దం అని మావోయిస్టు కేంద్ర రాష్ట్ర కమిటీ సభ్యులు పలు ధపాలుగా విజ్ఞప్తి చేసినా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు మోనం వహిస్తున్నాయి.ఆపరేషన్ కగార్ కేంద్ర ప్రభుత్వం కనుసన్నల్లో జరగడంతో ఏం మాట్లడలేని పరిస్థితి రాష్ట్రాల ప్రతిపాదనను కేంద్రం ఏం పట్టించుకోకుండా మావోల అంతమే లక్షంగా ముందుకు సాగడంతో ఆయా ప్రభుత్వాలు ఏంచేయలేని నిస్సాయత స్థితిలో ఉన్నట్లు కనిపిస్తుంది. మరోవైపు మానవ హక్కుల సంఘాలు ఆయా ప్రభుత్వాలను సంప్రదిస్తున్నా ఎటువంటి ప్రయోజనం చేకూడం లేదు..అపరేషన్ కరిగట్టలు ఒకటి రెండురోజుల్లో కొలిక్కి వచ్చే అవకాశం ఉండటంతోపాటు కేంద్ర బలగాలు మావోలను చుట్టుముట్టడంతో మరో దఫా చర్చల అంశం ప్రస్థావనకు వచ్చింది.మావోయిస్టు కేంద్రకమిటి అధికార ప్రతినిది అభయ్ పేరిట సోమవారం పత్రికలకు లేక విడుదల కావడం సంచలనం కలిగించింది

# అక్రమ నిర్మాణాలపై చర్యలేవి

మంగపేట ఏప్రిల్28, ప్రభాతవార్త

వ్యవసాయ పట్టాభూమిలో అక్రమంగా నిర్మాణం చేపట్టారు. దానికి గ్రామ పంచాయతీ కానీ, రెవెన్యూ అధికారులు కానీ అనుమతులు ఇవ్వదని తెలిసింది. అక్రమంగా నిర్మాణం చేపడుతున్న అతను అధికార పార్టీ నాయకుడు కావడంతో అధికారులు సైతం అయోమయానికి గురై తమకు తెలియనట్లుగా వ్యవహరిస్తున్నారు. దీనికి మంగపేట మండలానికి చెందిన ప్రముఖ అధికార పార్టీ నాయకుడి అండదండలు ఉన్నాయని అందుకే అధికారులు కూడా చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. అధికార పార్టీ నాయకులేతే ఏదైనా చేయవచ్చా. ఎటువంటి పనులకైనా కొమ్ముకాస్తారా. మాట వినకుంటే మంత్రిగారి మనుషులం అంటూ అధికారులను, స్థానిక ప్రజలను బెదిరింపెలకు దిగుతున్నారా అంటే అవుననే అంటున్నారు. మండల ప్రజలు. అనుమతులు లేకపోయినా పర్వాలేదు మేమున్నాం అని అధికార పార్టా నాయకులు అభయమిస్తున్నారు. అనుమతులు లేకుండా వ్యవసాయ భూముల్లో కొత్తగా నిర్మాణాలు చేపడితే దానికి రెవెన్యూ అధికారుల అనుమతి, తర్వాత గ్రామ పంచాయతీ నుండి అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. అయితే వివాధాస్పధంగా ఉన్న భూముల్లో అధికార పార్టీకి చెందిన అతను ఎటువంటి అనుమతులు తీసుకున్నాడు అంటే ప్రశ్నార్ధకం. ఇదిలా ఉండగా సాగు భూమిలో నిర్మాణం చేపట్టడానికి ఎటువంటి అనుమతులు తీసుకోకుండా నాలా కన్వన్షన్‌లోకి మార్చకుండా, గ్రామ పంచాయతీ అనుమతులు లేకుండా యధేచ్చగా నిర్మాణం చేపట్టారు. కమలాపురం మేజర్ గ్రామ పంచాయతీలో డబ్బులు ఇస్తే ఎటువంటి అనుమతులైనా ఇవ్వడానికి సిద్దమంటున్నారు ఇక్కడి అధికారులు. అదే విధంగా వ్యవసాయ భూమిలో అదీ వివాదాస్పధంగా ఉన్నటు వంటి దానిలో ఎటువంటి నిర్మాణం లేక పోయినప్పటికీ నిర్మాణం ఉ ందని చెప్పి వారికి సమర్పించుకుని గతంలోనే ఇల్లు నిర్మించుకున్నామని తప్పుడు సమాచారం, తప్పుడు సమాచారం ఇచ్చి దానికి దొడ్డిదారిన ఇంటి నెంబర్ తీసుకున్నారు. దీనిలో పంచాయతీ కార్యాలయంలో క్రింది స్థాయి సిబ్బందిలో ఒకరు డీల్ కుదిరించినట్లు తెలిసింది. అధికార పార్టీ నాయకులకు అధికారులు బయపడుతున్నారా లేక ఎందుకులే రిస్క్ అని వదిలేస్తున్నారో తెలియని పరిస్థితి నెలకొంది. అక్రమంగా నిర్మిస్తున్న దానిపై రెవెన్యూ, గ్రామ పంచాయతీలో పిర్యాదులు చేసిప్పటికీ వారు ఒక్కసారి నోటీసులు ఇచ్చి చేతులు దులుపు కున్నారు. ఆనోటీసులను ఖాతరు చేయకుండా నిర్మాణాన్ని చేపడుతున్నారు. అధికారులు అధికార పార్టీ నాయకులకు ఒక రూల్, ఇతరులకు ఒక రూలా అని మండల ప్రజలు అధికారులను ప్రశ్నిస్తున్నారు. అధికారులు సైత ం కాసులకు కక్కుర్తి పడి నిబంధనలకు విరుద్దంగా అడ్డదారుల్లో అనుమతులు ఇస్తున్నారు. ఇదే మని ప్రశ్నిస్తే గతంలో ఉన్న అధికారులు ఇచ్చారు తమకు సంబంధం లేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఎవరు ఇచ్చినా అది సక్రమమా, లేక అక్రమమా చూడాల్సి ంది అధికారులే అన్నది మర్చిపోయారా. అక్రమమైతే చర్యలు తీసుకు అధికారం వారికి లేదా ఎందుకంత నిర్లక్ష్యం అనేది ప్రశ్న. ఇప్పటికైనా ఎటువంటి అనుమతులు లేకుండా, దొడ్డిదారిన అదికారులను లెక్క చేయకుండా పనులు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. అధికార పార్టీ పేరు చెప్పుకుని అక్రమంగా అనుమతులు తీసుకుని, అక్రమంగా నిర్మాణాలు చేపడుతూ అధికాలను బెదిరింపులకు గురి చేస్తూ పార్టీకి చెడ్డ పేరు తెస్తున్న చోటా నాయకులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. అక్రమ నిర్మాణాలపై ఇప్పటికైనా సంబందిత అధికారులు స ్పందిస్తారా లేదా అన్నది వేచి చూడాల్సి ఉంది,

# రాజుపేటలో ఇష్టారాజ్యంగా అక్రమ ఇండ్ల నిర్మాణాలు

అధికారులు నిత్యం తమ కళ్లతో అక్రమ నిర్మాణాలను చూస్తున్నారే కాని ఏమాత్రం పట్టించుకోకుండా ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు. రాజుపేట గ్రామం మీదుగా ములుగు నుంచి అడవిమల్లంపల్లి నర్సంపేట మీదుగా 365 జాతీయ రహదారి నిర్మాణం 15 సంవత్సరాల క్రితం అయింది. దీంతో జాతీయ రహదారి పక్కన ఉన్న భూములకు అమాంతం ధరలు పెరిగాయి. దీనికి తోడు నర్సంపేట పట్టణాన్ని ఆనుకొని ఉండటం వల్ల శరవేగంగా అభివృద్ధి వైపు ప్రయాణిస్తుంది. ప్రత్యేక తెలంగాణ ఆవిర్భవించి 2014 బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా సాగడంతో నర్సంపేట ప్రాంతంలో భూముల రేట్లకు రెక్కలొచ్చాయి. ఏకంగా ఎకరం భూమి రూపాయలు కోట్లకు పైగానే ధర పలుకుతుంది. ఈ క్రమంలో పదేండ్ల కాలంలో నర్సంపేట పరిధిలో ఉన్న ప్రభుత్వ, అసైన్డ్ భూములు యదేచ్చగా రియల్టర్ల ఆక్రమణకు గురయ్యాయి. ఎటుచూసిన భూదందా అక్రమ రియల్ ఎస్టేట్ వ్యాపారాలు, ఫ్లాట్ల కొట్లాటలు యదేచ్చగా జరుగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో రాజుపేట ఏజెన్సీ ఏరియాలో ఖాళీగా ఉన్న భూములపై రియల్టర్ల కన్ను పడింది. ఒక్కొక్కరుగా ఈ ప్రాంతంలో ఉన్న భూములపై కన్నేసి రియల్ ఎస్టేట్ వ్యాపారంతో పాటు అక్రమ ఇండ్ల నిర్మాణాన్ని సైతం కొనసాగిస్తున్నారు. అంతేకాకుండా ఈ ఏరియాలో ఉన్న చెరువులు, కుంటలల్లో అక్రమంగా మట్టిని సైతం తోడేస్తున్నారు. ఈ గ్రామంలో అక్రమ నిర్మాణాలను గతంలో పాలకులతో పాటు పంచాయతీ అధికారులు ప్రోత్సహించారనే ఆరోపణలు బాహాటంగా వినిపించాయి. ఇంటి నిర్మాణానికి లంచాలు తీసుకొని ప్రోత్సహిస్తూ వస్తూనే ఉన్నారు. ఏజెన్సీ చట్టాలను పకడ్బంధీగా అమలు చేయాల్సి న అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. యదా రాజా తదా ప్రభ అన్నట్లు ఎవరేమి చేసుకుంటే మాకేమిలే అన్నట్లుగా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. నర్సంపేట మున్సిపల్ పరిధిలో అన్ని అనుమతులు ఉన్న ఫ్లాట్లలో ఇండ్లు కట్టుకోవాలంటే ఇంటి అనుమతికి అధికారులు, ప్రజాప్రతినిధులు లంచాలు తీసుకుంటున్నారనే ఆనవాయితి వినిపిస్తుంది. ఈ క్రమంలో ఎలాంటి అనుమతులు ఇవ్వడానికి ఆస్కారం లేని రాజుపేట ఏరియాలో ఇండ్ల నిర్మాణాలకు అనుమతులు ఇస్తున్నారంటే అవినీతి ఏ స్థాయిలో జరుగుతుందో తెలుసుకోవాల్సి న అవసరం ఉంది. గడిచిన ఐదేళ్లలో సర్పంచ్ కనుసన్నల్ల అక్రమ ఇండ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయనే ఆరోపణలు బాహాటంగా వినిపించాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సర్పంచ్‌ల పదవికాలం ముగియడంతో గ్రామాలలో ప్రత్యేక అధికారుల పాలనతో పాటు పంచాయతీ కార్యదర్శులు విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం అధికారులుగా ఉండి బాధ్యతాయుతంగా పనిచేయాల్సి న పంచాయతీ అధికారి ఏమాత్రం పట్టించుకోకపోవడం వల్ల జాతీయ రహదారి పక్కన విచ్చలవిడిగా ఇండ్లు నిర్మాణాలు జరుగుతూనే ఉన్నాయి. అదేవిధంగా ఎక్కడ ఖాళి స్థలం ఉంటే అక్కడ ఇంటి నిర్మాణం కొనసాగుతుంది. రాజుపేటకు జాతీయ రహదారి నర్సంపేటను ఆనుకొని ఉన్నది. అదేవిధంగా పాఖాల రోడ్డు నుంచి ఖానాపురం మండలం అశోకనగరం దారికి ఇరువైపుల రాజుపేట పంచాయతీ పరిధిలో భూములు ఉంటాయి.



ఎన్నో ఏండ్ల క్రితం నిబంధనలకు విరుద్దంగా ఈ ఏరియాలో రైస్‌మిల్లులు కూడా వెలిశాయి. ఈ ఏజెన్సీ ఏరియాలో విచ్చలవిడిగా ఆక్రమణలు జరుగుతున్నప్పటికి అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఇట్టి విషయమై పలుమార్లు పలు సంఘాల నాయకులు మండల అధికారులకు, జిల్లా అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినప్పటికి ఫలితం లేకుండా పోయింది. 2011 జనాభా లెక్కల ప్రకారం గ్రామంలో 580 ఇండ్లు ఉన్నాయి. సుమారు 2వేల జనాభాతో వెయ్యి హెక్టార్లు అనగా సుమారు రెండు వేల హెక్టార్లలో గ్రామం విస్తరించి ఉంది. ఈ ఏరియాలో షెడ్యూల్ తెగలకు చెందిన సుమారు 1500 మంది ఉండగా షెడ్యూల్ కులాలకు చెందిన వారు 200 మందికి పైగా ఉన్నట్లు తెలుస్తోంది. గడిచిన 15 యేండ్లలో ఇండ్ల నిర్మాణంతో పాటు ఇతర కులాల జనాభా కూడా గ్రామంలో నివాసం చోటుచేసుకున్నాయి. పదేండ్లలో సుమారుగా 300 ఇండ్లు నిర్మాణం అయినట్లు తెలుస్తోంది. రోజు రోజుకు ఇంటి నిర్మాణాలు పెరుగుతున్నాయే తప్పా ఎవరు అడ్డుకున్న పరిస్థితి కనపడటం లేదు. వర్త వ్యాపార రంగంలో నర్సంపేట పట్టణం గణనీయంగా అభివృద్ధి చెందుతుండటంతో జాతీయ రహదారికి ఇరువైపుల షాపింగ్ కాంప్లెక్స్‌లు యదేచ్చగా కొనసాగుతున్నాయి. అదేవిధంగా నివాసయోగ్యమైన ఇండ్లు సైతం విచ్చలవిడిగా కడుతున్నారు. అధికారుల అవినీతి ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యంతో ఏజెన్సీ గ్రామంలో విచ్చలవిడిగా అక్రమ దందా కొనసాగడంతో రాజ్యాంగ బద్దంగా అమలు కావాల్సి న చట్టాలు నీర్విర్యమై పోతున్నాయనే విమర్శలు వస్తున్నాయి. ఏజెన్సీ గ్రామాల్లో ఇంత గోరం జరుగుతున్నప్పటికి మండల అధికారులు కాని, జిల్లా స్థాయి అధికారులు కాని పట్టించుకోక పోవడం విడ్డూరంగా ఉంది. ఇదిలా ఉంటే ఇంటి నిర్మాణం కావాలంటే అనుమతులు సైతం గతంలో రూ.లక్ష తీసుకునే వారని బాహాటంగా ఆరోపణలు ఉండేవి. ఒక ఇంటి నిర్మాణానికి రూ.లక్ష తీసుకున్నారంటే ఇప్పటి వరకు వందల సంఖ్యలో జరిగిన ఇంటి నిర్మాణాలతో పాటు ప్రస్తుతం జరుగుతున్న ఇంటి నిర్మాణాలకు అక్రమంగా ఇంటి నెంబర్లు ఇచ్చే వారెవరని లక్షల్లో అక్రమంగా వసూలు చేస్తున్న డబ్బు ఎక్కడపోతుందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పంచాయతీ కార్యదర్శితో పాటు మండల అధికారులు పర్యవేక్షణ చేయాల్సి ఉండగా ఏమాత్రం పట్టించుకోకుండా ప్రేక్షక పాత్ర వహిస్తున్నారంటే లక్షల రూపాయలు ఎవరి జేబులోకి పోతున్నాయనే అనుమానాలు వ్యక్తం మవుతున్నాయి. కనీసం మండల అధికారులైనా గ్రామంలో జరుగుతున్న అక్రమాలపై కన్నెత్తి చూడక పోవడం విడ్డూరంగా ఉంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ రాజుపేటపై ప్రత్యేక దృష్టి పెట్టి అవినీతి అక్రమాలకు చెక్ పెట్టాల్సి న అవసరం ఎంతైనా ఉందని పలువురు భావిస్తున్నారు.

### -పంచాయతీ కార్యదర్శి వివరణ...

ఏజెన్సీ గ్రామమైన రాజుపేటలో అక్రమ నిర్మాణాలపై పలుమార్లు పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా గతంలో అంతా సర్పంచ్ చూసుకునేవాడని ప్రస్తుతం జరుగుతున్న అక్రమ నిర్మాణాల సంగతేంటని అడుగగా తన మాట ఎవరు వినడం లేదని అక్రమ నిర్మాణం ఆపాలని నోటీసులు ఇచ్చినప్పటికి ఎవరు పట్టించుకోవడం లేదని సమాదానం ఇస్తూ దాటవేస్తున్నారు. గ్రామ పంచాయతీ అధికారిగా మీరు చర్యలు తీసుకోవాల్సి న బాధ్యత ఉందని పలుమార్లు అడిగినప్పటికి సమాదానం దాటవేస్తున్నాడే తప్పా ఒక్క ఇంటి నిర్మాణాన్ని కూడా ఆపిన పాపాన పోలేదు. పంచాయతీ కార్యదర్శి సమాదానం చూస్తే పై అధికారుల సహాయ సహకారాలతోనే అక్రమ నిర్మాణాలకు తెరచాటునుంచి అనుమతులు ఇస్తున్నారనే అనుమానాలు కలుగుతున్నాయి. రాజుపేట విషయమై స్థానిక కలెక్టర్ ఒకానొక సందర్భంలో స్పందిస్తూ పంచాయతి కార్యదర్శిపై సీరియస్‌గా ఉన్నట్లు తెలిసింది.

# కెసిఆర్ ధరణి ఔట్... భూ భారతి తో సామాన్య ప్రజలకు మేలు......

**భూ సమస్యల పరిష్కారానికి అద్భుతమైనది భూభారతి చట్టం**

**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార సంబంధాల శాఖ మంత్రి**

**పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి......**

ప్రభాత వార్త ఎల్కతుర్తి

ఎల్కతుర్తి మండల కేంద్రంలో నిర్వహించిన భూభారతి చట్టం పై అవగాహన సదస్సులో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, పాల్గొన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారానికి దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన రెవెన్యూ చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించామని, దేశానికి రోల్ మోడల్ గా భూభారతి చట్టాన్ని రాష్ట్రంలో అమల్లోకి తీసుకు వచ్చామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాలులో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమల్లోకి తీసుకువచ్చిన భూ భారతి చట్టం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో ముందుగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన భూభారతి చట్టంలోని మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించగా అందులోని అంశాలను గురించి హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్ చదివి వినిపించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు తమ తమ భూ సమస్యలకు సంబంధించి ఎదుర్కొంటున్న విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకురాగా వాటికి భూభారతి చట్టం ద్వారా ఉన్న పరిష్కారం మార్గాలను ఆర్డీవో రాథోడ్ రమేష్, స్థానిక తహసిల్దార్ జగత్ సింగ్ తెలియజేశారు. రైతులు ఈ చట్టానికి సంబంధించి పలు సలహాలు, సూచనలు చేశారు. పలువురు రైతులు ధరణి పోర్టల్ ద్వారా ఎదుర్కొన్న ఇబ్బందులు, భూ సమస్యల పరిష్కారం కోసం నూతనంగా తీసుకువచ్చిన భూ భారతి చట్టం ద్వారా లభించనున్న పరిష్కారం గురించి సభా వేదిక వద్ద మంత్రుల సమక్షంలో వివరించారు. సభా ప్రారంభానికి ముందుగా తెలంగాణ రాష్ట్ర గీతం ఆలపించారు. ఈ సందర్భంగా భూభారతి చట్టంపై ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు రాష్ట్రంలోని భూ సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చామని, రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించేందుకే భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారానికి అద్భుతమైన చట్టాన్ని అందించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా .డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి.. రోజున భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేదలకు ఉపయోగపడే విధంగా చట్టాలను అమల్లోకి తీసుకువస్తుందన్నారు. వివిధ రాష్ట్రాలకు చెందిన రెవెన్యూ చట్టాలను అందులోని అంశాలను పరిశీలించి, రాష్ట్రవ్యాప్తంగా మేధావులు, రైతులు సలహాలు సూచనలతో రూపొందించిన మార్గదర్శకాలతో భూభారతి చట్టాన్ని తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. దేశంలో నే భూ సమస్యల పరిష్కారం కోసం అద్భుతమైన భూభారతి చట్టాన్నితీసుకువచ్చామన్నారు. ఈ చట్టంలో ఫలితాలను చూడాలని రాష్ట్రంలోని నాలుగు మండలాలను పైలెట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసినట్లు తెలిపారు. భూభారతి చట్టం పై రాష్ట్రం లోని అన్నీ మండలాల్లో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూ సమస్యలు ఉన్న మీ ఇంటి వద్దకే రెవెన్యూ అధికారులను పంపించి భూ సమస్యలపై పరిశీలించి వాటిని పరిష్కరిస్తారని అన్నారు. 2020లో వచ్చిన ధరణి చట్టానికి భూ సమస్యలను పరిష్కరించే ఎలాంటి రూల్స్ లేవన్నారు. ప్రతి భూ సమస్య పరిష్కారానికి భూ భారతి చట్టంలో మార్గాలు ఉన్నాయన్నారు. సాదా బైనమా అంశాలను ధరణిలో పొందు పరచలేదన్నారు. ధరణి విషయమై భూ సమస్యల పరిష్కారం కోసం కోర్టుల వరకు వెళ్లినా పరిష్కారం కాలేదన్నారు. రాష్ట్రంలో అప్పుల భారం ఉన్నా కూడా పేదవాడి కలను సాకారం చేసేందుకు నాలుగు లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. పేదవారికి చెందిన భూమిని పేదవారికే ఇచ్చేందుకు భూ భారతి చట్టంతోడ్పడుతుందన్నారు. ఏ ఒక్క నిరుపేద రైతన్న ఏ ఆఫీస్ చుట్టూ తిరిగినవసరం లేదని, మీ ముందుకే అధికారులు వస్తారని అన్నారు. రైతులకు ఒక్క పైసా కూడా ఖర్చు లేనివిధంగా భూ భారతి చట్టం ద్వారా భూ సమస్య పరిష్కారానికి ఉపయోగ పడుతుందన్నారు. అప్లికేషన్ ఫారాన్ని అధికారులే అందజేస్తారని అన్నారు. భూ సమస్యలు శాశ్వతంగా.. సులువుగా పరిష్కారమయ్యే విధంగా భూభారతి చట్టం రూపొందించినట్లు చెప్పారు. ఈనెల 30వ తేదీ నాటికి అన్ని మండలాల్లో భూభారతి చట్టంపై రైతు అవగాహన సదస్సులునిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి జిల్లాలో పైలెట్ గా ఒక మండలాన్ని ఎంపిక చేసుకొని భూ భారతి చట్టం ద్వారా పరిష్కార మార్గాలను అధికారులు తెలియజేస్తారన్నారు. జూన్ రెండవ తేదీన రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఇందిరమ్మ ప్రభుత్వం మండలాల్లో భూభారతి చట్టం సదస్సును నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జూన్ మూడవ తేదీన ప్రతి రెవెన్యూ గ్రామానికి ప్రతి భూ సమస్యల పరిష్కారానికి చట్టం ద్వారా అవగాహన సదస్సులను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో చట్టాలను అమలు చేసే బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు. రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు తీసుకువచ్చిన భూభారతి చట్టం అమలులో ఎలాంటి ఒడి దొడుకులు లేకుండా చూడ లన్నారు .అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి అధికారులు ఎక్కడైనా తప్పు చేసినట్లయితే చర్యలు ఉంటాయన్నారు. సాదా బైనామా దరఖాస్తులను కూడా భూభారతి చట్టం ద్వారా పరిష్కారం అవుతాయన్నారు. భూభారతి చట్టం ద్వారా పేద ప్రజలకు తప్పనిసరిగా న్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం కోసం తీసుకువచ్చిన భూభారతి చట్టం రైతుల చుట్టమని పేర్కొన్నారు. న్యాయమైన ప్రతి సమస్యను అధికారులు పరిష్కరించాలని సూచించారు. రాబోయే నాలుగు సంవత్సరాలలో ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, 20 లక్షల ఇళ్లను కట్టించాలనే లక్ష్యంతో ప్రభుత్వంముందుకెళ్తుందన్నారు. మొదటి విడతలో నాలుగు లక్షల ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం అత్యంత నిరుపేదలకు అందిస్తుందన్నారు. తమది పేదల ప్రభుత్వం అని పేర్కొన్నారు. పేదవాడి ప్రభుత్వము. సన్న బియ్యం మాదిరిగానే భూభారతి చట్టంతో ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్నారు. ఇచ్చిన ప్రతి హామీని ఎన్ని ఇబ్బందులు ఉన్నా చిత్తశుద్ధితో ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.

ఓర్వ లేక కెసిఆర్ విషం సిమ్ముతున్నారు.....

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

రజతోత్సవ సభలో కెసిఆర్ రహితంగా మాట్లాడాలని సన్న బియ్యం ఉచిత కరెంటు ఉచిత బస్సు రుణమాఫీ బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తే ఓర్వలేక విషం చిమ్ముతున్నారని సందర్భంగా పొన్నం ప్రభాకర్ అన్నారు ఈ సందర్భంలో..మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని అమలు చేస్తుందన్నారు. భూభారతి చట్టంపై రాష్ట్రవ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులకు భూమి అంటే ఆత్మగౌరవం..విశ్వాసమని అన్నారు. రైతులకు ఉన్న భూ సమస్యలను పరిష్కరించి హక్కులను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. సన్న ధాన్యానికి బోనస్ డబ్బులను ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఆనాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గౌరవెల్లి ప్రాజెక్టు ను ప్రారంభించగా గత ప్రభుత్వం పూర్తి చేయలేకపోయిందని, తమ ప్రభుత్వం గౌరవెల్లి ప్రాజెక్టులు పూర్తి చేస్తుందన్నారు. రైతులకు ధాన్యం కొనుగోలు విషయంలో ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా నిర్వహిస్తున్నామని, రైతన్నలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే 60 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే పేద ప్రజల ఇళ్లల్లో సన్న బియ్యం, ఉచిత విద్యుత్తు వచ్చిందన్నారు. వీటితోపాటు గ్రామాలలో మొదటి దశలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయని అన్నారు. భవిష్యత్తులో భూ సమస్యలు తలెత్తకుండా ఉండాలని ఉద్దేశంతోనే భూభారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని అన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ రైతుకు భూమికి విడదీయని బంధం ఉంటుందన్నారు. రైతులకు అనేక సందర్భాలలో భూమి అండగా ఉంటుందన్నారు. ధరణి పోర్టల్ తీసుకురావడంతో రైతులు ఇబ్బందులు పడ్డారని అన్నారు. రైతుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ భూభారతి చట్టం ఎంతోమంది మేధావులు, రైతులు, ఎన్నో వర్గాల అభిప్రాయాలు, ఆలోచనల మేరకు చేసినదే ఈ చట్టం అని అన్నారు. భూ సమస్యల పరిష్కారానికి ఈ చట్టం ద్వారా రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. రైతులు, ప్రజలు ఈ చట్టంపై పూర్తి అవగాహనను పెంపొందించుకోవాలని కోరారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం గురించి అవగాహన సదస్సులో పాల్గొన్న ప్రతి ఒక్కరు తమ తమ గ్రామాల్లో రైతులు ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. భూభారతి చట్టంలో భూ సమస్యల పరిష్కారం లభిస్తుందన్నారు. సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారానికి విచారణ జరిపించి తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. భూ సమస్యలు ఉన్నవారు భూభారతి పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకొని వాటిని పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా మహిళా స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన సబ్సిడీ రూ. 2.50 లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ లింగమూర్తి, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఎంపీడీవో విజయ్ కుమార్, ఇతర అధికారులతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, పాల్గొన్నారు.





## నేరాలు-దారుణాలు

# పలు సంక్షేమ పథకాలను ప్రారంభించిన మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్........

ప్రభాతవార్త ఎల్కతుర్తి

మండలంలోని దామెర చింతలపల్లి తదితర గ్రామాలలో పలు సంక్షేమ పథకాలను ప్రారంభించిన రోడ్డు రవాణా శాఖ మంత్రి ప్రభాకర్ గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దామెర గ్రామంలో దాదాపు 20 లక్షల



రూపాయలతో రోడ్లు సిమెంట్ రోడ్లకు గతంలో ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని ధామెర నుండి బోడగుట్ట వరకు 20 లక్షల రూపాయలతో మట్టి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశామని ఈ సందర్భంగా అన్నారు చింతలపల్లి లో 27 లక్షలతో కల్వర్టు ఏర్పాటుకు శంకుస్థాప చేసినట్లు వారన్నారు ఈ కార్యక్రమములో అధ్యక్షులు రాంసింగ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్ల రమణారెడ్డి. మాజీ ఎంపీటీసీ గొర్రె ఆదాం పండుగ వెంకటేశ్వర్లు కడారి రాజేందర్ నరేందర్ డాక్టర్ ప్రభాకర్ సుధీర్ కుమార్ కరట్లపల్లి రమేష్. సాతురి సదయ్య మహిళా సంఘాల నాయకులు మహిళలు కారట్లపల్లి నర్సమ్మ సూరమ్మ తదితరులు పాల్గొన్నారు...

# ఎల్లాపూర్ నర్సరీని తనిఖీ చేసిన మేయర్

**నర్సరీలో పెంచుతున్న మొక్కల వివరాలు**

**అడిగి తెలుసుకున్న మేయర్**

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

జీ డబ్ల్యూ ఏం సి ఎల్లాపూర్ లో నిర్వహిస్తున్న నర్సరీ నీ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి సోమవారం ఆకస్మికం గా తనిఖీ చేసి పెంచబడుతున్న మొక్కల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వేసవిలో మొక్కలు ఎండిపోకుండా ప్రతిరోజూ నీళ్లు పోయాలని సూచించారు. ఈ సందర్భంగా సిబ్బంది నిర్వహిస్తున్న డ్యూటీ నిర్వహణ విధానం తో పాటు సమయ పాలన పాటిస్తున్నారా ? నర్సరీ లో ఎంతమంది సిబ్బంది పని చేస్తారు? తదితర వివరాలను అడిగి తెలుసుకోని నర్సరీ లో పెంచబడే మొక్కల జాతులను అడిగి తెలుసుకొని నిర్వహిస్తున్న రిజిస్టర్ ను మేయర్ పరిశీలించి నర్సరీ లో ఉపయోగిస్తున పనిముట్ల సంబంధ వివరాలను మేయర్ అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఉన్న గ్రీన్ షెడ్ ను విస్తరించి మొక్కలు అన్ని నీడలో ఉండేలా చూడాలని, అదనంగా సిబ్బందికి అవసరమగు పనిముట్లు కల్పించాలని హార్టికల్చర్ అధికారి రమేశ్ ను చరవాణిలో మేయర్ ఆదేశించారు.



# కాటారం వార్త

## మాజీ సర్పంచ్ కుటుంబానికి పరామర్శ

కాటారం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త



కాటారం మండలంలోని శంకరాంపల్లి మాజీ సర్పంచ్ భూపెల్లి రాజయ్య తల్లి భూపెల్లి దుర్గమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించింది. కాగా వారి కుటుంబాన్ని సోమవారం శంకరాంపల్లి తాజీ మాజీ సర్పంచ్ అంగజాల అశోక్ కుమార్, యూత్ కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. భూపెల్లి రాజయ్య కుటుంబానికి నిత్యవసర సరుకులను అందజేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## జీసీసీలో అంత అవినీతి మయమేనా..?

**-ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ**

మహదేవపూర్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త



మహదేవ పూర్ మండలకేంద్రంలో గిరిజనుల శ్రమ దోపిడీని దోచుకోవాలని కొత్తగా వచ్చిన సారు పూనుకున్నట్టుగా గుసగుసలు వినిపిస్తున్నాయని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ సోమవారం ప్రకటనలో ఆరోపించారు. ఈసందర్భంగా సురేష్ మాదిగ మాట్లాడుతూ..జీసీసీ సంస్థను డెవలప్మెంట్ చేయాల్సిన సారు పూర్తిగా విస్మరించినట్టుగా సమాచారం అన్నారు. కమీషన్ల పేరుతో విచ్చలవిడిగా గ్యాస్ డెలివరీ బాయ్ నుండి సబ్సిడీ బియ్యం దాకా ఈ సారు హవా కనిపిస్తున్నట్టుగా వినిపిస్తుందన్నారు. నిత్యవసర సరుకులు పంపిణీ చేసే బాధ్యతతో పాటు గిరిజన అటవీ ఉత్పత్తులను కొనుగోలు చేసే బాధ్యత ఉన్నప్పటికీ వాటిని విస్మరించి గిరిజనుల సంస్థలు అభివృద్ధి పరిచే విధంగా లేనట్టుగా ఉందని మండిపడ్డారు. స్థానికంగా ఐదు మండలాల గిరిజనులకు సేవ చేయాల్సింది పోయి, అక్రమంగా అవినీతికి అడ్రస్‌గా జీసీసీ ఆధ్వర్యంలో ఈసార్ నడిపిస్తున్నట్టుగా అపోహాలు వెలివేస్తున్నాయని తెలిపారు. ప్రతి సిలిండర్‌కు తాను చెప్పిన కమిషన్ ఇవ్వకుంటే డెలివరీ బాయ్స్ ఆట పట్టించడం అంతే కాకుండా సివిల్ సప్లైకు సంబంధించిన సబ్సిడీ బియ్యం సరఫరాలో సైతం ఈ సారు వాట ఉన్నట్టుగా వ్యవహరించడం మండల జీసి సమస్యలు ఎలా పరిష్కరిస్తారని వాపోయారు. దీనిపై ఉన్నత అధికారులు స్పందించి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ సోమవారం ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు.

## ఘనంగా సహకార సంవత్సర వేడుకలు

మల్హార్ రావు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

మండల కేంద్రమైన తాడిచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్ ఇప్ప మొండయ్య ఆధ్వర్యంలో సోమవారం ఐక్య రాజ్య సమితి 2025 సంవత్సరమును సహకార సంవత్సరం గా గుర్తించిన కార్యక్రమం లో భాగంగా అవగాహన ర్యాలీని ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో సంఘ వైస్ ఛైర్మన్ మల్కా సూర్య ప్రకాశ్ రావు డైరెక్టర్లు సంగెం రమేష్, వొన్న తిరుపతి రావు, మాచర్ల సురేష్,బానోతు సర్వ నాయక్, సుంకు రామన్న, కో ఆప్షన్ మెంబెర్స్ కటకం శ్రీనివాస్,మేకల రాజయ్య, కే డి సి సి బ్యాంకు మేనేజర్ వెంకటరాజం, సీఈఓ సంతోష్ ,సంఘ సభ్యులు, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు



# కర్రెగుట్ట ప్రాంతంలో కొనసాగుతున్న నరమేధాన్ని ఆపాలి

**-ఆదివాసిజాతిని హననం చేస్తున్న ఆపరేషన్ కగార్‌ను నిలిపి వేయాలి**

**-జిల్లా అదనపు కలెక్టర్‌కు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వినతి**

మహాముత్తారం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త



కర్రెగుట్ట ప్రాంతంలో కొనసాగుతున్న నరమేధాన్ని ఆపడంతో పాటు ఆదివాసిజాతిని హననం చేస్తున్న ఆపరేషన్ కగార్‌ను నిలిపి వేయాలని కోరుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్‌కి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. చత్తీస్‌ఘడ్, తెలంగాణ రాష్ట్ర సరిహద్దులో గల కర్రెగుట్ట గత నాలుగైదు రోజులుగా యుద్ధ క్షేత్రాన్ని తలపిస్తున్నదన్నారు. ఈ సరిహద్దు ప్రాంతంలో నివాసం ఉంటున్న ఆదివాసి, గిరిజనులు తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని భయానక వాతావరణంలో మగ్గిపోతున్నారని తెలిపారు. ఇప్పటికీ హెలికాప్టర్స్, డ్రోన్‌ల ద్వారా దాదాపు 20వేల మంది సాయుధ పోలీస్ బలగాలు అక్కడ తిష్ట వేయగా, ప్రతిరోజు ఎన్‌కౌంటర్‌లు జరుగుతున్నాయన్నారు. గత రాత్రి నుండి పోలీసులు జరిపిన ఎదురు కాల్పుల్లో 40 మందికి పైగా మావోయిస్టులు, ఆదివాసీలు హతమైనట్లు ప్రసార, ప్రచార మాధ్యమాల్లో వార్తలు వస్తున్నాయన్నారు. ఈ అడవులన్నీ బాంబుల మోతలతో తల్లడిల్లుతున్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని ములుగు జిల్లా వెంకటాపురం, వాజేడు, ములుగు ప్రాంతాల్లోనూ వేలాదిగా పోలీసు బలగాలు మోహరించి ఉన్నాయని తెలిపారు. కర్రెగుట్టపై ప్రాంతంలో ఇప్పటికే ఏర్పాటు చేసుకున్న రెండు బేస్ క్యాంపుల నుండి ఇటు తెలంగాణ, అటు ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లోని అడవి ప్రాంతాల్లో ముఖ్యంగా ఆదివాసులను వందలాదిగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారన్నారు. అమాయకులైన వీరిని కాల్చి చంపి మావోయిస్టులుగా చిత్రించే ప్రమాదం ఉన్నదన్నారు. కర్రేగుట్ట ప్రాంతం నుండి అన్ని రకాల సాయుధ పోలీస్ బలగాలని వెంటనే ఉపసంహరించాలని, అరెస్టు చేసిన ఆదివాసి గిరిజనులని వదిలిపెట్టాలని, ఆపరేషన్ కగార్‌ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపసంహరించుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్‌కి ప్రజాసంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు. మావోయిస్టులు ఇటీవలి కాలంలో శాంతి చర్చలకు తాము సిద్ధమని పదేపదే ప్రకటిస్తున్నా కేంద్ర ప్రభుత్వం అందుకు అంగీకరించకుండా మొండిగా వ్యవహారిస్తున్నదన్నారు. పైగా నేడు కర్రేగుట్ట అడవుల్లో ఏనాడు లేని విధంగా నరమేధాన్ని కొనసాగిస్తున్నదన్నారు. దేశ వ్యాప్తంగా మావోయిస్టులతో కేంద్రం శాంతి చర్చలు జరపాలని మేధావుల, ప్రజాస్వామిక, ఆలోచనాపరుల నుండి పెద్ద ఎత్తున డిమాండ్ ముందుకొస్తున్న వాస్తవాన్ని ఇప్పటికయినా గుర్తెరిగి చర్చలకు కేంద్రం ముందుకు రావాలని, వెంటనే కర్రెగుట్ట బేస్ క్యాంపులను ఎత్తివేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామర గట్టయ్య, సిపియుఎస్ఐ జిల్లా కార్యదర్శి వావిలాల లక్ష్మణ్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్, ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక జిల్లా కో-కన్వీనర్ అయితే బాపు, తెలంగాణ అసంఘటిత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి రమేష్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకుడు రామగిరి రాజు, అమరవీరుల బంధుమిత్రుల సంఘం జిల్లా నాయకురాలు మంతెన నవత, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబాసి పార్వతి, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా నాయకులు రాగం విజయ్ కుమార్, దారకొండ సూర్యశంకర్, మేదరి ప్రవీణ్, దళిత బహుజన రాజ్యాధికార సమాఖ్య రాష్ట్ర నాయకుడు గట్ల రాజన్న, దళిత సంఘాల నాయకుడు మంథని మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**-కాటారం తహశీల్దార్ నాగరాజు**

**-ప్రజావాణీలో 9 దరఖాస్తుల స్వీకరణ**

కాటారం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త



ప్రజావాణీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కాటారం తహశీల్దార్ ఎ.నాగరాజు అన్నారు. ప్రతి సోమవారం కాటారం తహశీల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని శాఖల అధికారులతో కలిసి ప్రజావాణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. కావున మండలంలోని సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి వస్తున్న ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరింపజేస్తున్నట్లు తెలిపారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణీలో మొత్తం 9 దరఖాస్తులు వచ్చినట్లు తహశీల్దార్ నాగరాజు తెలిపారు. వాటిలో మొత్తం రెవెన్యూకు సంబంధించిన దరఖాస్తులు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ అడ్డూరి బాబు, మండల పంచాయతీ అధికారి పిల్లి వీరస్వామి, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చెరువులను చరబడుతున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

**-అదనపు కలెక్టర్‌కు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్ వినతిపత్రం అందజేత**

కాటారం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త



చెరువులను చరబడుతున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్‌కు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ సోమవారం ప్రజావాణీలో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ..గత కొద్ది రోజులుగా చెరువుల పరిరక్షణ కోసం కాటారం సబ్ డివిజన్ కేంద్రంగా అధికారులకు వినతిపత్రాలు ఎన్ని సార్లు అందజేసిన ఇప్పటివరకు ఏమాత్రం చర్యలు లేవని, కనీసం ఎంక్వయిరీ చేసిన పాపాన పోలేదని, అధికారులు ప్రభుత్వ ఆస్తిని కొల్లగొడుతుంటే నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తూ, పూర్తిస్థాయి నిరక్ష్యాన్ని కనబరుస్తున్నారని, ఇది స్పష్టంగా ప్రజలకు అర్థమవుతుందని, తహశీల్దార్ కనీసం ఆవిచారణ వైపు మొగ్గు చూపినట్టుగా కూడా అనిపించడం లేదని, అక్రమణా దారులతోనే భాగస్వాములయ్యారేమో అన్న అపోహాలు కలుగుతున్నాయని, ఇప్పటివరకు చెరువులను సందర్శించి కనీసం సమాచారాన్ని సేకరించడం కోసం విచారణ కూడా చేయకపోవడం నిజంగా ప్రజలన్నా, ప్రభుత్వ ఆస్తులు అన్న ఎంత చిత్తశుద్ధి ఉందో స్పష్టంగా అర్థమవుతుందని అన్నారు. కాటారం సబ్ డివిజన్ కేంద్రంలో కాటారం మండల పరిధిలోని వివిధ చెరువులను రాత్రికి రాత్రే చెరువుల పరిరక్షణ నిబంధనలకు విరుద్ధంగా యాక్ట్ 1905ని ఉల్లంఘిస్తూ ఎటువంటి అనుమతులు లేకుండా కొంతమంది అక్రమార్కులు చెరువులను చరబడుతున్నారని, సుమారు ఇప్పటివరకు మూడు కోట్ల రూపాయలకు పైచిలుకు విలువ చేసే మట్టిని తరలించారని, దీని ద్వారా చెరువులు పూర్తిగా ధ్వంసం అవుతున్నాయని, కాటారం పరిధిలోని పోతులవాయ్ శివారులోని నల్ల గుంట, విలాసాగర్, శంకరంపల్లి, దేవరంపల్లి, పరికిపల్లి చెరువులలో ఈ మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని, తక్షణమే మట్టిని దోపిడీ చేస్తున్న అక్రమార్కులపై సమగ్ర విచారణ జరిపి తెలంగాణ ల్యాండ్ ఎంక్రోచ్మెంట్ చట్టం 1905 సెక్షన్ 5, 6,7, వాల్టా చట్టం 2001 సెక్షన్ 3, 4, 6 పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 సెక్షన్ 15 చెరువుల పరిరక్షణ నిబంధనలు ఉల్లంఘించి మట్టిని దోచుకుంటున్న వారిపై చట్టపరమైన క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్‌కి ఇచ్చిన వినతి పత్రంలో తెలిపినట్లు తెలియజేశారు. అధికారులు పట్టించుకోకపోతే చెరువుల పరిరక్షణ కోసం పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుడికందుల దేవేందర్, జిల్లా కమిటీ సభ్యురాలు బుర్ర స్వాతిలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా విద్యాశాఖ, గ్రామీణాభివృద్ధి సంస్థ, వయోజనవిద్య, మరియు ఓపెన్ స్కూల్ అధికారుల తో సమన్వయ సమావేశం

*ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం ఏప్రిల్ 28 :*

జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్ అధ్యక్షతన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో "పాఠశాలలో విద్యార్థుల నమోదు, దివ్యాంగ విద్యార్థులకు భవితకేంద్రం సేవలు,వయోజనవిద్య, సార్వత్రికపాఠశాలలో విద్యార్థులసంఖ్య పెంచటంలో మహిళ సంఘాలపాత్ర" మీద సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి గణేష్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని, బడి బయట పిల్లలను గుర్తించి పాఠశాలలో చేర్పించాలని .అంగన్వాడీ కేంద్రాల నుండి బడి వయసు పిల్లలను ఒకటవ తరగతిలో ప్రవేశం చేయించాలని సూచించారు. గ్రామ విద్యా నమోదు పుస్తకంను సక్రమంగా నిర్వహించాలని కోరారు. ప్రభుత్వం పాఠశాలల్లో విద్యార్థులకు ఇచ్చే పాఠ్య పుస్తకాలు, రాత పుస్తకాలు, మద్యాహ్న భోజనం, ఏక రూప దుస్తుల గురించి తల్లిదండ్రుల కు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించి వారిని భవిత కేంద్రం లో చేర్చాలని, కనీస వ్యక్తిగత సామర్థ్యం పెరుగునట్టు చూడలని ,వారికి ఇంటి వద్ద విద్య అందే విధంగా, ఫిజియోథెరపి సేవలు అందేలా చూడాలని అన్నారు. నిరక్షరాస్యత కలిగిన వయోజనులని గురించి వారిని సామాజిక చైతన్య కేంద్రం వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. స్వచ్ఛంద బోధకుల ద్వారా వయోజనులకు చదువు చెప్పించాలని కోరారు. నవ భారత అక్షరాస్యత కార్యక్రమంలో భాగంగా 2035 నాటికి వయోజనులందరిని విద్యావంతులు గా తీర్చి దిద్దాలని కోరారు. చదువు మధ్యలో మానసిన వారిని సార్వత్రిక పాఠశాలలో నమోదు చేసి 10 వ తరగతి, ఇంటర్మీడియట్ పూర్తి చేసేలా ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వయోజనవిద్య ప్రాజెక్టు అధికారి రమేష్ రెడ్డి జిల్లా విద్యాశాఖ సమన్వయ కర్త బద్దం సుదర్శన్ రెడ్డి, డి ఆర్ డి ఏ డీపీఎం దాసు, ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ సదానందం, మరియు మండల విద్యాధికారులు, డి ఆర్ డి ఏ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ లు మహిళా సమాఖ్య సభ్యులు, ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



## అర్హులకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి.

**బిఎస్ఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్.**

*శాయంపేట, ఏప్రిల్ 28, (ప్రభాతవార్త)*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్న నిరుపేదలకు ఇల్లు నిర్మించి ఇవ్వాలని బహుజన సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్ అన్నారు.సోమవారం స్థానిక ఎంపీడీవో ఫణి చంద్ర కు ఇల్లు లేక ఇబ్బంది పడుతున్న వారిని గుర్తించి ఇండ్లు నిర్మించాలని వినతిపత్రం అందజేశారు.ఈ మేరకు సుమన్ మీడియాతో మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో అర్హులకు అన్యాయం చేసే కుట్రలు కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్నారని వెల్లడించారు.ఇల్లు లేక సొంతింటి కల నెరవేర్చుకోవడానికి ఎదురుచూస్తున్న నిరుపేదలను



ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. ఇందిరమ్మ గృహ నిర్మాణంలో అధికారులు నిజమైన అభ్యర్థులను గుర్తించి వారి సొంతింటి కల నెరవేర్చే విధంగా చూడాలని కోరారు.లేనియెడల పేద ప్రజలను, సబ్బండ వర్గాలను,దళిత బహుజన వివిధ ప్రజా సంఘాలను, ఏకం చేసుకొని ప్రభుత్వంపై ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

## వేదాంతు కాలేజా..? కోచింగ్ సెంటరా..?

**ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున**

*ఏప్రిల్ 28, ప్రభాత వార్త హనుమకొండ టౌన్ :*

ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా ఇంటర్ అడ్మిషన్లు తీసుకుంటున్న"వేదాంతు" జూనియర్ కళాశాలను సీజ్ చేసి యాజమాన్యం పై చట్టరీత్యా చర్యలు తీసుకోనీ క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఏ ఐ ఎఫ్ డి ఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు 28 42 025 సోమవారం రోజున హన్మకొండ జిల్లా ఇంటర్ మీడియాట్ అధికారి గోపాల్ ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రీ లు మాట్లాడుతూ...హనుమకొండ నగరం నడి బోడ్డున ఎలాంటి అనుమతులు లేకుండా వేదాంతు లెర్నింగ్ సెంటర్ పేరుతో ప్రచారం చేస్తూ ఇంటర్మీడియట్ అడ్మిషన్లు చేస్తూ వేదాంతుకు ఇంటర్మీడియట్ జూనియర్ కాలేజ్ అనుమతులు వచ్చే అవకాశం లేకున్నా విద్యార్థులను తల్లిదండ్రులను మోసం చేస్తున్న వేదాంతు జూనియర్ కాలేజి పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని? ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి విద్యాశాఖను ప్రశ్నించారు.వేదాంతు లెర్నింగ్ సెంటర్ పేరుతో తప్పుడు ప్రచారంతో జూనియర్ కాలేజీ అడ్మిషన్లు తీసుకుంటున్న వేదాంతు యజమాన్యంపై చీటింగ్ కేసు నమోదు చేయాలని, నగరంలో అనుమతులు లేకుండా పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులను జూనియర్ ఇంటర్లో చేర్చుకుంటు పిఆర్వోలను పెట్టి అనుమతులు ఉన్నాయని ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా అడ్మిషన్ చేస్తూ నైపుణ్యం కలిగిన విద్యార్థులకు 90 శాతం వరకు ఫీజులో రాయితీ ఉంటుందని తప్పుడు ప్రచారం చేస్తూ బయటకు మాత్రం మాది జూనియర్ కాలేజ్ కాదు, కోచింగ్ సెంటర్ అంటూ విద్యార్థి, విద్యార్థుల యొక్క తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని అన్నారు. వేదాంతు జూనియర్ కాలేజ్ కానప్పుడు పదో తరగతి పూర్తయిన విద్యార్థులను ఎందుకు చేర్చుకుంటున్నారని గడ్డం నాగార్జున, మాస్ సావిత్రి ప్రశ్నిస్తున్నారు. వేదాంతు జేఈఈ నీట్ కోచింగ్ పేరుతో ఇప్పటికే వరంగల్ జిల్లా వ్యాప్తంగా 50 కి పైగా ఇంటర్మీడియట్ అడ్మిషన్లు తీసుకున్నట్టు ప్రచారం జరుగుతుంది. పిఆర్వోలకు టార్గెట్ ఇస్తూ ప్రతి అడ్మిషన్ పై పర్సంటేజ్ లు ఇస్తూ జిల్లా వ్యాప్తంగా రంగంలోకి వేదాంతు జూనియర్ కాలేజ్ తన పిఆర్వోలను రంగంలోకి దింపింది, కాలేజీ యజమాన్యం మాత్రం మాది అంత కోచింగ్ సెంటర్ అంటూ నీతి ముచ్చట్లు చెప్తున్నారు. కోచింగ్ సెంటర్ అయితే ఇంటర్మీడియట్ అడ్మిషన్లు ఎందుకు తీసుకుంటున్నారో సమాధానం చెప్పాలి. గతంలో కూడా రాజస్థాన్ కోటా పేరుతో అడ్మిషన్లు తీసుకొని మాది కోచింగ్ సెంటర్ అని నీతి ముచ్చట్లు చెప్పిన ఒక కాలేజీ తీర ఎగ్జామ్స్ టైం కి అమ్మాయిలను ఒక కాలేజీ నుంచి అబ్బాయిల ను మరొక కాలేజీ నుంచి ఎగ్జామ్స్ రాయించిన పరిస్థితి హనుమకొండ నగరంలో కనిపిస్తుంది. నిబంధనలకు విరుద్ధంగా కమర్షియల్ కాంప్లెక్స్ లలో నడిపిస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర లక్షలాది రూపాయలు వసూలు చేస్తుంటే, వాటిపై చర్యలు తీసుకోవాల్సిన విద్యా అధికారులు, ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ప్రవేట్ కాలేజీలకు వత్తాసు పలుకుతున్నారని గడ్డం నాగార్జున, మాస్ సావిత్రి ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న వేదాంతు జూనియర్ కాలేజీ జేఈఈ నీట్ లెర్నింగ్ కోచింగ్ సెంటర్ పేరుతో విద్యార్థి విద్యార్థి తల్లిదండ్రులను కోచింగ్ సెంటర్ పేరుతో మోసం చేస్తున్న వేదాంతు యజమాన్యంపై చట్టరీత్యా చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేసి కాలేజ్ నీ సీజ్ చేయాలని గడ్డం నాగార్జున, మాస్ సావిత్రీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పొలబోయిన రాజు, శ్రీనాథ్ పాల్గొన్నారు.






## కొత్తూరు జిల్లా పరిషత్ హై స్కూల్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*ఏప్రిల్ 28, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :*

వరంగల్ జిల్లా, రాయపర్తి మండల్, కొత్తూరు జిల్లా పరిషత్ హై స్కూల్లో 1990 1991 పదవ తరగతి విద్యార్థులు బృందం 27 04 2025 ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారికి చదువు చెప్పిన ఆనాటి అధ్యాపకులను శాలువాలు, బొకేలు, మెమెంటోళ్ళతో ఘనంగా సన్మానించారు. 1990 1991 సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ మొత్తం 44 మంది ఉండగా 37 మంది విద్యార్థులు ఈ ఆత్మీయ సమ్మేలానికి హాజరయ్యారు. వివిధ ప్రాంతాలు, వివిధ



రాష్ట్రాల్లో వివిధ హోదాల్లో సెటిల్ అయిన 1990 1991 బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనానికి వచ్చి బాల్యంలోని స్కూలు లో చదువుకునే సందర్భాన్ని, ఆనాటి జ్ఞాపకాలను నెరవేసుకుంటూ అమిత ఆనందోత్సాహంతో ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. కొంతమంది విద్యార్థులు వయసుతో సంబంధం లేకుండా ఆటలు పాటలతో అందర్నీ అలరించారు. ఈ సందర్భంగా ఆనాటి విద్యార్థి నేడు వరంగల్ ఆర్టీసీ ఎకౌంట్స్ ఆఫీసర్ గా పనిచేస్తున్న లునావత్ రవీందర్ ఆత్మీయ సమ్మేళనం లో స్నేహితులు, ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ఈ స్కూల్లో చదవడం నా అభివృద్ధికి తొలి మెట్టు అయితే, నాకు చదువు చెప్పిన గురువుల వలననే నేను ఈ హోదాలో ఉన్నానని నాకు చదువు చెప్పిన గురువులను ఎన్నటికీ మర్చిపోలేనని వారికి ఎప్పుడూ రుణపడి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆనాటి గురువులు1) గోపాల చారి తెలుగు పండిట్, 2) సోమయ్య ఇంగ్లీష్ మాస్టర్, 3) దేవేందర్రావు మ్యాథ్స్ మాస్టర్, 4) రామ్ బ్రహ్మం హిందీ మాస్టర్, 5) సారయ్య మ్యాథ్స్ మాస్టర్ , 6) సమ్మయ్య క్రాఫ్ట్ టీచర్, 7) వెంకటేశ్వర్లు పి ఈ టి మాస్టర్ పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఆర్టీసీ అకౌంట్స్ ఆఫీసర్ లూనావత్ రవీందర్ తో పాటు దేవ్ సింగ్, మురళీమోహన్, నానులతోపాటు ఇతర విద్యార్థులు సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు

*ఐనవోలు,ప్రభాతవా*

బిఆర్ఎస్ పార్టీ రాజతోత్సవ సభకు తరలివచ్చి విజయవంతం చేసిన ఐనవోలు మండల నాయకు లకు,కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి బిఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తక్కలపల్లి చందర్రావు,కన్వీనర్ తంపుల మోహన్ కృత జ్ఞతలు తెలిపారు.సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ రాజతో త్సవ సభకు జన సమీకరణ కోసం శ్రమించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞ తలు తెలిపారు. సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు జడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యుడు ఉస్మాన్ అలీ, గడ్డం రఘువంశి గౌడ్, కాటబోయిన అశోక్, చందు తదితరులున్నారు.






# ఇందిరమ్మ ఇండ్లకు వెరిఫికేషన్ త్వరగా పూర్తి చేయాలి

**అర్హుల జాబితా ప్రదర్శనకు సిద్ధం చేయాలి**



**ములుగు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు వెరిఫికేషన్ ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు నియమితులైన మండల స్థాయి వెరిఫికేషన్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెరిఫికేషన్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి మండలంలో నలుగురు అధికారులను వెరిఫికేషన్ ఆఫీసర్లుగా నియమించడం జరిగిందన్నారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు ఇప్పటి వరకు ఇందిరమ్మ కమిటీ సభ్యులతోపాటు ఎంపీడీ వోలు, పంచాయతీ కార్యదర్శులు పరిశీలించారని, ఇప్పుడు మండల స్థాయిలో వెరిఫికేషన్ ఆఫీసర్లు పరిశీలిస్తారని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు సమర్పించిన వివరాలు రాష్ట్రస్థాయిలో పరిశీలనలో ఉన్నాయన్నారు. మూడు కేటగిరీల లిస్టులను ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అధికారులు అర్హుల జాబితాను పరిశీలిస్తారని అన్నారు. వారి వివరాలను నమోదు చేయా లన్నారు. ఈ పథకానికి రేషన్ కార్డు తప్పనిసరి కాదు అని, దీనిపై ప్రభుత్వ మార్గ దర్శకాలు ఇంకా రాలేదన్నారు. లబ్ధిదారులు బీపీఎల్ అయి ఉంటే చాలునని అన్నారు. లబ్ధిదారుల ఎంపికలో వెరిఫికేషన్ అధికారులు ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలన్నారు. వెరిఫికేషన్ అధికారులు వెరిఫికేషన్ లిస్టు లో ఉన్న వాటి వివరాలను నమోదు చేయాలన్నారు. ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే రిమార్క్స్ కాలమ్ లో నమోదు చేయాలన్నారు. వెరిఫికేషన్ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలన్నారు. వెరిఫికేషన్ అధికారులు ఏవైన సందేహాలు ఉన్నట్లయితే ఎంపీడీవో, హౌసింగ్ పీడీల ద్వారా అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. వెరిఫికేషన్ కోసం క్షేత్రస్థాయికి వెళ్ళినప్పుడు చుట్టుపక్కల వారిని కూడా అర్హులా కాదా అనేది విచారించా లని, వివరాలు అన్నీ కూడా సరిగా నమోదు చేయాలన్నారు. వెరిఫికేషన్ లో ఎలాంటి తప్పులు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. వెరిఫికేషన్ ప్రక్రియను అధికారులు ప్రభుత్వ మార్గ నిర్దేశాల ప్రకారం నిబద్ధతతో చేయా లన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకానికి అర్హులైన అత్యంత నిరుపేదలు, అసలు ఇల్లు లేని వారిని ఎంపిక చేయాలన్నారు. ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని అన్నారు. వచ్చిన దరఖాస్తులను మూడు కీటగిరిలు (లిస్టు లు)గా విభ జించడం జరిగిందన్నారు. ఇందులో ఎల్1 కేటగిరిలో ఇంటి స్థలం ఉన్న వారిని, ఎల్2 కేటగిరిలో ఇంటి స్థలం, ఇల్లు లేని వారు, ఎల్3 కేటగిరిలో అర్హతలు లేని వారి గా విభజించినట్లు పేర్కొన్నారు. దరఖాస్తుదారుల అర్హతలు పరిశీలించి ఇందిరమ్మ ఇండ్లు పథకానికి తుది జాబితాను ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తయిన అనంతరం అర్హుల జాబితాను గ్రామపంచాయతీ కార్యాలయాలలో ప్రదర్శించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకానికి అత్యంత నిరు పేదలను మొదటి దశలో ఎంపిక చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకానికి లబ్ధిదారు ఎంపిక ప్రక్రియలో భాగంగా వెరిఫికేషన్ ను సంబంధిత అధికారులు పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పి డి సూర్య నారాయణ, ఏ పి డి వెంకట నారాయణ, ఎంపీడీవోలు, ఎంపి ఓ లు, గ్రామ పంచాయితి ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఈ డి ఎం దేవేందర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రబీ సీజన్ లో సీఎంఆర్ ధాన్యం దించుకోలేము

**ధాన్యం దించుకోవాలని అధికారుల ఒత్తిడి**

**అధికారుల ఒత్తిడితో దించుకుంటే నష్టాలు తప్పవు**

**గ్రీవెన్స్ లో కలెక్టర్కు విన్నవించిన రైస్ మిల్లర్లు**



**ములుగు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** రబీ సీజన్లో సీఎంఆర్ ధాన్యం దించు కోలేమని, ఒకవేళ దించుకుంటే పూర్తిస్థాయిలో నష్టపోయే పరిస్థితి ఉందని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్ ఆధ్వర్యం లో సోమవారం ములుగు గ్రీవెన్స్ లో కలెక్టర్కు వినతిపత్రం అందజేయ జేశారు. రబి సీజన్ కు సంబంధించిన ధాన్యం నుండి కేవలం ఎప్పుడైనా బాయిల్డ్ బియ్యం మాత్రమే ఇచ్చే వాళ్ళం కానీ ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం సన్న బియ్యం పేద ప్రజలకు ఇవ్వాలనే మంచి ఉద్దేశంతో ఈ కాలంలో వచ్చే సన్నధాన్యం నుండి సన్న బియ్యం ఇవ్వాలని మిల్లర్లు కూడా రా రైస్ ఇవ్వాలని నిబంధనలు పెట్టింది. కానీ ఈ కాలంలో వచ్చేటువంటి ఇక్కడ పండించే ప్రతి రైతుకు బాయిల్డ్ బియ్యం అవుతాయి రా రైస్ కావు అని ప్రతి ఒక్కరికి తెలుసు అయినను సివిల్ సప్లై అధికారులు మిల్లర్లపై ఒత్తిడి చేసి దిగుమతి చేసుకొని రా బియ్యం పెట్టాల్సిందే అని ఇబ్బందులకు గురి చేస్తున్న క్రమంలో ఈరోజు ములుగు జిల్లా కలెక్టర్ ని కలెక్టర్ గ్రీవెన్స్ సెల్ లో జిల్లాలో ఉన్నటువంటి ప్రతి ఒక్క రైస్ మిల్లర్ వచ్చి ఇప్పుడు వచ్చే దాన్యం నుండి రా రైస్ బియ్యం ఇవ్వలేము అని అధికారుల ఒత్తిడి మేరకు ధాన్యం దించుకుంటే పూర్తిగా దివాలా తీసే పరిస్థితి ఉందని వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసో సియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్, కార్యదర్శి సహోదరు రెడ్డి, కోశాధికారి ఎలగందుల మోహన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమురవెల్లి హరినాథ్, ఉపా ధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, అక్కల రగోతం, సహాయ కార్యదర్శి డేగల భద్రయ్య, వియన్ రెడ్డి మరియు జిల్లాలోని సీనియర్ రైస్ మిల్లర్లు అందరూ పాల్గొన్నారు.

# కెసిఆర్ని విమర్శించే స్థాయి మంత్రి సీతమ్మకు లేదు

**ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితిలో లేరు.**

**టిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి**

**ములుగు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ములుగు మండల అధ్యక్షులు సాని కొమ్ము రమేష్ రెడ్డి అధ్యక్షతన సమావేశానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి!! మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి మాట్లాడుతూ నిన్న జరిగిన కేసీఆర్ స్పీచ్ లో పసలేనప్పుడు ఉలికిపాటు ఎందుకు సీతమ్మ పసలేనిది కేసీఆర్ స్పీచ్ లో కాదు. మీ కాంగ్రెస్ ప్రభుత్వంలో పస లేదు. సీతమ్మ రైతు రుణమాఫీ ఏమైంది, రైతు బంధువు ఏమైంది, మహిళలకు 2500 రూపాయలు ఏమైనాయి మంత్రి సీతమ్మ గారు ఇవేం గుర్తుకు లేకుండా మాట్లాడడం మీ విజ్ఞతకే వదిలేస్తున్నాను. బిఆర్ఎస్ పార్టీ ఫ్రీ బస్ పథకానికి వ్యతిరేకం కాదు. నీవు సానుభూతి రాజకీయాలు చేయకు. ఫ్రీ బస్ పథకం అమలులో మహిళలకు ఎదురవుతున్న ఇబ్బందుల గురించి బిఆర్ఎస్ పార్టీ మాట్లాడుతుందే తప్ప, మరొకటి కాదు.. అధికారంలోకి వచ్చాక సీతమ్మ పెద్ద పెద్ద కార్ల కాన్వాయ్ లో ప్రయాణిస్తే ఏం తెలుస్తది మహిళల సమస్యల గురించి ఎప్పుడైనా చర్చించావా? ములుగు నియోజకవర్గంలో మేము పనులు చేస్తే మీరు శంకుస్థాపనలు చేయడం తప్ప మీరు చేసింది ఏమి లేదని బడే నాగజ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు రాస మల్ల సురేందర్, మాజీ ఆత్మ చైర్మన్ దుర్గం రరమణయ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమోళి, టౌన్ ప్రెసిడెంట్ చెన్న విజయ్, గొర్రె సమ్మయ్య, బైకాని సాగర్, మెరుగు సంతోష్, ఇరుప విజయ, పుర్రి స్వరూప తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి.

**ప్రజావాణికి 53 దరఖాస్తులు.**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



**ములుగు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** పెండింగ్ లో ఉన్న ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 53 మంది తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్నారు. అట్టి అర్జీలను సత్వరమే పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులను అయన ఆదేశించారు. ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 53 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 20, గృహ నిర్మాణ శాఖకు 07, పెన్షన్ 01, ఉపాధి కల్పనకు 06, ఇతర శాఖలకు సంబంధించినవి 19 దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి గుట్టు రట్టు కోసం పోలీసులు గాలింపు,,,!!

**కలవరపెట్టిన పోలీసు తనిఖీలు**



**తాడ్వాయి ప్రభాతవార్త ఏప్రిల్ 28** గుట్టుచప్పుడు లేకుండా గంజాయి రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. గంజాయికి యువత అలవాటు కాకుడదని ఆవాడకాన్ని ఆదిలోనె నిషేదించాలని పోలిసులు చర్యలు చేపట్టారు. జిల్లాపోలీసులు ఆదేశాల మేరకు తాడ్వాయిలో ఎస్సై శ్రీకాంతరెడ్డి, అదనపు ఎస్సై ఆద్వర్యంలో పోలీసులు డాగ్ స్కాడు బృందాన్ని రప్పించారు. మేడారం వెల్లె ఎదురు గడ్డదుకాణాల నుంచి బస్టాండు ఏరియా పైతాడ్వాయి లో రోడ్డువెంబడి గలదుకాణాలలో తనీఖీలు చేపట్టారు. ఈసందర్బంగా మాట్లాడుతు మానవ జీవితానికి హనిచేసె గంజాయిని వాడితె జివితాలు నాశనమవు తాయన్నారు. మీ పిల్లలను గంజాయివైపు దృష్టిపెట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. పిల్లలభవిషత్తు తల్లిదండ్రుల చేతుల్లో ఉందన్నారు. ఉన్నత చదువులకు వెల్లిన మీపిల్లలు ఏం చేస్తున్నారో తెలుసుకుని చక్కదిద్దె బాద్యత తల్లిదండ్రులదే అన్నారు. గంజాయిని అలవాటయితె బవిషత్తు చేతికిరాదన్నారు.

# తోట రాజయ్యకు సన్మానం

**ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** కాకతీయ విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల అద్వర్యం లో విశ్వవిద్యాలయ ఫైనాన్సు ఆఫీసర్ తోట రాజయ్య ను శాలువా, జ్ఞాపిక తో సన్మానించారు, తోట రాజయ్య ఏప్రిల్ 30 వ తేదిన ఉద్యోగ విరమణ కానున్నారు. ఈ కార్యక్రమం లో అదనపు పరిక్షల నియంత్రణ అధికారులు డాక్టర్ బి. ఎస్. ఎల్. సౌజన్య, డ్పా. ఎం.తిరుమలదేవి, డాక్టర్ పి. వెంకటయ్య, డాక్టర్ అసిం ఇక్బాల్, డాక్టర్ పద్మజ, డాక్టర్ మండవ నరసింహ రావు, డాక్టర్ బి. నాగరాజు, సహాయ రిజిస్ట్రార్ లు సరళాదేవి, శ్రీలతా దేవి, పర్యవేక్షకులు సురేష్ బాబు, సునీల్ కుమార్, ప్రతాప్ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి,

మరొకరికి గాయాలు!!

తాడ్వాయి సమీపంలో కాటాపురం రోడ్డుకు దుర్ఘటన,

దైవదర్శనానికి వెళ్తూ దుర్ఘటన

ఆటోనుడికొట్టిన బోలేరా పరారీ.

**తాడ్వాయి ప్రభాతవార్త ఏప్రిల్ 28** తాడ్వాయి సమీపంలో కాటాపురం రోడ్డు పై జరిగిన రోడ్డుప్రమాదంలో ఒకరు మృతి, మరొకరు గాయపడ్డారు. ప్రయణికుల కథనం ప్రకారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మోత గ్రామస్తులు వేములవాడ దైవదర్శానికి వెళ్లెందుకు ఆటోలో సిద్ధమయ్యారు. ఎదుగురు కుటుంబసభ్యులు ఆటోలో భయలుదేరి వస్తున్నారు. తాడ్వాయి సమీపంలోకి వచ్చింది. వెనుకవైపున బోలేరో వాహనంవేగంగావెల్తుతు ఆటోను తగులుతూ ముందుకు వెళ్లింది. ఆటోలోప్రయాణిస్తున్న ఒవ్యక్తి కుడివిపున తనభయటకు పెట్టివాంతులు చేస్తుండగా బోలేరా తగిలి అక్కడికక్కడే మృతిచెందాడు, పక్కనే ఉన్నబాలుడు గాయపడ్డాడు. ప్రయణికులు గాయపడిన వాల్లను తాడ్వాయి ఆసుపత్రికి తరలించారు. చికిత్స చేస్తుండగా వ్యక్తిమృతి చెందాదు, గాపడిబాలుడికి చికిత్స చేశారు.



పోలీసులు ఆసుపత్రికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టమార్టంకు ఏటూరునాగారం సామాజిక ఆసుపత్రికి తరలించారు. కేసునమోదుచేసి దర్యాప్తుచేస్తున్నారు. దైవదర్శనానికి వెల్లుతున్న క్రమంలో ఈవిషా దుర్ఘటన జరగడం ఆకుటుంబాన్ని శోకసముద్రంలో ముంచిందని చుట్టుపక్కల గ్రామాల వాల్లు ఆవేదన వ్యక్తంచేశారు. మోతెగ్రామంలో విషాదవాయలు అలముకున్నాయి. పరారైన బోలేరా వాహనం కోసం పోలీసులు దర్యాప్తుచేస్తున్నారు.

# మేడారంలో ఆర్ డబ్ల్యూ ఎస్ , మిషన్ భగీరథ ఏర్పాట్లు!!

జాతర పరిశరాల్లో అదికారుల సందర్శన,

వచ్చే మహాజాతరకు ముందస్తు పనులు,

భక్తులకు ఏలోటు రాకుండా చర్యలు భగీరథ సీ ఈ సురేష్ వెల్లడి.

**తాడ్వాయి ప్రభాతవార్త ఏప్రిల్ 28** వచ్చేమహాజాతరకు వచ్చేభక్తులకు ఏలోటురాకుండా ముందస్తుగా ఏర్పాట్లను చేస్తున్నారు. ఆర్ డబ్ల్యూ ఎస్, భగీరథ అధికారులు మేడారాన్ని సందర్శించి పరిశీలన చేశారు. తాగునీటివరంగా ఏర్పాట్లను చూశారు. ఈ శాఖలకు చెందిన అధికారుల బృందం జాతర పరిసరాలలో పర్యటించి పరిశీలించారు. పెద్దవాటర్ ట్యాంకుల పనితీరు, ఆతర్వాత మినివాటర్ ట్యాంకులను చూశారు. పైపులైన్ల మరమ్మత్తులు ఏవిధంగా ఉన్నాయె తెలుసుకున్నారు. ఆర్టీసి వైజంక్షన్, శివరాం సాగర్ చెరువు, జంపన్నవాగు, చింతల్‌క్రాస్ ఏరియాలలో భక్తులు బాగా విడిదిచేస్తారు. తాగునీటి సరఫరాకు లోటుపాట్లు లేకుండా



పరిశీలించారు. ఈసారివచ్చే మహాజాతరకు శాశ్వతపనులు చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించింది. దీనిలోబాగమే అధికారుల పర్యటించి పనులను ముందస్తుగా చక్కదిద్దినట్లు తెలిపారు. అధికారులు జాతర ఏర్పాట్లను ముందస్తుగా పరిశీలించడం ప్రదాన్యతను సంతరించుకుంది. ఈకార్యక్రమంలో అదికారులు ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్,, ఎస్ ఈ సుభాష్ ,డి ఈ సునీత, వెంకట సతీష్, జీవన్, ప్రకాష్ శ్రీనివాస్, మధుకర్, ఏ ఈ నవీన్, విక్రమ్ ఉన్నారు.

# బస్టాండ్‌లో పోలీస్ అవుట్‌పోస్ట్ ప్రారంభం

## నేరాల నియంత్రణకు చర్యలు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

వేసవి సెలవుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, కరీంనగర్ బస్టాండ్‌లో చోటుచేసుకునే దొంగతనాలు , ఇతర నేరాలను అరికట్టేందుకు కమిషనరేట్ పోలీసులు ఒక పోలీస్ అవుట్‌పోస్ట్‌ను ప్రారంభించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఈ అవుట్‌పోస్ట్‌ను సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, బస్టాండ్‌లో ప్రయాణికులకు ఎదురయ్యే ఇబ్బందులను తొలగించడానికి, దొంగతనాల నియంత్రణకు ఈ అవుట్‌పోస్ట్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఇప్పటికే బస్టాండ్ ఆవరణలో ఉన్న 45 సీసీ కెమెరాలను కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేశామని ఆయన తెలిపారు. భవిష్యత్తులో అవసరమైన ప్రాంతాల్లో మరో 15 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను కోరినట్లు వెల్లడించారు. ఈ పోలీస్ అవుట్‌పోస్ట్‌లో 24 గంటల పాటు పోలీసు అధికారులు , సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. బస్టాండ్‌లో ప్రయాణికులకు ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే ఈ అవుట్‌పోస్ట్‌ను సంప్రదించవచ్చని ఆయన సూచించారు. అంతేకాకుండా, జేబు దొంగల చిత్రాలను ప్రజలకు కనిపించేలా ప్రత్యేక బోర్డులపై ప్రదర్శిస్తామని ఆయన పేర్కొన్నారు. ఇటీవల కరీంనగర్ బస్టాండ్‌లో ప్రయాణికుల బ్యాగులు దొంగతనం చేస్తున్న వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారని కమిషనర్ గుర్తు చేశారు. అతని వద్ద నుంచి 150 గ్రాముల బంగారం మరియు 10 లక్షల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రయాణికులు తమ లగేజీ పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి, కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్, ఎస్సై రాజన్న, ఆర్టీసీ అధికారులు ఎస్ భూపతి రెడ్డి (డిప్యూటీ రీజనల్ మేనేజర్, ఆపరేషన్స్, కరీంనగర్ రీజియన్), డిపో మేనేజర్‌లు విజయ మాధురి, శ్రీనివాస్, బస్టాండ్ ఏటీఎం జి సురేష్, కార్గో మేనేజర్ రామారావు , ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికను వేగవంతం చేయాలి..

మానకొండూరు, ప్రభాతవార్త:

ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులకు సూచించారు. సోమవారం మానకొండూర్ మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియను, అర్జీదారు దరఖాస్తును, ఫీల్డ్ సిబ్బంది వెరిఫికేషన్ ఫారాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. లబ్దిదారుల ఎంపికకు సంబంధించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపికలో పొరపాట్లు ఉండడానికి వీలులేదని, వచ్చిన దరఖాస్తులలో అత్యంత నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

# జాతీయస్థాయి సంస్థలతో పోటీ పడండి

ఎడ్యుకేషన్ డేయు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:

“జాతీయ స్థాయి సంస్థలతో పోటీ పడండి, ఫార్మసీ విభాగ గత వైభవాన్ని కొనసాగించండి” అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాల, తెలంగాణా రాష్ట్రం లో ప్రభుత్వ యూనివర్సిటీ ల క్యాటగిరి లో, హైదరాబాద్ మీడియా హౌస్ అధ్వర్యం లో, హెచ్ఎంటీవీ వారు శనివారం అందచేసిన టెక్నికల్ ఎద్యుకేటార్ అవార్డు - 2025 అవార్డు అందుకున్న సందర్భంగా కమిటీ హాల్ లో సోమవారం ఫార్మసీ ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్. ప్రసాద్ అధ్వర్యం లో కళాశాల బోధనా సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసిన నేపధ్యం లో కళాశాల బోధనా సిబ్బంది ని ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అబినందించారు. అకాడమిక్స్ పై దృష్టి పెట్టాలని అన్నారు, ఒకసారి కె హబ్ వినియోగం లోనికి రాగానే పరిశోధనల పై దృష్టి పెట్టాలని, మెరుగైన ర్యాంక్ కొరకు కృషి చేయాలనీ, విశ్రాంత, ప్రస్తుత అధ్యాపకులను అబినందించారు. ఈ కార్యక్రమం లో డీన్ ఆచార్య గాదె సమ్మయ్య, ఆచార్య వై.నరసింహ రెడ్డి, ఆచార్య కృష్ణ వేణి, డాక్టర్ నాగరాజు, డాక్టర్ షయేదా తో పాటు ఇతర బోధన సిబ్బంది పాల్గొన్నారు. పలువురు బోధన,బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు హెచ్ఎంటివి అవార్డు అందుకున్నందుకు అబినందనలు తెలిపారు.




# ఏటూరునాగారం వార్త

# ఎస్.జీ.ఎఫ్ జాతీయస్థాయి బాక్సింగ్ కోచ్ గా రమేష్

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్.జీ.ఎఫ్) జాతీయ స్థాయిలో పాల్గొనే తెలంగాణ రాష్ట్ర బాక్సింగ్ టీంకు కోచ్ గా వెంకటాపూర్ మండల కేంద్రానికి చెందిన మామిడిపెల్లి రమేష్ ఎంపికయ్యారు. ఈ నెల 30 నుండి మే 5 వరకు ఢిల్లీలోని ఛత్రసల్ స్టేడియంలో జరిగే 68వ (ఎస్.జీ.ఎఫ్) స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలలో తెలంగాణ రాష్ట్రం తరుపున పాల్గొనే యు19 బాలికల బాక్సింగ్ టీంకు కోచ్ గా రమేష్ వ్యవహరించనున్నారు. ఈ సందర్భంగా రమేష్ ను పలువురు అభినందించారు.

# నాగజ్యోతి పిఆర్ఓగా అన్న తిరుపతి

ములుగు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :



ఏప్రిల్ 28 న రోజున ములుగు మండలంలోని అబ్బాపూర్ గ్రామానికి చెందిన అన్న తిరుపతిని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ జెడ్పి చైర్మన్ బడే నాగజ్యోతి గారి పి ఆర్ ఓ నియమిస్తున్నట్లు తెలిపారు. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని తెలిపారు.

# నిర్దేశించిన గడువులోగా యూనిఫామ్ అందించాలి.

**సకాలంలో అందించుటకు అందరూ సమన్వయంతో పని చేయాలి.**

**స్టూడెంట్ వారిగా మెజర్మెంట్ రికార్డుల నిర్వహణ తప్పనిసరి**

**డీఆర్డిఎ నాన్ ఫామ్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ భవాని**

వరంగల్ కలెక్టరేట్ ఏప్రిల్ 28 ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు జూన్ మొదటి వారంలోగా నాణ్యమైన యూనిఫామ్ అందించుటకు సమన్వయ సహకారంతో కృషి చేయాలని డీఆర్డీఏ నాన్ ఫామ్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ భవాని సూచించారు సోమవారం డీఆర్డీఓ కౌసల్య దేవి ఆదేశానుసారం వర్ధన్నపేట మండలం సెర్ప్ కార్యాలయంలో స్కూల్ యూనిఫామ్ కటింగ్ ప్రక్రియను ఆమె పరిశీలించారు ఈ సందర్భంగా డిపిఎం భవాని మాట్లాడుతూ... ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి అనేక చర్యలు చేపడుతున్నారని అన్నారు. తరగతి వారీగా విద్యార్థి వారిగా మెజర్మెంట్ వివరాలను పక్కా రికార్డ్ లో లను నిర్వహించాలని సూచించారు నిర్దేశించిన గడువులోగా స్కూల్ యూనిఫామ్ అందించుటకు సిబ్బంది సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏపిఎం వేణు సీసీలు గోలి కొమురయ్య రమేష్ స్వామి ఇల్లంద కత్రాల చెన్నారం కుమ్మరిగూడెం స్టిచ్చింగ్ కేంద్రాల నిర్వహకులు జనగాం మోనిక రస్నా రమ సుమలత మండల సమైక్య సహాయకురాలు రేవతి కంప్యూటర్ ఆపరేటర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

# సభ విజయవంతంతో కాంగ్రెస్ పార్టీ గుండెలు దడేల్

**మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**



భూపాలపల్లి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

టిఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం కావడంతో కాంగ్రెస్ పార్టీ గుండెల్లో దడ పుట్టిందని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం పట్టణ అధ్యక్షులు కటకం జనార్దన్ అధ్యక్షతన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సభ విజయవంతం కావడంలో, కార్యక్రమంలో ఎటువంటి అపశృతి జరగకుండా ముఖ్య భూమిక పోషించిన పట్టణ మండల ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ప్రజలు కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలు నమ్మి అధికారాన్ని వాళ్ళకి ఇవ్వడం జరిగింది. ఒకే సంతకంతో నేను రెండు లక్షలు రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి అమలు చేయలేదన్నారు. నాకు తెలిసి భారతదేశ రాజకీయ చరిత్రలో ఒక ముఖ్యమంత్రి భగవంతుడు మీద ఒట్టు వేసి నేను ఈ స్కీములు పూర్తి చేస్తా అని చెప్పి ఇంత ఘోరంగా మాట తప్పినట్టువంటి సందర్భాలు అది కేవలం రేవంత్ రెడ్డికి మాత్రమే దక్కిందనీ, ఈరోజు దేవుని యొక్క ఆగ్రహానిృకి కూడా రేవంత్ రెడ్డి కారకుడవుతారనీ అన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎట్లున్న ఎన్ని సమస్యలు వచ్చినా కరోనా లాంటి ఒక విపత్కరమైనటువంటి వ్యాధి వచ్చిన అవసరమైతే ఉద్యోగుల జీతాలైన ఆపివేస్తా తప్ప రైతుబంధు ఆపను అని రైతులకు వర్షం చినుకు పడకంటే ముందే పెట్టుబడి సాయం కింద ఎకరానికి రూ.5000/ ఇచ్చినట్టువంటి ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. కేసీఆర్ ఉన్నంతకాలం రైతుబంధు ఆగడానికి వీలు ఉండదు అని చెప్పి ఆ రకంగా రైతుల విశ్వాసాన్ని చవి చూడటం జరిగిందనీ, ఆనాడు కేసీఆర్ రైతుబంధు ఇస్తుంటే అవసరమా రైతు బంధు పథకం అని సాక్షాత్తు నేటి ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారని గుర్తు చేశారు. పెన్షన్ భార్యకి భర్తకు ఇద్దరికి ఇస్తా అని చెప్పి కనీసం భర్త చనిపోయిన మహిళకు భర్తకి వచ్చే పెన్షన్ కూడా ఇవ్వలేక పోతున్నాడనీ, పెళ్లి చేస్తే కళ్యాణలక్ష్మీ ృ రూ. 1,00,000/ అదనంగా తులం బంగారం అందజేస్తామని ప్రకటించి అమలు చేయడంలో విఫలమయ్యారని ఆరోపించారు. అందుకే కేసీఆర్ అన్నారు తెలంగాణ రాష్ట్రాన్నికి ఉన్న ఒక్కే ఒక్క విలన్ కాంగ్రెస్ పార్టీ అని. ముఖ్యమంత్రి స్థాయి నుండి కింది స్థాయి వరకు ఎవరూ కూడా ఈ రాష్ట్రాన్ని సమర్థవంతంగా చక్కటి పరిపాలన చేయాలన్న అవసరం ఉన్నట్టుగా వాళ్ళు గుర్తించడం లేదని ,నేను తలుచుకుంటే కేసులు పెడుతా , జైల్లో పెడుతా అని పోలీసు అధికారులను పెట్టి కంట్రోల్ చేయాలని చూస్తున్నారనేది స్పష్టంగా కనిపిస్తుందని విమర్శించారు. అందుకు ఉదాహరణ నిన్న జరిగినటువంటి సభకు ఇంత మంది జనం వస్తా ఉంటే ప్రభుత్వం గుండెలు బరువెక్కినయి,వాళ్ళ గుండెల్లో రైలు పరిగెత్తినై కాబట్టే ట్రాఫిక్ కంట్రోల్ చెయ్యడంలో పోలీస్ అధికారుల డొల్లతనం కనిపించిందని అన్నారు.గతంలో కేసీఆర్ గారు ఉన్నప్పుడు సంక్షేమ పథకాలు సరిగా అందినై కరెంటు సక్కగా వచ్చింది. పెన్షన్స్ టైమ్ కి వచ్చినయ్ అన్ని కూడా ఇచ్చిన మాట ప్రకారం అన్ని కూడా జరిగినవి. ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా అమలు చేయట్లేదని దానితోటి ఈరోజు ప్రజలకు మళ్ళీ కేసీఆర్ గుర్తొస్తున్నారు. కాబట్టి ఒక కేసీఆర్ పిలుపునిస్తే పది లక్షల మంది జనం కదిలారు సభ విజయవంతం అయింది.సభ సక్సెస్ లో భాగమైన బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు ధన్యవాదములు.ప్రతి ఒక్కరిని దగ్గరుండి సభకు తీసుకెళ్లి, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా క్షేమంగా ఇంటికి తిరిగి రావడంలో ముఖ్య భూమిక పోషించిన మా కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు మేకల సంపత్ కుమార్ గండ్ర హరీష్ రెడ్డి మాడ హరీష్ రెడ్డి జక్కం రవికుమార్ తిరుపతి బీబీ చారి తదితరులు పాల్గొన్నారు.

## భూసమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

తొర్రూరు,ఏప్రిల్ 28,ప్రభాతవార్త

ఎన్నో సంవత్సరాలుగా రైతులు ఎదుర్కొంటున్న భూ సంస్యలకు భూభారతి చట్టం ద్వార పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం25 అవగాహన రెవెన్యూ సదస్సును తొర్రూరు,పెద్దవంగర మండలాల రైతువేదికలలో నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సామాన్యులకు బడుగు బలహీన వర్గాల రైతులు,ప్రజలందరికి న్యాయమైన సత్వర సేవలు,భూ సమస్యను క్షేత్రస్థాయిలోనే పరిష్కారం చూపేదే భూభారతి చట్టంమని తెలిపారు.రైతులు ఈ కొత్త చట్టంలోని సెక్షన్లపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.పాత చట్టంలోని లోటు పాట్లు కొత్త చట్టంలోని వేసులు బాట్లు గురించి రైతులకు కలెక్టర్ వివరించారు.గ్రామ స్థాయిలో గ్రామ పాలన అధికారి సర్వేయర్లు నియమించడం ద్వార గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహన పకడ్బందిగా ఉంటుందని సరిహద్దులు భూ,మ్యాపు వివరాలు తదితర రికార్డులు అందుబాటులో ఉంటాయని అన్నారు.రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భూభారతి చట్టం ద్వార అందరికి వేగవంతమైన న్యాయమైన సేవలు అందుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరబ్రహ్మచారి,ఆర్డీవో గణేష్,ఏడి ఎస్ఎల్ఆర్ నరసింహామూర్తి,తహసిల్దార్లు శ్రీనివాస్,మహేందర్,ఎంపిడివోలు వేణుమాధవ్,పూర్ణచందర్ రెడ్డి,ఏడిఏ విజయచంద్ర,సంబందిత అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి సిఎండిని కలిసిన సివిల్ ర్యాంకర్

భూపాలపల్లి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త



హైదరాబాద్ సింగరేణి భవన్ లో సోమవారం సింగరేణి సీ అండ్ ఎం డి బలరాంను మర్యాద పూర్వకంగా కలిసిన సివిల్ ర్యాంకర్ గూగులోత్ జితేంద్ర నాయక్ ముందుగా సివిల్స్ లో 855 వ ర్యాంకు సాధించిన జితేంద్ర నాయక్ ను శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా బలరాం నాయక్ మాట్లాడుతూ సింగరేణి కార్మికుని కొడుకుగా పుట్టి ఈ ఘనత సాధించడం అభినందనీయమని ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ ర్యాంకు సాధించడం మీ తల్లిదండ్రులకే కాక సింగరేణి కూడా గర్వకారణమని ఆయన కొనియాడారు. ఇంకా ఎన్నో ఉన్నత స్థానాల్లో అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జితేంద్ర నాయక్ తల్లిదండ్రులు భూపాలపల్లి ఏరియా వర్క్ షాప్ ఫోర్ మెన్ హేమా నాయక్ దంపతులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ

**-న్యాయ, రక్షణ సంబంధిత విషయాలపై చర్చ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా నూతన ప్రధాన న్యాయమూర్తి సిహెచ్ రమేష్ బాబు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. న్యాయ మరియు రక్షణ సంబంధిత విషయాలపై వారు చర్చించారు. జిల్లా కోర్టులో జరిగిన ఈ భేటీలో సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఏ.నాగరాజు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంతోనే భూదార్ కార్డులు జారీ

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-మహదేవపూర్ రైతువేదికలో భూభారతి చట్టంపై అవగాహన**

**-వ్యత్యాసాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరణ**




మహదేవపూర్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

భూభారతి చట్టంతో భూదార్ కార్డులు జారీ జరుగుతుందని, భూముల వివరాలు సమగ్రంగా నమోదు చేయబడతాయని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం మహాదేవపూర్ మండలకేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూ భారతి నూతన రెవెన్యూ చట్టం..ధరణి చట్టంలోని వ్యత్యాసాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కారానికి అవసరమైన ధరణి స్థానంలో నూతన చట్టం తెచ్చేందుకు ప్రభుత్వం అన్ని జిల్లాలలో రైతులు, మేధావులు, ప్రజల సలహాలు, సూచనలు పరిగణనలోకి తీసుకుని పటిష్టమైన చట్టాన్ని అమల్లోకి తెచ్చినట్లు తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ చట్టం చేసేముందు ప్రభుత్వం రైతుల కష్టం గురించి ఆలోచించి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి వివిధ రాష్ట్రాల్లో అమలులో ఉన్న చట్టాలను కూలంకషంగా అధ్యయనం చేసి ఈనెల 14వ తేదీన అమల్లోకి తెచ్చినట్లు తెలిపారు. చట్టంపై ప్రజలకు అవగాహన కల్పనకు రాష్ట్ర వ్యాప్తంగా 4జిల్లాలలో 4మండలాలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి ప్రజల నుండి సలహాలు, సూచనలు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అలాగే మన జిల్లాలోని 12 మండలాల్లో భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వచ్చే నెలలో మన జిల్లాలోని ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి రైతు సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ధరణిలో ఏదేని పొరపాటు జరిగితే సరిచేసేందుకు అవకాశం లేదని, సివిల్ కోర్టుకు వెళ్లాల్సి వచ్చేదని, ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారని తెలిపారు. ఈ చట్టంపై ప్రజలు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. అంతకు ముందు భూ భారతి చట్టంపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఆట,పాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, వ్యవసాయ అధికారి శ్రీపాల్, నాయబ్ తహసీల్దార్ కృష్ణ, పిఏసిఎస్ ఛైర్మన్ తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






## భూ సమస్యలు పారదర్శకంగా పరిష్కారం

### ప్రతి రైతుకు భూధార్ కార్డు పంపిణీ

### రైతుల చుట్టం భూభారత్ చట్టం:

### మంత్రి పొన్నం ప్రభాకర్జిల్లాస్థాయిలో సదా బైనామ

### సమస్యలు పరిష్కారం: జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

*భీమదేవరపల్లి ఏప్రిల్ 28 ప్రభాతవార్త:*

భూ సమస్య లు పారదర్శకంగా జరగాలని అధికారులను మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. సోమవారం రోజున ముల్కనూర్ లో ప్రైవేట్ సమావేశ మందిరంలో భూ భారత్ చట్టం అవగాహన కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య హాజరై ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతుకు భూమి ఉంటేనే ఆత్మ గౌరవం విశ్వాసం హక్కు అని అన్నారు. రైతు భూ హక్కులు కాపాడేందుకే భూభారత్ చట్టం అని, భూ సమస్యల అన్ని నివారించేందుకు భూభారత్ చట్టం తోడ్పడుతుందని పేర్కొన్నారు. రైతులకు ధరణి తో అనేక సమస్యలు ఎదురయ్యాయని భూభారత్ చట్టం ద్వారా నివారించేందుకు పారదర్శకంగా సమస్యలన్నీ పరిష్కరిస్తామని అన్నారు. ఆధార్ కార్డు వలె ప్రతి రైతుకు భూధార్ కార్డు ప్రభుత్వ పంపిణీ చేస్తుందని తెలిపారు.గతంలో పివి భూసంస్కరణలు తీసుకొచ్చారని, ఎన్టీ రామారావు మండల వ్యవస్థను తీసుకువచ్చారని గత ప్రభుత్వం మండల లో వీఆర్వో వ్యవస్థ రద్దుచేసి భూ సమస్యలు ఎదురయ్యాయని అన్నారు. భూ భారతిచట్టం భూమికి సంబంధించిన ఎలాంటి సమస్యలు విభేదాలు లేకుండా రాష్ట్రంలోని 500 మండలాలకు పైగా భూ సమస్యలు పరిష్కరించేందుకు భూభారత్ చట్టం ద్వారా చేపడు తున్నట్లు తెలిపారు. సాదా బైనామాలు ఉన్న భూ సమస్యలను జిల్లా స్థాయి అధికారులు పరిష్కరిస్తారని రాష్ట్ర ప్రభుత్వం చట్టంలోని మార్గదర్శకాలను తెలియజేసినందుకే అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రావిణ్యతెలిపారు. అనంతరం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మంత్రి పున్న ప్రభాకర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు ఎమ్మార్వో ప్రవీణ్ ఎంపీడీవో వీరేశం, వ్యవసాయ అధికారి పద్మ ఇతర అధికారులతో పాటు మండలంలోని ఈడ గ్రామానికి సంబంధించిన రైతులు ప్రజలు పాల్గొన్నారు



## విద్యుత్ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన

*భీమదేవరపల్లి ఏప్రిల్ 28 ప్రభాతవార్త:*

గట్ల నర్సింగాపూర్ గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ ను మంత్రి పొన్నంప్రభాకర్ శంకుస్థాపన చేశారు. సోమవారం రోజున విద్యుత్ సబ్ స్టేషన్ శంకుస్థాపన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య టీజీ ఎంపీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి పాల్గొన్నారు. శంకుస్థాపన చేసిన



అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో నాణ్యమైన విద్యుత్ బరువైన సేవలు అందించిన ఉద్దేశంతో విద్యుత్ ఉప కేంద్రాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో నిరంతర విద్యుత్ సరఫరా అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి జాగ్రత్తలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ సరఫరా లో రాష్ట్రంలో గత 14 నెలలుగా ఇబ్బందికర పరిస్థితులు ఉన్న నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. విద్యుత్ ఉప కేంద్రానికి భూమి ఇచ్చిన రైతులకు మంత్రి పొన్నం కృతజ్ఞతలు తెలిపారు. విద్యుత్ ఉపకేంద్రం రావడం వల్ల చుట్టుపక్కల ప్రాంతాలకు మెరుగైన విద్యుత్ సేవలు అవుతాయని జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అన్నారు. ప్రజలకు రైతులకు ఉపయోగకరంగా విద్యుత్ అంతరాయం ఉండకుండా అన్ని విద్యుత్ కేంద్రాల్లో ఆటోమేషన్ చేస్తున్నట్లు టీజీ ఎంపీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ఆర్డీవో రాథోడ్ రమేష్ స్థానిక తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ ఎంపీడీవో వీరేశం విద్యుత్ శాఖ అధికారులతో పాటు స్థానిక రైతులు ప్రజలు నాయకులు పాల్గొన్నారు

## తెలంగాణ ఇచ్చింది సోనియమ్మ విలన్ అనే మాట వెనక్కు తీసుకోవాలి : మంత్రి పొన్నం ప్రభాకర్

*భీమదేవరపల్లి ఏప్రిల్ 28 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రం ను అష్ట కష్టాలు పడి సోనియా గాంధీ ఇచ్చారని బిసి రవాణా సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం రోజున అంబేద్కర్ చౌరస్తా వద్ద సోనియా చిత్ర పటానికిపాలాభిషేకం చేసి అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ సోనియా గాంధీ వల్లే తెలంగాణ ఏర్పడిందని పదేపదే సార్లు చెప్పిన మీరే కాంగ్రెస్ ను విలన్ అనే మాట సంబోధించడం సరికాదని వెనక్కి తీసుకోవాలని కెసిఆర్ కు మనవి చేసుకుంటున్నా అన్నారు. తెలంగాణ కోసం సోనియా అష్ట కష్టాలు పడి మిత్రపక్షలను ఆంధ్ర పార్లమెంట్ సభ్యులను ఒప్పించి తెలంగాణ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. తెలంగాణ ఏర్పాటులో అమరులైన వారికి శ్రద్ధాంజలి ఘటిస్తున్న అన్నారు. వందల మంది కేసీఆర్ లు వచ్చిన తెలంగాణ వచ్చేది కాదని శాసనసభలో తిరస్కరించిన అందర్నీ ఒప్పించి తెలంగాణ ఏర్పాటు చేసింది సోనియమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టంపల్లి ఐలయ్య మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ కేతిరి లక్ష్మారెడ్డి కొలుగురి రాజు ఊస కోయిల ప్రకాష్ డబ్బా శంకర్ గజ్జల రమేష్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కుల అనిల్ పోగుల శ్రీకాంత్ గుడికందుల రాజు దస్తరి కిషోర్ కాలేరు శ్రావణ్ మండల మహిళా విభాగపు అధ్యక్షురాలు అధ్యక్షురాలు స్వరూప ఉపాధ్యక్షురాలుబొక్కలస్రవంతి కవ్వంపల్లి స్వర్ణలత తదితర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు



## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డా.అశ్వినీ తానాజీ వాఖేడే

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిషరించాలని జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డా.అశ్వినీ తానాజీ వాఖేడే అధికారులకు సూచించారు.సోమవారం జిడబ్ల్యూ ఎంసీ ప్రధాన కార్యాలయం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 115 ఫిర్యాదులు వచ్చాయి. గ్రేటర్ వరంగల్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కమిషనర్ డా.అశ్వినీ తానాజీ వాఖేడే కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను పెండింగ్లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిషరించాలని కమిషనర్ ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా.....1.ఇంజనీరింగ్....202.హెల్త్ !! సానిటేషన్.....073.ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ)...174.టౌన్ ప్లానింగ్...525.మంచినీటి సరఫరా.. .....146.ఎలక్ట్రికల్.....027.జనరల్. ......03మొత్తం 115 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, హెచ్ ఓ లక్ష్మా రెడ్డి, డిప్యూటీ కమిషనర్ లు రాజేశ్వర్, అన్ని విభాగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## బాల్య వివాహాల నివారణ బాధ్యత లను మత పెద్దలు చేపట్టాలి

### షేర్ ఎన్ జి ఓ కో ఆర్డినేటర్ తోట శిరీష

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త ;*

వరంగల్ జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణ మరియు బాల్య వివాహాల నివారణ కోసం పనిచేస్తున్న షేర్ ఎన్జీవో సంస్థ బాల్య వివాహాల నివారణ కోసం మత పెద్దలతో అవగాహనా ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి వరంగల్ మరియు హన్మకొండ జిల్లాల కోఆర్డినేటర్ తోట శిరీష ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మత పెద్దల నుండి లభించిన సహకారం మరియు మద్దతు అపారమైనదని ఈ అక్షయ తృతీయకు జిల్లాలో ఒక్క బాల్య వివాహం కూడ జరగ కూడదని అక్షయ తృతీయ, పెళ్ళిళ్ల సీజన్ ను దృష్టిలో ఉంచుకొని బాలల హక్కుల పరిరక్షణ కోసం దేశంలోని వరంగల్ రూరల్, వరంగల్ అర్బన్ జిల్లాలలో అతిపెద్ద పౌరసమాజ సంస్థల నెటవర్క్ అయిన జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్( జే ఆర్ సి )ద్వారా, బాల్య వివాహాల నిరోధానికి వివిధ మతాల పూజారులకు నిర్వహిస్తున్న అవగాహన ప్రచారం విశ్రుతంగా విజయవంతమైందని తెలిపారు.అందుకు అన్ని మతాల మత పెద్దలు మద్దతు తెలిపారని పండిట్, పాద్రి, పాస్టర్, పూజారి లేకుండా బాల్య వివాహాలు జరగవు అని భావించి, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రచారంతో వారిని అనుబందించాలని నిర్ణయించినట్లు సంస్థ తెలిపింది. దీని సానుకూల ఫలితాలు చూస్తుంటే ఈ అక్షయ తృతీయ నాడు జిల్లాలో ఒక్క బాల్య వివాహాలు కూడా జరగదని నేడు జిల్లాలోని అన్ని దేవాలయాలు, మసీదుల ముందు ఎక్కడ బాల్య వివాహాలు చేయరాదు అని స్పష్టంగా రాసి ఉన్న బోర్డులు ఉన్నాయని స్పష్టం చేశారు.2030 సంవత్సరం నాటికి దేశం నుంచి బాల్య వివాహాలను నిర్మూలించాలనే లక్ష్యంతో జేఆర్సి బాల్య వివాహ్ రహిత భారత ప్రచారాన్ని నిర్వహిస్తున్నారని వారికి అందరి మద్దతు ప్రకటించాలని కోరారు.జేఆర్సి అనేది చట్టపరమైన విధానం ద్వారా బాలల హక్కులను పరిరక్షించడానికి మరియు సంరక్షించడానికి దేశంలోని 416 జిల్లాల్లో పని చేస్తున్న 250 కంటే ఎక్కువ పౌర సంస్థల నెటవర్క్ అని ఇది గత కొన్ని సంవత్సరాల్లో రెండు లక్షలకు పైగా బాల్య వివాహాలను ఆపిందని మరియు ఐదు కోట్ల మందికి పైగా బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిందని దాని భాగస్వామ్య సంస్థ స్థానికపరిపాలన సహకారంతో మరియు సమన్వయంతో, చట్టపరమైన జ్యోక్యం మరియు కుటుంబాలు మరియు సంఘాలను ఒప్పించడం ద్వారా 20232024లోనే జిల్లాల్లో 46 బాల్య వివాహాలను నిలిపివే సింది. 2030 నాటికి బాల్య వివాహ్ రహిత భారతదేశం లక్ష్యాన్ని సాధించడానికి జె ఆర్ సి వ్యవస్థాపకుడు భువన్ రిభూ రాసిన " వెన్ చిల్డ్రన్ హావ్ చిల్డ్రన్"పుస్తకం ఆధారంగా ఈ సంస్థ రూపొందించబడిందని అన్నారు అలాగే ప్రత్యేక వ్యూహం ఆధారంగా బాల్య వివాహాలను అంతం చేయడానికి దేశంలో పిల్లలపై వేధింపులకు వ్యతిరేకంగా అవసరమైన అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని ఇంకా బాల్య వివాహాల నిషేధ చట్టం (శిదిబితి), 2006 ప్రకారం ఇది శిక్షర్హమైన నేరమని చాలా మందికి తెలియదండి ఇందులో ప్రమేయం లేదా ఏదైనా రూపంలో సేవలు అందించడం వలన రెండేళ్ల వరకు జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండూ విధించవచ్చునీ ఇందులో పెళ్ళి బృందం, అమ్మాయి తరపు వాళ్లే కాకుండా క్యాటరర్, డెకరేటర్, మీఠాయి, తోటమాలి, బ్యాండ్ వాయించేవాడు, కల్యాణ మండపం యజమానితో పాటు పెళ్లి జరిపించే పండిట్, మోలిలు కూడా నేరంలో భాగస్వాములుగా పరిగణించి శిక్ష, జరిమానా విధించవచ్చని హెచ్చరించారు. అందుకే వివాహాలు నిర్వహించే అతి ముఖ్యమైన తరగతి కాబట్టి మత పెద్దలు, అర్చక వర్గంలో అవగాహనా కల్పించాలని నిర్ణయించుకున్నామని ఆమె చెప్పారు. బాల్య వాహహమంటే పిల్లలపై అత్యాచారం తప్పమరొకటి కాదని వారికీ వివరించామని వైవాహిక సంబంధాలలో కూడా పద్దెనిమిది సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న అమ్మాయితో లైంగిక సంబంధం.లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ (పోక్సో )చట్టం ప్రకారం లైంగిక సంబంధం కలిగి ఉండడం అత్యాచారం. ఈ విషయాన్ని గ్రహించిన పండితులు, మోలిలు ఈ ప్రచారాన్ని మద్దతు ఇవ్వడమే కాకుండా బాల్య వివాహాలు జరగనివ్వబోమని శపథం కూడా చేయడం సంతోషించదగ్గ దీన్ని దృష్టిలో ఉంచుకుని బాల్య వివాహాల నుంచి విముక్తి, (వరంగల్ రూరల్, వరంగల్ అర్బన్) అనే లక్ష్యాన్ని త్వరలో సాధిస్తామని ఆమె తెలిపారు.



జనగామ వార్త



# నిర్దిష్ట గడువు లోపు భూ సమస్యల పరిష్కారం

## పక్కాగా రికార్డుల నిర్వహ

## జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:*

దేవరొప్పుల మండలంలోని ఎంఎన్ఆర్ గార్డెన్ లో భూ భారతి చట్టం మీద అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సు కి కలెక్టర్ రిజ్వాన్ బాషా హాజరై...రైతుల సందేహాలను, సమస్య ల గురించి మాట్లాడి నివృత్తి చేసారు.అనంతరం భూమి భారతి చట్టం గురించి కలెక్టర్ మాట్లాడుతూధరణి చట్టం వల్ల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేలా రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర అంశాలను పొందుపరుస్తూ భూభారతి చట్టం తెచ్చిందని తెలిపారు.ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం ద్వారా రైతులు సెక్షన్ 4 ప్రకారం భూ రికార్డులను సవరణ చేసుకునే అవకాశం కల్పించారని సూచించారు.భూ విస్తీర్ణంలో మార్పులు, రికార్డులలో నమోదు కాని విస్తీర్ణాన్ని నమోదు చేయడం వంటి వాటిని తహసీల్దార్, ఆర్డీఓ, కలెక్టర్ స్థాయిలలో పరిశీలన జరిపి చేసేందుకు ప్రభుత్వం భూభారతి చట్టం ద్వారా అధికారాలు కల్పించిందని తెలిపారు. ఫలితంగా రైతులు తమ భూముల రికార్డులకు సంబంధించిన పొరపాట్లను స్థానికంగానే సరి



చేసుకునేందుకు వెసులుబాటు కలుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం పైలెట్ ప్రాతిపదికన రాష్ట్రంలోని నాలుగు మండలాలలో దీనిని ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారని, మే మొదటి వారంలో అన్ని జిల్లాలలో మొదటగా ఒక్కో మండలంలో, అనంతరం మే లో అన్ని రెవెన్యూ గ్రామాలలో , భూ సమస్యలపై ప్రజల నుండి అధికారులు అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. రైతులు భూభారతి పోర్టల్ ద్వారా ఆన్లైన్ లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. వాటిని పరిశీలించి క్షేత్రస్థాయిలో సర్వే, విచారణ జరిపిన తర్వాతే భూమి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. ఆధార్ తరహాలోనే భూకమతాల వారీగా భూదార్ సంఖ్య కేటాయిస్తారని, దీనివల్ల భూ వివాదాలకు ఆస్కారం ఉండదని, ఆక్రమణలకు అడ్డుకట్ట పడుతుందని అన్నారు. అంతేకాకుండా భూముల హద్దులతో కూడిన మ్యాప్ పట్టా పాస్ బుక్కులలో జత పరుస్తారని తెలిపారు. సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం సమగ్ర రూపంలో తెచ్చిన భూ భారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం మండలం లోని సీతా రాంపురం, సింగరాజు పల్లి లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందర్శించి రిజిస్టర్ లను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తేమ శాతం రాగానే ధాన్యం కొనుగోలు జరగాలని, ఆ వెంటనే ఓపీఎంఎస్ లో అట్టి వివరాలను నమోదు చేసి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు ఈ కార్యక్రమం లో మండల తహసీల్దార్ అండాలు, సివిల్ సప్లై డి. టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శిలా సంపదను కాపాడుకోవాలి

*నర్మెట, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:*



అరుదైన శిలా సంపదలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, జిల్లా కేంద్రంలో మ్యూజియం ఏర్పాటు చేయాలని చరిత్ర పరిశోధకులు రెడ్డి రత్నాకర్ రెడ్డి అన్నారు. సోమవారం పర్యటించిన సంగీతం వినిపించే అరుదైన రాతి కళాఖండాన్ని గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొమ్మకూరు ప్రాంతానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని, జిల్లాలో పరిచయమైన గ్రామాలను సందర్శించారని తెలిపారు. జిల్లాలో చరిత్ర కలిగిన ఎన్నో చరిత్ర ఆధారాలు శిలాసంపద అవుతున్నాయని జిల్లా అధికారులు చర్యలు తీసుకొని కళా సంపదను కాపాడాల్సిన గా ఈ సందర్భంగా ఆయన కోరారు.

## మేడే ను జయప్రదం చేయండి

*బచ్చన్నపేట, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:*



కార్మికుల పండుగ మేడే ను జయప్రదం చేయండి అని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ అన్నారు. సిఐటియు మండల కన్వీనర్ అన్నె బోయిన రాజు ఆద్వర్యంలో సిపిఎం కార్యాలయంలో ఇంజ ఎల్లయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ సమావేశాన్ని ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ సిఐటియు మండల కన్వీనర్ అన్యబోయిన రాజు గారలు మాట్లాడుతూ మే 1వ తేదీన జరిగే మేడే పండుగను సంఘటిత సంఘటితరంగా కార్మికులు హమాలి కార్మికులు భవన్ నిర్మాణ ఆటో కార్మికులు కార్మికులు బీడీ కార్మికులు వ్యవసాయ కార్మికులు రైతులు ప్రజలు అన్ని రంగాల అన్ని వర్గాల ప్రజలు ప్రపంచ కార్మిక దినోత్సవం కార్మికుల పండుగ మేడేను జయప్రదం చేయాలని కోరారు కార్మిక వర్గం ఐక్యంగా అమరిక దేశంలో చికాక నగరంలో పెట్టుబడిదారి విధానానికి వ్యతిరేకంగా ఆరోజు పనిగంటలు తగ్గించాలని కార్మిక చట్టాలు అమలు చేయాలని అనేక పోరాటాలు చేసి వేలాది మంది కార్మిక వర్గం ప్రాణ త్యాగాలతో సాధించుకున్నదే మే డే పండు గని ఆ మేడేను కార్మిక వర్గం మే ఒకటవ తేదీన గ్రామ గ్రామాన ఎర్రజెండాలు ఎగురవేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామగల్ అశోక్ గంధ మల్ల మనోహర్ బుర్రి సుధాకర్ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## గన్నీ బ్యాగులు లేక రైతులకు ఇబ్బందులు

*బచ్చన్నపేట, ఏప్రిల్28 ప్రభాతవార్త:*



గన్నీ బ్యాగులు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నరని గంగాపూరం గ్రామ రైతులు ఆరోపించారు. గంగ పురంలో పిఎసిఎస్ ఆద్వర్యంలో ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారు.గత వారంరోజులగా గంగపురం గ్రామంలోని రైతులు ద్యానం కేంద్రంలోనే ధ్యానం పోసి వారం గడుస్తున్న గన్నీ బ్యాగులు లేక ఇబ్బందులు ఎదుర్కొకుంటున్నరని ఆరోపించారు. వాతావరణము పరిస్థితులు బాగుండకపోవడం అకాల వర్షం కారణంగా ఎండబోసిన ధాన్యం వర్షానికి తడుస్తాయని చేతి కందిన పంట నీటి పాలవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.గన్నీ బ్యాగుల అధికారి మిరు ఏమి చేసుకుంటారో చేసుకోండి గన్నీ బ్యాగులు రావు అని రైతులను బెదిరింపులు గురి చేస్తారని ఆరోపించారు. ఉన్నత అధికారులు స్పందించి వారిపై చర్యలు తిసుకోవాలని రైతులు కోరారు.

## కార్మిక దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

*బచ్చన్నపేట, ఏప్రిల్28 ప్రభాతవార్త:*

కార్మిక దినోత్సవాన్ని విజయవంతం చేయాలి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బచ్చన్నపేట మండల కార్యదర్శి బంటు పాండు మాట్లాడుతూ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని అన్ని గ్రామాలలో మేడే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బచ్చంపేట గ్రామాల కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కమ్యూనిస్టు పార్టీని అన్ని గ్రామాల్లో జెండాలు ఎగురవేసి ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత కార్యకర్తల పైన ఉందని ఆయన అన్నారు ఈ సమావేశంలో నాయకులు సుద్దాల యాదగిరి బొమ్మంతర వెంకటరెడ్డి డి ఐలయ్య శాంతయ్య పొన్నబోయిన బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసులపై జరుగుతున్న దాడులను ఖండించాలి

*గార్ల, ఏప్రిల్28 ప్రభాతవార్త:*

ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసులపై దాడులు చేయడం బిజెపి ప్రభుత్వ దుర్మార్గమైన చర్యని దీనిని ప్రతి ఒక్కరు ముక్తకంఠంతో ఖండించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమక్రసి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జడ సత్యనారాయణ అన్నారు. పార్టిరాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా సోబవారం స్థానిక చాపలమార్కెట్ సెంటర్లో మండల పార్టి ఆద్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు ఛత్తీస్గఢ్లో ఉన్న ఖనిజసంపదను కార్పోరేట్ సంస్థలకు అప్పచెప్పాలనే లక్ష్యంగా అడ్డంకిగా ఉన్న ఆదివాసీలను, మావోయిస్టులపై దాడులు చేసి హత్యచేయడం జరుగుతుందని ఆరోపిస్తు దాడులు చేయడం దారుణవ న్నారు. న్యూడెమక్రసి జిల్లా నాయకులు జి.సక్రు, గౌని భద్రయ్య, మట్టపల్లి వీరభద్రం, మాళోత్ మాన్యనాయక్, శ్రీరాములు, వాంకుడోత్ సక్రు, సూత్రపు మనోహర్, రాములు, బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

*జనగామ టౌన్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:*



ఓ వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందిన సంఘటన జనగామ పట్టణంలో నెలకొంది. సంఘటనకు సంబంధించి మృతుడి భార్య పానుగంటి సువార్త సోమవారం పోలీసులకు చేసిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. జనగామ పట్టణం ధర్మకంచ జెడ్పి పాఠశాల వద్ద నివాసం ఉంటున్న పానుగంటి ప్రవీణ్ కుమార్ ఈనెల 25వ తేదీన హైదరాబాదులోని దోమలగూడ వివాహం కు కుటుంబ సభ్యులతో వెళ్లాడని, కాగా, ఈనెల 27వ తేదీ ఆదివారం టిఆర్ఎస్ పార్టీ మీటింగ్ కు హాజరయ్యేందుకుగాను తిరిగి జనగామ కు వచ్చాడని తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పార్టీ కార్యక్రమంలో పాల్గొని రాత్రికి ఇంటికి వచ్చాడని ఫోన్ ద్వారా తెలిపారు అన్నారు. కాగా, మరుసటి రోజు ఉదయం తన భర్తకు ఎన్నిసార్లు ఫోన్ చేసినా లిఫ్ట్ చేయకపోవడంతో తన బావ అయినా ప్రేమ్ కుమార్ కు ప్రవీణ్ కుమార్ ఫోన్ లిఫ్ట్ చేయడం లేదని ఎలాగైనా ఫోన్ మాట్లాడించమని తెలుపగా ప్రేమ్ కుమార్ ప్రవీణ్ గదికి వెళ్లి చూడగా ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడి ఉండగా ఈ విషయం హైదరాబాదులోని కుటుంబ సభ్యులకు ప్రేమ్ కుమార్ సమాచారం అందించారు. కాగా, ఇంటికి చేరుకున్న కుటుంబ సభ్యులు ప్రవీణ్ మృతి పట్ల అనుమానం వ్యక్తం చేస్తూ అతడు ఆత్మహత్యకు పాల్పడలేదని , ఆత్మహత్యకు పాల్పడే పిరికివాడు కాదని అతడి మరణం పట్ల అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులు తగు విచారణ జరిపి న్యాయం చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:*

ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన దరఖాస్తులను సంబంధిత అధికారులు సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్లు పింకేశ్ కుమార్, రోహిత్ సింగ్ లు తెలిపారు.సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు సుహాసిని, హనుమాన్ నాయక్,ఆర్డీవో వెంకన్న లతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్



లు సమస్యల గురించి వినతి పత్రం ఇచ్చేందుకు వచ్చిన వారి నుండి వివరాలను తెలుసుకొని..తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ కి వివిధ సమస్యలపై సోమవారము 58 దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లు అధికారులను ఆదేశించారు.అదే విధంగా పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచి, త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ మన్సుర్,మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, , వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 30న జరుగబోయే పూలే అంబేద్కర్ జనజాతరను జయప్రదం చేయండి

నర్సంపేట, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కేవిపిఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 30న వరంగల్ మహానగరంలో జరగబోవు పూలే అంబేద్కర్ జన జాతర సభను జయప్రదం చేయాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అరూరి కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం నర్సంపేట పట్టణ కేంద్రంలో మహాత్మజ్యోతిరావుపేలే అంబేద్కర్ జనత జాతర సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌కు ముఖ్య అతిథిగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అరూరి కుమార్ హాజరై మాట్లాడుతూ మనువాదుల చెరనుండి మన రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని



అణిచివేత ఆదిపత్యంపై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని, ఈ నెల 30న వరంగల్‌లో శంభూనిపేట జంక్షన్‌లోని ఆర్ఆర్‌ఫంక్షన్ హాల్‌లో పూలే అంబేద్కర్ జన జాతర సభ నిర్వంహించటం జరుగుతుందని ఈ జన జాతర సభను విజయవంతం చేయాలని కెవిపిఎస్ కుల వివక్ష ఆదిపత్యానికి వ్యతిరేకంగా కెవిపిఎస్ గత కొన్ని సంవత్సరాలుగా పూలే అంబేద్కర్ జన జాతర సభలు నిర్వహిస్తుందన్నారు. కుల వివక్షత అంటరానితనం ఎక్కడ ఉన్న ఆయా జిల్లాల్లో కెవిపిఎస్ నాయకులు కలిసి వివక్షను తెలియజేయాలన్నారు. పూలే అంబేద్కర్ జన జాతర సెమినార్‌కు కెవిపిఎస్ నర్సంపేట టౌన్ కార్యదర్శి ములుగూరి రాజు అధ్యక్షత వహించగా ఈ సమావేశంలో డివిజన్ నాయకులు కలకోటి అనిల్, ఐద్వారా నాయకురాలు స్వప్న, దార మహేందర్, సాయిచందర్, సుధాకర్, విజయ, నాగమణి, ఫరీదా, కెవిపిఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వమే

నర్సంపేట, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన అనంతరం అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి రాష్ట్రాన్ని అదోగతి పాలు చేసిందని కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి విమర్శించారు. సోమవారం ఆయన నర్సంపేటలో విలేకరులతో మాట్లాడుతూ ఎల్కతుర్తిలో జరిగిన బహిరంగ సభలో మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ కాంగ్రెస్ పాలనపై అక్కసు వెల్లబుచ్చడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాడు రూపాయలు 28వేల కోట్ల మిగిలు బడ్జెట్ ఉంటే పదేండ్ల పాలనలో కేసిఆర్ రూ.ఏడు



లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల మయంగా మార్చారన్నారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన కేసిఆర్ కుటుంబ సభ్యుల లబ్ధికోసమే ప్రాజెక్టులు తెచ్చి వేల కోట్లు దోచుకున్నాడన్నారు. నీళ్లు, నిధులు, నియమకాల పేరుతో అధికారంలోకి వచ్చి అన్ని విస్మరించాడన్నారు. పేపర్ లీకేజిల పేరుతో విద్యార్థుల జీవితాలతో చలగాటం ఆడాడన్నారు. పదేండ్ల పాలనలో దోచుకోవడమే తప్పా ప్రజలకు చేసిందేమి లేదన్నారు. పదహారేండ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ వస్తున్నామన్నారు. భవిష్యత్‌లో రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని కేసిఆర్ మళ్లీ అధికారంలోకి రావడం కళ్ల అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కేసిఆర్, మంత్రులు, బిఆర్ఎస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిపై అసత్యపు ఆరోపణలు చేస్తే ప్రజలే బుద్ధిచెబుతారని విమర్శించారు. ఆయనతో పాటు ఓబిసి సెల్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే



నల్లబెల్లి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, లబ్ధిదారుల సర్వే మండలంలో కొనసాగుతుంది. సోమవారం మండలంలోని నారక్కపేట గ్రామంలో మండల వ్యవసాయ అధికారి రజిత సర్వేను కొనసాగించారు. అనంతరం మంజూరి పత్రాలను పరిశీలించారు. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పేరుతో పక్కా గృహాలు నిర్మించడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని ఆయన పేర్కొన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అధికారులు పరిశీలించడం జరిగిందన్నారు. అర్హులైన నిరుపేదలందరికి ఇండ్లు నిర్మించడమే ఎమ్మెల్యే మాధవరెడ్డి లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అజ్మీర శోభన్, మాజీ సర్పంచ్ వడ్లూరి రమేషన, గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రీపతి సుమన్, పోగుల శైలజ, కుమారస్వామి, నాగలక్ష్మి, కుమారస్వామి, మాజీ విద్యా కమిటి చైర్మన్ కోడూరి రాయసాబ్, దండం రాజేష్, బొడిగ సుమన్, చిన్నమల్ల నరసింహారాములు, అడపా రాజు, గొట్టిముక్కల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ తప్పిదం అర్హులకు మొండిచేయి





**-న్యాయం చేయాలంటూ కలెక్టర్‌కు వినతి**

చెన్నారావుపేట, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అర్హులైన వారికి ఆన్‌లైన్ తప్పిదాలతో అన్యాయం జరగడంతో న్యాయం చేయాలంటూ మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామానికి చెందిన పలువురు జిల్లా కలెక్టర్‌కు సోమవారం వినతిపత్రం అందించారు. ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరికి శ్రీకారం చుట్టగా అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టారు. ఇందులో భాగంగా గ్రామానికి చెందిన కర్రె చిన్నకేతమ్మ అలాగే బొమ్మల సునిత అనే పేద కుటుంబానికి చెందిన వారు దరఖాస్తు చేసుకోగా తొలుత వీరికి మంజూరి అయినట్లు లిస్టులో పేర్లు రావడంతో సంతోషం వ్యక్తం చేశారు. కాగా ప్రభుత్వ ఆదేశాల మేరకు మరోసారి విచారణ చేపట్టాలని ఆదేశించడంతో అధికారులు తుదిజాబితాను రూపొందించారు. ఇందులో ఈ ఇరువురి పేర్లు ఘల్లంతు కావడంతో వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేతమ్మ ప్రస్తుతం పూరి గుడిసె ఉండగా ఆన్‌లైన్ లిస్టులో మాత్రం ఇల్లు ఆర్‌సి స్లాబ్‌గా ఉందన్నారు. అలాగే బొమ్మన సునిత పెంకుటిల్లు మట్టి గోడలతో ఉండగా వీరికి ట్రాక్టర్ ఉన్నట్లు నమోదైందన్నారు.

-న్యాయం చేయాలంటూ కలెక్టర్‌కు వినతి....

కాగా ఈ ఇరువురు బాధితులు తమకు న్యాయం చేయాలంటూ సోమవారం కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ సెల్‌లో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకు తాము అన్ని రకాల అర్హులమన్నారు. ఇల్లు మంజూరి అయిందని సంతోషపడితే ఆన్‌లైన్ తప్పిదాలతో తమకు నిరాష ఎదురైందన్నారు. గతంలోనే మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. అలాగే నర్సంపేట ఎమ్మెల్యేకు సైతం విన్నవించుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం స్పందించి ఎలాగైనా ఇల్లు మంజూరి అయ్యేలా చూడాలని వారు వేడుకున్నారు.

# గిరిజన ఉద్యోగుల పట్ల వివక్షత తగదు

నర్సంపేట, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

గిరిజన ఉద్యోగుల పట్ల కుల వివక్షత చూపడం తగదని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసునాయక్ అన్నారు. సోమవారంమాట్లాడుతూ గిరిజన ఉద్యోగుల పట్ల కుల వివక్షత చూపుతున్న వ్యవసాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరి తెలంగాణ రాష్ట్రం మణికొండ రఘునందన్‌రావును సెంట్రల్ ఈడి, ఏసీబీలతో దాడులు నిర్వహించి వెంటనే ఉద్యోగం నుండి తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్, ఉపాధ్యక్షుడు



భూక్య బాలాజీ నాయక్, లాల్‌సింగ్‌నాయక్, చక్రవర్తి నాయక్, జైల్‌సింగ్‌నాయక్ పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



నర్సంపేట, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నర్సంపేట ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ముత్తోజిపేట, మాదన్నపేట, లక్నెపల్లి, మధిర, బాంజీపేట, మహేశ్వరం, కమ్మపల్లి, సర్వాపురం, సెంటర్లని పిఎసిఎస్ చైర్మన్ బొబ్బాల రమణారెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ గ్రేడ్ ధాన్యానికి 2320, సీ గ్రేడ్ ధాన్యానికి 2300, ప్రభుత్వ మద్దతు ధరలకు ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని సన్న ధాన్యాన్ని 500 బోనస్ కూడా వర్తిస్తుందని రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి ఎంఎస్‌పి ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ జే.మనోహర్‌రావు, ఏఈవో జీ.శ్యామ్, హబీబ్ ఉస్సేన్, వైస్ చైర్మన్ మేరుగు శ్రీనివాస్, డైరెక్టర్లు పాల్వాయి రాము, దొంగల వెంకటమ్మ, బానోతు లక్ష్మణ్, మొరాల మోహన్‌రెడ్డి, బైరి జనార్ధన్‌రెడ్డి, గుజ్జుల మాధవరెడ్డి, పెసరు సాంబరాజ్యం, మిట్టగడుపులు సుప్రజ, కోమాండ్ల రాజిరెడ్డి, దగ్గూరి తిరుపతి, దామెర రవీందర్, సీఈవో రాజు, సెంటర్ ఇంచార్జులు, సంఘ సిబ్బంది, మాజీ సర్పంచ్‌లు మాజీ ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# కార్మిక వర్గాన్ని కట్టు బానిసత్వానికి గురిచేసే విధంగా ఆర్ఎస్ఎస్



నర్సంపేట, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

కార్మిక వర్గాన్ని కట్టు బానిసత్వానికి గురి చేసే విధంగా ఆర్ఎస్ఎస్, బిజెపి సర్కార్ 44 కార్మిక చట్టాలు నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చే విధానాన్ని వ్యతిరేకంగా కార్మిక వర్గం 139వ మేడేను ఘణంగా జరుపుకోవాలని టియుసిఐ జిల్లా అడ్డూరి రాజు పిలుపునిచ్చారు. సోమవారం నర్సంపేట మేడే డోగపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టియుసిఐ జిల్లా కార్యదర్శి అడ్డూరి రాజు పాల్గొని మాట్లాడుతూ 139వ మేడే కార్మికులు కొట్లాడి సాధించుకున్న అనేక కార్మిక చట్టాలను రద్దు చేస్తూ, పనిగంటలను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా 12 గంటలుగా మార్చుటకు లేబర్ కోడ్‌లను ముందుకు తెచ్చిందని విమర్శించారు. నేడు దేశంలో అసంఘటితంగా కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారికి కనీసం పని భద్రత, ఎలాంటి సౌకర్యాలు లేవని, తెల్లవారుజామున లేసి నగరాన్ని రాష్ట్రాన్ని పరి శుభ్రంగా చేస్తున్నటువంటి శానిటేషన్ వర్కర్స్ పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ నాయకులు గుండపల్లి రాజేందర్, టియుసీఐ నర్సంపేట డివిజన్ కమిటీ సభ్యుడు ఏం.అజయ్, విజేందర్, బాదావత్ రవి, బానోతు జవహర్లాల్, నర్సంపేట డివిజన్ కమిటి నాయకుడు బాదావత్ రవీందర్, ఎండి. కలీల్, దారా లింగన్న తదితరులు పాల్గొన్నారు.




# కార్మికులు మే డే ను ఘనంగా నిర్వహించాలి

భూపాలపల్లి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

సింగరేణిలో అన్ని మైన్స్, డిపార్ట్మెంట్ లలో కార్మికులు మే డే వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ మోటపలుకుల రమేష్ పిలుపునిచ్చారు. భూపాలపల్లి ఏరియాలోని కేటీకే వన్ ఇంక్లైన్లో ఏఐటీయుసి బ్రాంచ్ సెక్రటరీ మోట పలుకుల రమేష్ ఆధ్వర్యంలో మేడే పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. భూపాలపల్లి ఏరియాలో అన్ని గనులు, డిపార్ట్మెంట్లలో మేడే వేడుకలను ఘనంగా జరుపుకోవాలని కోరారు. అనంతరం కార్మికులతో కలిసి గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జి శ్రీనివాస్, పిట్ సెక్రటరీ సదయ్య, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ నరేష్, ఫిట్ కమిటీ సభ్యులు



పాల్గొన్నారు. కేటీకే ఓసీ3 అండర్ గ్రౌండ్ మైన్ లో ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ ఎల్.శంకర్ అధ్యక్షతన ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎం. విజేందర్ చేతులమీదుగా ఏఐటీయుసి మేడే వాల్ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ కే.శ్రీనివాస్,షిఫ్ట్ ఇన్చార్జీలు,పిట్ కమిటీ సభ్యులు, క్యాంటీన్ కమిటీ సభ్యులు, మైన్స్ కమిటీ సభ్యులు, సేఫ్టీ కమిటీ సభ్యులు,కార్యకర్తలు కార్మికులు పాల్గొన్నారు. భూపాలపల్లి ఏరియా హాస్పిటల్ లో ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ నల్ల రమేష్ అధ్యక్షతన కాంట్రాక్ట్ కార్మికుల ఇన్చార్జ్ నూకల చంద్రమౌళి, తాళ్ల పోషం లు ఏఐటీయుసి మేడే వాల్ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పిట్ సెక్రటరీలు నల్లవేణి సతీష్, గుండేటి, రవికుమార్, పిట్ కమిటీ సభ్యులు రాజ్ కుమార్, డి శ్రీనివాస్, అరుణ్, శ్రీనివాస్, రమేష్ కృష్ణవేణి, పిట్ కమిటీ అడ్వైజర్ నూనె రమేష్, గుడి కమిటీ సభ్యులు ధనుంజయ్ , సాగర్ , కార్యకర్తలు హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉగ్రవాద దాడికి నిరసనగా శాంతి ర్యాలీ

భూపాలపల్లి, ఏప్రిల్28, ప్రభాతవార్త

భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ అసోసియేషన్ భూపాలపల్లి ఆధ్వర్యంలో జమ్ముకాశ్మీర్లో జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ శాంతి ర్యాలీ నిర్వహించారు. భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద శాంతి ర్యాలీ నిర్వహించి ఉగ్రదాడిలో మరణించిన వారికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్రవన్‌కుమార్, సీనియర్ లీడర్ సంజీవరావు, సింగరేణి స్కౌట్స్ అండ్ గైడ్స్ లీడర్స్ శ్రీనివాసరావు, స్వామి, తిరుపతి, రేణుక, సూర్య తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు కాంప్లెక్స్‌లో చలివేంద్రం ప్రారంభం

భూపాలపల్లి, ఏప్రిల్28, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కోర్టు కాంప్లెక్స్ లో సోమవారం చలివేంద్రంను బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలబోజు శ్రీనివాసచారి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవి కాలంను దృష్టిలో ఉంచుకొని కక్షిదారుల అవసరాల రీత్యా మంచినీటిని అందించటం కోసం చలివేంద్రంను ఏర్పాటు చేసినందున సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ వి శ్రావన్‌కుమార్, ట్రెజరర్ మంగళంపల్లి రాజ్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎన్ ప్రశాంత్, న్యాయవాదులు కిరణ్, అశోక్‌రెడ్డి, మోహినొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి విద్య కోర్సుల కోసం ఉచిత శిక్షణ

భూపాలపల్లి, ఏప్రిల్28, ప్రభాతవార్త

జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకులకు వృత్తి విద్య కోసం ఉచిత శిక్షణ కార్యక్రమంను నిర్వహించటం జరుగుతుందని భూపాలపల్లి ఏరియా సింగరేణి అధికార ప్రతినిధి కావూరి మారుతి సోమవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. డ్రైవాల్ అండ్ ఫాల్ సీలింగ్ టెక్నిషియన్, వెల్డింగ్ అండ్ ఫ్యాబ్రికేషన్ టెక్నిషియన్, ఆటోమొబైల్ అండ్ టూ వీలర్ టెక్నిషియన్, ఎక్స్‌కవేటర్ ఆపరేటర్, ఫుడ్ అండ్ బేవరేజెస్ అసిస్టెంట్, గెస్ట్ అసోసియేట్ హోం మేనేజ్మెంట్, ఆఫ్రుసర్ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్, ఫీల్డ్ టెక్నిషియన్ ఎయిర్ కండీషన్ టెక్నిషియన్, ఎలక్ట్రీకల్ హౌజ్ వైరింగ్ కోర్సులలో మూడు మాసాల పాటు ఉచితంగా శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. ఉచితంగా భోజన, వసతి సౌకర్యం కల్పించిన అనంతరం గుర్తింపు సర్టిఫికెట్ అందజేయటం జరుగుతుందన్నారు. ఆసక్తి కలిగిన వారు భూపాలపల్లి ఎంవిటీసీలో సంప్రదించాలని కోరారు.

## రామదాసు మరణం పార్టీకి తీరని లోటు

చిట్యాల, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :

మండలంలోని అందుకు తండా కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బోయిని దేవదాస్ ఆరోగ్యంతో మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, యూత్ మండలాధ్యక్షుడు అల్లకొండ కుమార్ లు పరామర్శించి ఓదార్చారు. దేవదాస్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని అన్నారు. మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## మావోయిస్టులు కూడా ఈ దేశం బిడ్డలే

**చంపేస్తే సమస్య పరిష్కారం కాదు**

**నక్సల్స్ తో కేంద్ర ప్రభుత్వం**

**శాంతి చర్చలు నిర్వహించాలి**

**ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు దుగ్యాల స్వామి**

రేగొండ ఏప్రిల్ 28 ప్రభాతవార్త :



మావోయిస్టులు కూడా ఈ దేశం బిడ్డలేనని కర్రెగుట్టలపై చేపట్టిన ఆపరేషన్ కగార్ ను ఆపాలని భూపాలపల్లి జిల్లా ఎరుకల సంఘం అధ్యక్షులు దుగ్యాల స్వామి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు దుగ్యాల స్వామి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ దేశంలో ప్రతి ఒక్క వ్యక్తికి జీవించే హక్కు ఉందని, మావోయిస్టుల చర్చలకు సిద్ధం కాకుండా కాల్చి చంపడం ముమ్మాటికి కేంద్ర ప్రభుత్వం చేసే హత్య నేనని అన్నారు. ఇప్పటికే 250 మంది మావోయిస్టులను చంపారని ఆవేదన వ్యక్తులు చేశారు. ఇప్పటికైనా మావోయిస్టులపై కాల్పులు విరమించాలని అన్నారు. మావోయిస్టులతో చర్చలు జరిపి వాళ్ల డిమాండ్లను కూడా వినాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని అన్నారు. చట్టబద్ధమైన పాలన చేయాలని, రాజ్యాంగ విలువలను కాపాడాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. ప్రజాధనాన్ని వృధా చేయడం తప్ప ఈ ఎన్కౌంటర్ల వలన ప్రభుత్వం సాధించేది ఏం లేదని అన్నారు. మావోయిస్టులను చంపడం అంటే ఆదివాసులను హత్య చేయడమేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే కాల్పులను విరమింపజేసి మావోయిస్టులతో ప్రభుత్వం శాంతి చర్చలు జరపాలని స్వామి డిమాండ్ చేశారు.

## అంతర్జాతీయ సహకార సంవత్సరంపై అవగాహన

మహాముత్తారం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త



మహాముత్తారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ సహకార సంవత్సరం-2025ను పురస్కరించుకొని సోమవారం మహాముత్తారం మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు జిల్లా సహకార సీనియర్ ఇన్స్పెక్టర్ రిలీఫ్ రెడ్డి, సొసైటి సిఈఓ. మార్క శ్రీధర్ గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్లు చిన్న రాజయ్య, సుజాత, సమ్మక్క, సంఘ సభ్యులు, రైతులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భూమాత రైతు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా దశరథం

భూపాలపల్లి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త



భూమాత రైతు సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షునిగా భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఖాసింపల్లికి చెందిన మేకల దశరథంను ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొజ్జ సమ్మయ్య యాదవ్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు సోమవారం మేకల దశరథంకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా భూమాత రైతు సంక్షేమ సంఘం జిల్లా నూతన అధ్యక్షుడు మేకల దశరథం మాట్లాడుతూ జయశంకర్ జిల్లాలో రైతు సంక్షేమ సంఘం అధ్యక్షుడుగా నన్ను నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు బొజ్జ సమ్మయ్య యాదవ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా జిల్లాలో రైతుల సంక్షేమం కోసం ఎల్లవేళలా తన వంతు కృషి చేస్తానన్నారు. రాబోయే రోజుల్లో జిల్లాలోని అన్ని గ్రామాలు, మండల కమిటీలను ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## పదవి విరమణ అధికారికి సన్మానం

భూపాలపల్లి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త



ఈ నెల పదవీ విరమణ పొందుతున్న జనరల్ మేనేజర్ ఆర్ జి రీజియన్ జి ఎం సేఫ్టీ గుప్తా ను ఏరియా అధికారులు ఘనంగా సన్మానించడం జరిగిందని ఏరియా అధికార ప్రతినిధి కావూరి మారుతి తెలియజేశారు. జిఎం ఆఫీసు కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ వెంకట రామ రెడ్డి పాల్గొని పదవీ విరమణ పొందుతున్న గుప్తను ఘనంగా సన్మానించారు. వారు సంస్థకు చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత కె హెచ్ ఎన్ గుప్త మాట్లాడుతూ భూపాలపల్లి ఏరియా లో ఘనంగా సన్మానం చేసినందుకు ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తిని సాధించాలని ఆయన కోరారు . ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎస్ ఓ టు జి ఎం పోషమల్లు, ఓసి త్రీ పిఓ బిక్షమయ్య, ఏజెంట్ 1 గ్రూప్ వెంకటరమణ, ఏటీఎం జోతి, ఇంచార్జి ఏరియా ఇంజనీర్ అరుణ్ ప్రసాద్, ఏరియా రక్షణ అధికారి జి యల్ ప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారని ఏరియా అధికార ప్రతినిధి కావూరి మారుతి తెలియజేశారు.

## స్నేహితుల కుటుంబాలకి ఆర్థిక సహాయం

చిట్యాల, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:



మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన జిల్లెల కుమార్, ఎండి ముస్సీర్ లు ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందారు. మృతుల కుటుంబ సభ్యులను ఆదుకునేందుకు 1996 !!97 బ్యాచ్ చెందిన పూర్వ విద్యార్థులు తమ సహచరుల కుటుంబ సభ్యులను ఆదుకునేందుకు ఉపక్రమించారు. ఈ మేరకు సోమవారం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వేరువేరుగా రూ 40 వేలచొప్పున ఆర్థిక సహాయాన్ని అందించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. భవిష్యత్తులో మృతుల కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పూర్వ విద్యార్థులు బాల వేణి శ్రీనివాస్, లాండె శివాజీ, సమ్మయ్య, సతీష్, వేణు, శ్రీధర్, శ్రీనివాస్, రాజు, రవి, తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త

# ప్రజావాణి ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**-జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పో**

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త: ప్రజావాణిలో వచ్చే ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పో అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువవికాసంలో దివ్యాంగులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి 5శాతం రిజర్వేషన్ కల్పించాలని, ఉపాధిహామి కింద 150రోజులు పనికల్పించాలని, ప్రతి దివ్యాంగునికి యుడిఐడి కార్డు అందజేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేధిక అధ్యక్షులు బాలకృష్ణ ఆధ్వర్యంలో



వినతిపత్రం అందజేశారు. నెల్లికుదురు మండలం నర్సింహులగూడెం ఏఎన్ఎంను డిప్యూటేషన్‌పై ఇతర గ్రామానికి పంపించారని ఏఎన్ఎంను తమ గ్రామంలోనే కొనసాగేలా చూడాలని కోరారు. రెవెన్యూలో 37, మున్సిపల్ 6, డిఆర్‌డిఓ 6, హౌసింగ్ డిపార్ట్‌మెంట్ 8, మొత్తంగా 78ధరఖాస్తులు రాగా పరిష్కారం కోసం ఆయా శాఖల అధికారులకు అందజేశారు. ఈ ప్రజావాణిలో ఆర్డీవో కృష్ణవేణి, సిపిఓ సుబ్బారావు, డిసిఓ వెంకటేశ్వర్లు, డిహెచ్ఎస్ఓ మరియన్న, బిసి వెల్ఫేర్ నర్సింహస్వామి, శ్రీనివాసరావు, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, శ్రీమన్నారాయణ, దేశిరాం, ఎంప్లాయిమెంట్ రజిత, హౌసింగ్ అధికారి రాజయ్య, ఎల్.డి.యం సత్యనారాయణ మూర్తి, పెన్షన్ విభాగం శంకర్, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో తెలంగాణ ఉద్యమకారుడు మృతి

**-పలువురు పార్టీ నేతల సంతాపం**



బయ్యారం,ఏప్రిల్28,ప్రభాతవార్త: తెలంగాణ ఉద్యమ సమయంలో తమ సమయాన్ని వెచ్చించి ఉద్యమంలో ముందు నడిచి అందరికి స్ఫూర్తిదాయకంగా నిలిచిన మండల తెలంగాణ ఉద్యమకారుడు రెంటాల బుచ్చిరెడ్డి(72)అనారోగ్యంతో ఆదివారం రాత్రి మృతిచెందాడు. గతంలో సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసి పార్టీ లీడర్‌గా, కార్యకర్తగా అనేక సంవత్సరాలు సేవలందించి పేద ప్రజల్లో మంచి గుర్తింపు పొంది 2001లో కేసిఆర్ మలిదశ ఉద్యమ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రసమితి పార్టీలో చేరి చేపూరి రవి, రూపురెడ్డి రవీందర్‌రెడ్డిల నాయకత్వంలో పనిచేశారు. ఉద్యమ సమయంలో అనేక కేసులు ఉన్నట్లు పలువురు ఉద్యమనేతలు తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వ సహాయం అందించాలని తుదిశ్వాస విడిచే వరకు ఉద్యమకారుల పట్ల ప్రేమాభిమానాలు చూపుతూ పలువురి మన్ననలు పొందారు. బుచ్చిరెడ్డి మృతితో తెలంగాణ ఉద్యమ నేతలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పార్థివదేహానికి నివాళులు అర్పించి సంతాపాన్ని తెలిపారు.

## బయ్యారంలో మిషన్ భగీరథ నీరు రాక ప్రజల ఇక్కట్లు

**-గత రక్షిత మంచినీటి వ్యవస్థలో బావులు ఉన్నా నిరుపయోగం..?**



బయ్యారం,ఏప్రిల్28,ప్రభాతవార్త: బయ్యారం మండల కేంద్రంలో మండు వేసవిలో భూగర్భజలాలు అడుగంటి మిషన్ భగీరథ మంచినీరు రాక స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందు లు పడుతున్నట్లు పలువురు ప్రజలు ఆరోపిస్తున్నారు. కొంతమంది మంచినీటి కోసం మినరల్ వాటర్‌ప్లాంట్ వద్దకు వెళ్లి మంచినీటిని కొనుగోలు చేస్తూ కాలం వెళ్లదీస్తున్నారు. మరికొంతమంది పేదలు జాఫరాబాద్ లోని బోరింగ్ పంపు వద్ద నీటిని తెచ్చుకుంటున్నారు. మరికొంతమంది మిషన్ భగీరథ నీటిపైనే ఆధారపడి ఉండడం వల్ల నీటి కొరత తీవ్రంగా ఉండడంతో బయ్యారం గ్రామపంచాయతీ కార్యదర్శి ట్యాంకర్లతో నీటిని సరఫరా చేస్తున్నారు. పంచాయతీ పరిధిలో గతంలో రక్షిత మంచినీటి బావులు జాఫ్రాబాద్ సమీపంలో లక్షలు వెచ్చించి విద్యుత్ మోటాతరు, పైప్‌లైన్ నిర్మాణాలు చేపట్టి ప్రతి వీదికి పైప్‌లైన్ ఉన్నా నీటి సప్లై కరువైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిషన్‌భగీరథలో సాంకేతిక లోపం ఉన్న సమయంలో రక్షిత మంచినీటి బావుల నుండి నీటిని విడుదల చేస్తే స్థానికులకు నీటికొరత ఉండేది కాదని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందంచి మిషన్ భగీరథ పైప్‌లైన్ సాంకేతిక లోపంను సరిచేసి మంచినీటిని విడుదల చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఇట్టి విషయంపై మిషన్ భగీరథ ఏఈని వివరణ కోరగా గత పది రోజులుగా మిషన్ భగీరథ పైప్‌లైన్‌లో సాంకేతిక లోపం ఉందని ఇల్లందు ప్రాంతంలో దాన్ని గుర్తించామని రెండు,మూడు రోజుల్లో పునరుద్దరణ పనులు చేపట్టి యదావిదిగా మంచినీటిని విడుదల చేస్తామని తెలిపారు.

## బిఆర్ఎస్ జెండాలు తొలగించడం పిరికిపంద చర్య

**-బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు గణేష్**

బయ్యారం,ఏప్రిల్28,ప్రభాతవార్త:



బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మండలంలో పార్టీ జెండాలను, తొరణాలను ఏర్పాటు చేసుకున్నారు. కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు బయ్యారం గ్రామపంచాయతీ పరిధిలోని గాంధీసెంటర్‌లో కొంతమంది గ్రామపంచాయతీ సిబ్బంది వాటిని తీసివేయడంతో మండలపార్టీ అధ్యక్షుడు తాతా గణేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ నాయకులతో కలసి మాట్లాడుతూ రజతోత్సవ సభ జరుగుతున్న సందర్భంలో కొంతమంది వ్యక్తులు తమ పార్టీ జెండాలను కావాలని తీసివేశారని ఇలాంటి పద్ధతి ఎక్కడా చూడలేదన్నారు. గతంలో బిఆర్ఎస్ పార్టీలో అధికారం అనుభవించిన వారే వెనక ఉండి పార్టీ మారి పార్టీకి వస్తున్న ఆధరణను చూసి తట్టుకోలేక ఇలాంటి చర్యలకు పాల్పడ్డారన్నారు. పార్టీ జెండాలను తొలగించిన వారిని గుర్తించి వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయదుందుబి మొగించి ప్రజల్లో ఆధరాభిమానాలు చురగొంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటి వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, నాయకులు ఎర్రసంగి పాపయ్య, భూక్య శ్రీను, నీలారపు సంపత్, కీర్తి ఉదయ్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంధిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి



గార్ల, ఏప్రిల్28 ప్రభాతవార్త: ఇండ్లు లేని అర్హులైన నిరు పేదలందరికి ఇంధిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలనే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిష్టా త్మకంగా ప్రవేశపెట్టిన ఇంధిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని మాజి ఎంపిపి మాళోత్ వెంకట్‌లాల్ సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. మండల ంలో 20గ్రామపంచాయితీలలో అర్హులైన లబ్దిదారుల ఎంపిక వివరాలను తెలపాలని, అందరికి తెలిసేలా నోటీస్‌బోర్డులో పెట్టాలని, లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని, మండల అభివృద్ధి అధికారిని కోరినట్లు ఆయన పెర్కొన్నారు. ఈవిషయమై జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అర్హుల లబ్దిదారుల ఎంపిక గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఆమే తెలిపినట్లు ఆయన ఆరోపించారు. ఇంధిరమ్మ ఇండ్ల మంజూరు అర్హులైన వారినే ఎంపిక చేయాలని ఆయన కోరారు.

## ప్రపంచ తెలుగు సాహితి సంబరాల గోడపత్రిక ఆవిష్కరణ

మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్28,ప్రభాతవార్త:



అంతర్జాతీయ సాహితి సాంస్కృతిక సంస్థ శ్రీశ్రీ కళావేధిక ఆధ్వర్యంలో మే నెల 10,11వ తేదీల్లో ఏలూరులో నిర్వహించనున్న శ్రీశ్రీ కళావేదిక సాహితి పట్టాబిషేక మహోత్సవాల గోడపత్రికను సోమవారం కలెక్టరేట్‌లోని విద్యాశాఖ కార్యాలయంలో డిఈవో రవీందర్‌రెడ్డి, జిల్లా పౌర సంబందాల అధికారి పసునూరి రాజేంద్రప్రసాద్, బిసి వెల్ఫేర్ అధికారి నర్సింహస్వామి, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటి మెంబర్ పరికిపండ్ల అశోక్‌లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీకళావేధిక రాష్ట్ర కార్యదర్శి, జిల్లా కళావేధిక గుర్రపు సత్యనారాయణలు పాల్గొన్నారు.

## ప్రపంచ తెలుగు మహాసభల్లో సంకెపల్లి దంపతులకు ఆహ్వానం

మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్28,ప్రభాతవార్త: మహబూబాబాద్‌కు చెందిన ప్రముఖ కవి, రచయిత సామాజిక సేవా సంస్థ అధ్యక్షుడు సంకెపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఉత్తమ ఉపాద్యాయ అవార్డు గ్రహీత, జీవనవీణ రచయిత్రి అమ్మదీవెన చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సంకెపల్లి కిర్తనరెడ్డి దంపతులకు మే నెల 10,11వ తేదీల్లో ఏలూరులో జరిగే ప్రపంచ తెలుగు మహాసభల్లో పాల్గొనటకు ఆహ్వానం అందినట్లు వారు తెలిపారు. వీరు అక్కడ కవితా గానం చేసి సదస్సులో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా స్థానిక కవులు, రచయితలు, విద్యావేత్తలు వారిని అభినందించారు.

## పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ప్రమాధ సూచిక బోర్డుల ఏర్పాటు

**-డిఎస్పి తిరుపతి**

బయ్యారం,ఏప్రిల్28,ప్రభాతవార్త: బయ్యారం మండలంలోని ఇల్లందు-మహబూబాబాద్ ప్రధాన రహదారులపై నామలపాడు, ధర్మాపురం పరిసర ప్రాంతాల్లో మూలమలుపుల వద్ద అనేక ప్రమాదాలు జరిగి కొంతమంది మృత్యువాత పడ్డారని దీనిపై అవగాహన కోసం రహదారుల మూలమలుపుల వెంట తదితర పరిసర ప్రాంతాల్లో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో బయ్యారం ఎస్సై కె.తిరుపతి సూచిక బోర్డు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మహబూబాబాద్ డిఎస్పి తిరుపతిరావు, గార్ల-బయ్యారం సిఐ రవికుమార్‌లు మట్లాడుతూ మూలమలుపుల వద్ద ప్రయాణికులు నెమ్మదిగా వెళ్లి గమ్యస్థానాలకు చేరుకోవాలనే ఉద్దేశ్యంతో సూచిక బోర్డులను వాహనదారులు గమనించే విధంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాష, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# రజితోత్సవ సభ విజయవంతం పట్ల హర్షం

నెల్లికుదురు,ఏప్రిల్ 28, ప్రభాతవార్త

బిఆర్ఎస్ పార్టీ 25సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వరంగల్ ఎల్కతుర్తిలో నిర్వహించిన భారీ రజితోత్సవ సభ విజయవంతం కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు బిఆర్ఎస్ జిల్లా నాయకులు,మునిగలమాజీ సర్పంచ్ నల్లాని నవీన్‌రావు తెలిపారు.సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ..బిఆర్ఎస్ రజితోత్సవ సభకు కనివిని ఎరుగని రీతిలో ప్రజలు పాల్గొని కేసిఆర్‌కు సభను విజయవంతం చేయడంతో పార్టీలో పూర్వ వైభవాన్ని ఇచ్చిందని,రాబోవు ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా ఏమిటో ప్రజలే చూపిస్తారన్నారు.అదే విధంగా మా నెల్లికుదురు మండలం నుండి జిల్లాలోనే అధిక



సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు,పార్టీ సానుభూతి పరులు,మేదావులు రజితోత్సవ సభకు తరలివెళ్ళి సభ విజయవంతంలో పాల్గొన్న మండలంలోని ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు.

## న్యాయం చేయాలని వృద్ధురాలి ఆందోళన

తొర్రూరు,ఏప్రిల్ 28,ప్రభాతవార్త



కుమారుడు యోగక్షేమాలు చూడకుండా భూమి అమ్ముకొని ఇబ్బందులకు గురి చేస్తున్నాడని,తనకు న్యాయం చేయాలని వృద్ధురాలు యెల్ది సుశీల ఆవేదన వ్యక్తం చేశారు.కుమారుడు యోగక్షేమాలు చూడకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడంటూ సోమవారం డివిజన్ కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట వృద్ధురాలు ఆందోళన చేపట్టారు.అనంతరం ఆర్డీవోకు వినతి పత్రం సమర్పించారు.వివరాల్లోకి వెళితే మరిపెడ మండలం రాంపురం గ్రామానికి చెందిన యెల్ది రంగయ్య,సుశీల దంపతులకు ఇద్దరు కుమారులు,కుమార్తె సంతానం ముగ్గురి వివాహలయ్యాయి.తమ కష్టంతో రెక్కలు ముక్కలు చేసుకుని కాపాడిన 18 ఎకరాల భూమిని ఇద్దరు కుమారులకు సమానంగా పంచారు.ఏడేళ్ల క్రితం సుశీల భర్త రంగయ్య మృతి చెందాడు.తన వాటాకు వచ్చిన భూమితో పాటు మరో రెండున్నర ఎకరాలు ప్రభుత్వ ఉద్యోగి అయిన చిన్న కుమారుడు రమేష్ అక్రమంగా పట్టా చేయించుకున్నాడు.ఇదేమని ప్రశ్నించిన తల్లిని,సోదరుడు వెంకన్నను బెదిరించాడు.అప్పటినుండి తల్లి యోగక్షేమాలు చూసుకోవడం మానేశాడు.కాగా ఇటీవల సదరు రెండున్నర ఎకరాలను ఓ వ్యక్తికి విక్రయించాడు.దీనిపై తల్లి కలెక్టర్‌ను,సీసీఎల్ఏ ను ఆశ్రయించింది తల్లికి అన్నం పెట్టకుండా యోగక్షేమాలు చూడకుండా చిన్న కుమారుడు ఇబ్బందులు పెడుతున్నాడు.ఈ క్రమంలో వృద్ధురాలు స్థానిక ఆర్డీఓ ను కలిసి తాను అక్రమంగా పట్టా చేయించుకున్న భూమిని రద్దు చేయాలని కోరింది.న్యాయం జరిగేలా చూస్తానని ఆర్డీఓ వృద్ధురాలికి హామినిచ్చాడు.వృద్ధురాలు సుశీల మాట్లాడుతూ చిన్న కుమారుడు అక్రమంగా పట్టా చేసుకున్న భూమిని రద్దు చేయాలని,తన ఆరోగ్యం,యోగక్షేమాల దృష్ట్యా అక్రమంగా పట్టా చేయించుకున్న భూమి తన పేరిట ఎక్కించాలని కోరారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు

తొర్రూరు,ఏప్రిల్ 28,ప్రభాతవార్త

జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులకు సూచించారు.సోమవారం మండలంలోని వెలికట్ట గ్రామంలో పిఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి ప్యాడి క్లినర్ మాయిశ్చర్ ధాన్యానికి సంబందించిన రిజిస్టర్‌లను పరిశీలించారు.వేసవి కాలం నేపథ్యంలో రైతులకు కావల్సిన మౌళిక వసతులను ఏర్పాటు చేయాలని కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే లారీలల్లో మిల్లులకు తరలించాలని ధాన్యానికి సంబందించిన రైతు యొక్క వివరాలను ఆన్‌లైన్లో నమోదు చేసి డబ్బులు త్వరగా రైతుల ఖాతాలలో జమ అయ్యే విధంగా సంబందిత కేంద్రాల నిర్వహకులు చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రభుత్వం సూచించిన వివరాల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని ఏప్పుడు ఎలా తీసుకురావలో సంబంధిత వ్యవసాయ గ్రామస్థాయి అధికారులు రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు.కొనుగోలు కేంద్రాలలో రైతులకు సరిపడా గన్ని సంచులు,టార్పాలిన్లు సిద్దంగా ఉంచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరబ్రహ్మాచారి,ఆర్డీవో గణేష్,పిఏసిఎస్ ఛైర్మన్ కాకిరాల హరిప్రసాద్,ఏడి ఎస్ఎల్ఆర్ నరసింహమూర్తి,తహసిల్దార్లు శ్రీనివాస్, మహేందర్, ఎంపిడివోలు వేణుమాధవ్,పూర్ణచందర్ రెడ్డి,ఏడిఏ విజయచంద్ర, సంబందిత అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## తాత అమ్మకు గుర్తుగా మనవలు సిమెంట్ బిల్లలు బహుకరణ

ఇనుగుర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 28



మండల కేంద్రంలోని పశువైద్యశాలతో పాటు వివిధ కూడలులలో దాదాపు 20 వేల రూపాయలతో కీర్తిశేషులు ఒర్సు రాములు ఎల్లమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి మనవలు ఒర్సు సంపత్ అండ్ బ్రదర్స్ సిమెంటు బల్లలు బహుకరణ చేసి పెద్దలపట్ల వారికున్న ప్రేమను చాటుకున్నారు పశు వైద్యాధికారి రవీందర్, వేముల శ్రీనివాస్, ఒర్సు సంపత్, వీరన్న, సురేష్, శివరాత్రి ఇద్దయ్య తదితరులు పాల్గొన్నారు

## ఎల్ఐసి లో ఉత్తమ సేవకు మండల వాసికి సన్మానం

ఇనుగుర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 28



మహబూబాబాద్ జిల్లాలో ఎల్ఐసి బ్రాంచి లో పాలసీలు బీమాలు అత్యధికంగా చేర్పించి ఉత్తమ సేవలు నిర్వహించినందుకు గాను మండలంలోని చీన్యా తండా కు చెందిన జాటోత్ హరిచంద్ నాయక్ ను బ్రాంచ్ మేనేజర్ భాను, అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ సోమవారం జిల్లా కార్యాలయంలో మెడల్ సమర్పించి శాలువాతో ఘనంగా సన్మానించారు

## భూభారతి అవగాహన సదస్సును విజయవంతం చేయండి

### తొర్రూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్: బట్టు నాయక్

దంతాలపల్లి ఏప్రిల్ 28 ప్రభాతవార్త

స్థానిక మండల కేంద్రంలో సాయి బాలాజీ గార్డెన్ లో మంగళవారం నిర్వహించే భూభారతి అవగాహన సదస్సు ను మండల ప్రజలు, స్వయం సహాయక సంఘ సభ్యులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వివిధ రకాల పథకాలలో భూభారతి పథకం ఒకటని ఇలాంటి పథకాలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టడం గొప్ప విశేషం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రెవెన్యూ శాఖ మాత్యులు గౌరవ పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాకతో డోర్నకల్ నియోజకవర్గం మరింత అభివృద్ధికి సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నాటి బాలాజీ, కొమ్మినేని సతీష్, తొండ చిన్న రాములు, నెమ్మది యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## మేచరాజుపల్లిలో జై బాపు,జై బీం,జై సంవిదాన్

నెల్లికుదురు,ఏప్రిల్ 28, ప్రభాతవార్త




మండలంలోని మేచరాజుపల్లిలో సోమవారం ఏఐసిసి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమంలో బాగంగా జై బాపు,జై బీం,జై సంవిదాన్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్‌గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదెళ్ళ యాదవరెడ్డి,సీనియర్ నాయకులు సత్యపాల్ రెడ్డి,మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు,జిల్లా నాయకులు కాసం లక్ష్మారెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్,తూళ్ళ వినయ్, మేచరాజుపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు దేవేందర్‌రావు,వీరన్న,వెంకన్న,ఆకుతోట సంతోష్,జంగవంశీ తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టులపై సైనికుల దాడులు ఆపాలి : సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ

నెల్లికుదురు,ఏప్రిల్ 28, ప్రభాతవార్త



కర్రగుట్ట ప్రాంతంలో కొనసాగుతున్న ఆదివాసి,మావోయిస్టులపై సైనికుల దాడులు ఆపాలని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ పిలుపులో బాగంగా సోమవారం మండలంలోని బంజర గ్రామంలో నిరసన తెలిపినట్లు తొర్రూరు డివిజన్ నాయకులు కామ్రెడ్ ఇరుగు అనీల్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ...మావోయిస్టులతో కేంద్రప్రభుత్వం శాంతి చర్చలు జరుపాలన్నారు.ప్రధానంగా చత్తీష్‌ఘడ్,ఒరిస్సా కేంద్రంగా ఉన్న దండకారుణ్యంలో ఉన్న సహజ వనరులను కార్పోరేట్‌లకు అప్పజెప్పడమే లక్ష్యంగా,అడవుల్లో జీవిస్తున్న ఆదివాసులకు,అడవికి రక్షణగా ఉన్న మావోయిస్టులను లక్ష్యంగా చేసుకుని ఆపరేషన్ కాగర్ పేరుతో చంపివేస్తున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో న్యూమోక్రసీ నాయకులు యాకలక్ష్మి,హరిత,స్టాలిన్,నంద కిషోర్,లెనిన్,అజయ్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్రభారతిలో నాట్య ప్రదర్శన

చిన్నగూడూరు,ఏప్రిల్28,ప్రభాతవార్త




చిన్నగూడూరుకు చెందిన గాడిపెల్లి రష్మిక రాష్ట్ర రాజదాని హైద్రాబాద్‌లోని రవీంద్ర భారతిలో ప్రదర్శించిన భరతనాట్యం వలువురిని ఆకట్టుకుంది. రవీంద్రభారతిలోని నాట్య గురు గౌతమి శిష్యులు గౌతమి నృత్యాలయం తరుపున మధు రసానుభూత మార్గం విభాగంలో భరతనాట్యం ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ కేంద్రమంత్రి శ్వేణుగోపాలచారి గౌతమి నృత్యాలయ్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. గాడిపెల్లి రష్మిక నృత్య ప్రదర్శనపై చిన్నగూడూరు వాసులు ప్రశంసలు కురిపిస్తూ అభినందనలు తెలిపారు.

# అమరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు

*గూడూరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త*

పార్టీలో పని చేస్తూ అమరులైన వారి పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న, సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్‌లు అన్నారు. పార్టీ ఆధ్వర్యంలో




ఈనెల 24 నుండి నిర్వహిస్తున్న అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా సోమవారం గూడూరులో కూడా ఈ కార్యక్రమం నిర్వహించారు. మండలంలో ఎంసిపిఐ పార్టీలో పని చేస్తూ అమరులైన పెసరి సంజీవ, జోగా చంద్రయ్య, జోగ రంగమ్మ, జల్లి వెంకన్న, ఎస్కె యాకుబ్‌జానీ, కిషన్‌నాయక్‌ల చిత్రపటాలకు ఈ సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమరుల స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేసిన నాడే వారికి నిజమైన నివాళులు అర్పించినట్లవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బండెల వీరస్వామి, కటకం బుచ్చిరామయ్య, రమేష్, సత్యం, కిషన్ పాల్గొన్నారు.

# ధరఖాస్తుదారులకు పెన్షన్లు ఇవ్వాలి

*గూడూరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త*

చేయూత పథకం కింద వివిధ రకాల పెన్షన్ల కోసం ధరఖాస్తులు చేసుకున్న వారందరికీ ప్రభుత్వం వెంటనే పెన్షన్లు మంజూరు చేయాలని




విహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి రుద్ర తిరుపతి విజ్ఞప్తి చేసారు. మండలంలోని అయోధ్యాపురం గ్రామంలో సోమవారం నిర్వహించిన సమా వేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో దివ్యాంగులకు ఎలాంటి న్యాయం జరగలేదన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రజాపాలనలో పాలకులు తమకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. చేయూత ద్వారా వృద్దులు, వికలాం గులు, వితంతువులు ఎంతో మంది పెన్షన్ల కొరకు ధరఖాస్తులు చేసుకొని ఎదురు చూస్తున్నారని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ మొత్తాన్ని పెంచడంతో పాటు కొత్తవారికి పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొద్దుల భిక్షపతి, బొల్లం లక్ష్మణ్ పాల్గొన్నారు.

# రుణమాఫీ లబ్దిదారుల జాబితాల ప్రదర్శన

*గూడూరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త*

ప్రభుత్వ రుణమాఫీ పథకం ద్వారా లబ్దిపొందిన రైతుల వివరాలతో కూడిన జాబితాలను ప్రదర్శించే ప్రక్రియను ప్రభుత్వం చేపట్టింది. ఈమేరకు ఆయా గ్రామాల లబ్దిదారుల వివరాలను పొందుపరచిన ప్లెక్సీలను గ్రామపంచాయతి కార్యాలయాల్లో ఏర్పాటు చేస్తున్నారు. వ్యవసాయశాఖ అధికారుల ఆధ్వర్యంలో ఈ జాబితాల ఏర్పాటు ప్రక్రియ కొనసాగుతున్నది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గత సంవత్సరం రూ.2 లక్షల రైతు రుణమాఫీని మూడు దశల్లో అమలు చేసిన విషయం తెలిసిందే. ఈ ప్రక్రియపై వస్తున్న పలు ఆరోపణలు, విమర్శల నేపథ్యంలో రుణమాఫీ అమలుకు సంబంధించి సదరు వివరాలను పారదర్శకంగా ఉంచేందుకు తాజాగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈమేరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ప్రక్రియలో భాగంగా మండలంలోని 39 గ్రామపంచాయతీల్లో కూడా రుణమాఫీ లబ్దిదారుల జాబితాలను ఏర్పాటు చేస్తున్నారు. మండలంలో మొత్తం 4334 మంది రైతులకు మూడు దశల్లో రుణమాఫీ అమలైందని గూడూరు మండల వ్యవసాయాధికారి అబ్దుల్‌మాలిక్ తెలిపారు.



# ఇంటర్ ప్రవేశాలకు ధరఖాస్తులు చేసుకోండి

*గూడూరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త*

మహాత్మ జ్యోతిబాపూలే బిసి బాలికల గురుకుల కళాశాలల్లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల కొరకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్థానిక ఆ కళాశాల ప్రిన్సిపాల్ (గుమ్మడూరు) రాధిక తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు తమ ధరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా అందజేయాలన్నారు. ఈనెల 22 నుండి మే 12 వరకు ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఎంజెపి కళాశాలల్లో ఎంపిసి, బైపిసి, సిఇసి, హెచ్‌ఇసి కోర్సులు అందుబాటులో ఉన్నాయని, ఎస్ఎస్‌సిలో సాధించిన మార్కుల ఆధారంగా ధరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు సీట్ల కేటాయింపులు ఉంటాయని తెలిపారు. అడ్మిషన్ల కొరకు ఎలాంటి ప్రవేశ పరీక్షలు ఉండవన్నారు. అడ్మిషన్ పొందిన విద్యార్థులకు ఉచిత విద్యతో పాటు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫాం ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# పార్ట్ టైం అధ్యాపకుల సమ్మె కొనసాగింపు..

*ఎడ్యుకేషన్ కేయు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:*

కాకతీయ యూనివర్సిటీ పరిపాలనా భవనం ముందు పార్ట్ టైం అధ్యాపకుల సమ్మె సోమవారం ఎనిమిదో రోజు కొనసాగింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ యూనివర్సిటీలలో పనిచేస్తున్న 927 మంది పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలని వివిధ రూపాలలో వినూత్న నిరసన చేపడుతున్నారు. ఈ సందర్భంగా పార్ట్ టైం అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ వై రాంబాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకుల కు ఉద్యోగ



భద్రత కల్పించాలని, మినిమం టైం స్కేల్ ఇచ్చి వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా అత్యధిక అర్హత కలిగి ఉండి అత్యంత తక్కువ వేతనాలు పొందుతున్న పార్ట్ టైం అధ్యాప కులను విశ్వవిద్యాలయాలు అబ్జార్షన్ చేసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా చేపట్టబోయే విశ్వవిద్యాలయాల రిక్రూట్మెంట్లో పార్ట్ టైం అధ్యాపకులకు వెయిటేజ్ కల్పించి ఉద్యోగాలలో అవకాశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత 20 సంవత్సరాల నుండి చాలీచాలని జీతాలతో ఆకలి కేకలతో కుటుంబాలను జీవితాలను నెట్టుకొస్తున్న పార్ట్ టైం అధ్యాపకులను మానవతా దృక్పథంతో ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరేందర్ నాయక్ డాక్టర్ దేవోజి డాక్టర్ మోహన్ డాక్టర్ మాధవి డాక్టర్ సద్గుణ డాక్టర్ యశోదర డాక్టర్ మయూరి డాక్టర్ భాగ్యమ్మ డాక్టర్ వాణి డాక్టర్ నాగేశ్వరరావు డాక్టర్ సుమంత్ డాక్టర్ కుమార్ డాక్టర్ సుధాకర్ డాక్టర్ రాజు డాక్టర్ దాస్ డాక్టర్ కిరణ్ డాక్టర్ నివాస్ డాక్టర్ శ్రీధర్, శ్రీకాంత్, డాక్టర్ హరికుమార్ డాక్టర్ సాహితి డాక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:*

కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు 10వ రోజు సోమవారం తమ సమ్మెను కాకతీయ యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ ఎదురుగా కొనసాగించారు. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ ప్రొఫెసర్ జేఏసీ నేతలు డాక్టర్ కర్ణాకర్ , డాక్టర్ భాస్కర్, డాక్టర్ కనకయ్య, రంగారెడ్డి , నిరంజన్ ని డా. శ్రీధర్ కుమార్ లోద్, తదితరులు మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వివిధ యూనివర్సిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల కి ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత ఉందని, లేనట్లయితే రాష్ట్రంలో 12 యూనివర్సిటీలు సంక్షోభంలోకి వెళ్లబోతున్నాయని, అనేక సంవత్సరాల తరబడి విద్యా ప్రమాణాలను కాపాడుతున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను విస్మరించడం తగింది కాదని ఈ సందర్భంగా విమర్శించారు. 1270 కు పైగా కుటుంబాలు ఆవేదనతో సమ్మెలోకి రావడం జరిగిందని ఆయా యూనివర్సిటీలో వి.సీలు బాధ్యతలు తీసుకొని ఈ సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. ఈ




# పహల్గాం నిందితులను కఠినంగా శిక్షించాలి

## టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

కాశ్మీర్ లోని పహల్ గాం లో ఉగ్రవాదులు విచక్షణంగా కాల్పులు జరిపి 26 మందిని చంపడం అమానుష చర్య అని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్ అన్నారు .కాల్పులు జరిపిన ఉగ్రవాదులను గుర్తించి కఠినంగా శిక్షి ంచాలని డిమాండ్ చేశారు టెర్రరిజాన్ని ,ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించి కాశ్మీర్లో స్వేచ్ఛ వాతావరణం నెలకొల్పాలని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగ ,ఉపాధ్యాయులు పోరాటాలకు సిద్ధం కావాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకట్ అన్నారు. సోమవారం వరంగల్ లోని ఆవోపా భవన్ లో జరిగిన టీఎస్ యుటిఎఫ్ ఉద్యమ తరగతులకు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ ఉద్యమ తరగ తులకు అధ్యక్షులుగా టీఎస్ యుటిఎఫ్ వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన కార్యదర్శులు పెండెం రాజు, సి సుజన్ ప్రసాద్ రావు వ్యవహ రించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఐదు డిఏలు వెంటనే ప్రకటించాలని, పిఆర్సి కమిటీ నివేదికను తెప్పించుకొని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా వెంటనే డి ఏ లు ,పిఆర్సి అమలు చేయాలని అన్నారు. కొత్తగా ఎన్నికైన ప్రభుత్వం మీద ఉద్యోగ ,ఉపాధ్యాయులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని కానీ ప్రభుత్వం పూర్తిగా ఉద్యోగ, ఉపాధ్యాయులను నిరక్ష ్యంల్లి చేస్తుందని అన్నారు. అందుకే రాష్ట్ర ంలో 205 సంఘాలచే ఉద్యోగ , ఉపాధ్యాయుల జేఏసీ ఏర్పడిందని అన్నారు.. గత సంవత్సరంన్నర కాలంగా ఉద్యోగ, ఉపాధ్యాయులు సమస్యల పరిష్కారం కోసం వేచి చూశారని ,ఇక సమస్యల పరిష్కారం కోసం పోరాటం అనివార్యం అని అన్నారు. జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు ఉద్యోగ, ఉపాధ్యాయులు ఉద్యమించాలని అన్నారు .రాష్ట్ర కార్యదర్శి మల్లారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు శాస్త్రీయ దృక్పథం అలవర్చు కోవాలని, గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులను చైతన్యం చేసి వారిలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలని అన్నారు .ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు . రాష్ట్ర కార్యదర్శి కె సోమశేఖర్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ విద్యా రంగం అనేక సమస్యలు ఎదుర్కొంటుందని, ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడానికి కృషి చేయాలని అన్నారు .ఇంకా ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షులు సిహెచ్ రవీందర్ రాజు ,తాటికాయల కుమార్, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు డి కిరణ్ కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు బద్దం వెంకట్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఏం అన్నా దేవి, ఏ రాజారాం ,జిల్లా కోశాధికారి రవూఫ్ , జిల్లా కార్యదర్శులు సిహెచ్ లింగారావు ,గుండు కరుణాకర్, పి చంద్రయ్య ,కే మోజెస్, పాక శ్రీనివాస్, రమేష్ నామోజు శ్రీనివాస్, కే రవీందర్, కే సదానందం, జి భాస్కరరావు ,గిరిధరాచార్యులు ,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో డాక్టర్ సతీష్ ,డా. సూర్యనారాయణ, డా. చంద్రశేఖర్,ఫిరోజ్ పాషా, ప్రసాద్, వీణ, కవిత , నరసింహులు రాజు,రఘు వర్ధన్ రెడ్డి,డా.సునీత,డా. భాగ్య, డా. సుకన్య, డా. ఉషా కిరణ్, డా.శ్రీలత డా. సత్యనారాయణ, విద్యాసాగర్, బ్రహ్మం, రంజిత్ డాక్టర్ కే మధుకర్ రావు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ ఆరూరి సూర్యం డాక్టర్ రమేష్ సౌజన్య, లక్షి ్మ, తదితరులు పాల్గొన్నారు



# భూ సమస్యల పరిష్కారానికై భూభారతి చట్టం

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-పలిమెల రైతువేదికలో భూభారతి చట్టంపై అవగాహన**



పలిమెల(కాటారం), ఏప్రిల్ 28, ప్రభాతవార్త

భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం సులభం మరియు పారదర్శకమైనదని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం పలిమెల మండలకేంద్రంలోని రైతు వేదికలో భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం 2025పై నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన భూ భారతి చట్టం యొక్క ప్రాముఖ్యతను పవర్ పాయింట్ ద్వారా వివరించి ప్రజలు అడిగిన సమస్యలకు సమాధానాలు తెలియచేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. సామాన్యులకు బడుగు, బలహీన వర్గాల ప్రజలందరికీ సత్వర సేవలు భూ భారతి చట్టం ద్వారా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. భూ సమస్యలు పరిష్కారానికి ధరణిలో సివిల్ కోర్టుకు వెళ్లాల్సి వచ్చేదని, కానీ భూ భారతి చట్టంలో క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి సమస్యలకు పరిష్కార మార్గం చూపుతారని అన్నారు. భూ సమస్యలు పరిష్కారానికి ప్రజలకు సులువువైన, సులభతర పారదర్శకంమైన చట్టం అందుబాటులోకి తేవాలని ప్రభుత్వం నిపుణుల వేసి దేశ వ్యాప్తంగా కమిటీ విచారణ చేసి నూతన భూ భారతి చట్టాన్ని తెచ్చినట్లు తెలిపారు. ఈ చట్టం ద్వారా అప్పీలు వ్యవస్థ అందుబాటులో ఉంటుందని, అప్పటికి న్యాయం జరగకపోతే ల్యాండ్ ట్రిబ్యునల్ ద్వారా సామాన్యులకు బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఉచిత న్యాయ సేవలు అందించనున్నట్లు తెలిపారు. గతంలో ఉన్న ధరణి వలన రెవెన్యూ అధికారులకు పవర్స్ లేకపోవడం వల్ల సమస్యలను పరిష్కరించలేకపోయారని, సామాన్య ప్రజలు సివిల్ కోర్టు తదితర మార్గాల ద్వారా న్యాయం పొందలేక సమస్యలు అలాగే ఉండిపోయాయని అన్నారు. నూతన భూ భారతి ఆర్.ఓ.ఆర్ చట్టం 2025 ద్వారా భూ సమస్యలు. పరిష్కారానికి సెక్షన్ల వారిగా ఏర్పాటు చేయడం జరిగిందని తద్వారా ఏదైనా సమస్య వచ్చినప్పుడు దరఖాస్తులు స్వీకరించి ఇరు వర్గాల వారికి నోటీసులు జారీ చేసి క్షేత్రస్థాయిలో విచారణ చేసి సమస్యను పరిష్కరించడం కోసం తహసిల్దార్, రెవిన్యూ డివిజనల్ అధికారి, కలెక్టర్ స్థాయిలలో నిర్ణీత సమయంలో రైతుల న్యాయం జరిగేలా చట్టం రూపొందించారని అన్నారు. ప్రస్తుతం అన్ని స్థాయిలలో రైతులకు అప్పీల్ (దరఖాస్తులు ) చేసుకునే అవకాశం ఈ నూతన చట్టంలో ఉందని అన్నారు. అందుకోసం ప్రభుత్వం క్షేత్రస్థాయిలో గ్రామ పరిపాలన అధికారులను, సర్వేయర్లను నియమించడం కోసం చర్యలు తీసుకుంటుందన్నారు. తద్వారా క్షేత్రస్థాయిలోనే సమస్యలను పరిష్కరించుకోవడం కోసం పకడ్బందీ ప్రణాళికా ప్రకారం ముందుకు సాగుతున్నామని రైతులు, ప్రజలు, అన్ని వర్గాల వారు ఈ నూతన రెవెన్యూ చట్టం పై అవగాహన పెంచుకొని వారి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఈ అవగాహన సదస్సులో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, తహసిల్దార్ అనిల్, ఎంపీడీవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రైవేట్ ఆసుపత్రుల వారు రిజిస్టర్ చేయించుకోవాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**



మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:

జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులను నిర్వహిస్తున్న మేనేజ్‌మెంట్ డైరెక్టర్లు, డాక్టర్‌లు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్-2010ప్రకారంగా జిల్లా వైద్యశాఖ కార్యాలయంలో రిజిస్టర్ చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. సోమవారం ఐడిఓసిలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ చట్టానికి లోబడి అందరు పనిచేయాల్సి ఉంటుందని, చట్టాలను అతిక్రమిస్తే అపరాధ రుసుంలతో పాటు క్రిమినల్ ప్రొసిడింగ్క్స ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. త్వరలో వైద్య ఆరోగ్యశాఖ ద్వారా టీమ్‌లు ఏర్పాటు చేసి ప్రతి ఒక్క ప్రైవేట్ మెడికల్ ఫెసిలిటిని తనిఖీలు చేయించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవిరాథోడ్, డిప్యూటి మాస్‌మీడియా ఆఫీసర్ ప్రసాద్, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్, పిసిపిఎన్‌డిటి యాక్ట్ ఎంపిపి యాక్టులపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పొ, జిల్లా వైద్య అధికారి రవిరాథోడ్, ఆసుపత్రుల సమన్వయ అధికారి వెంకట్రాములు, జిల్లా ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ నెహ్రూనాయక్, డాక్టర్ రాజేందర్‌రెడ్డి, డాక్టర్ సారంగం, సుధీర్‌రెడ్డి, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ విజయ్, శ్రావణ్, డిప్యూటి మాస్‌మీడియా కొప్పు ప్రసాద్, కే.వి రాజు, గీత, శారధ, సక్కుబాయి, రామకృష్ణ, నిలోహన, సౌమిత్, ఫ్రైవేట్ ఆసుపత్రుల వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోషణ పక్షం ముగింపు

**కలెక్టర్ దంపతుల చేతుల మీదుగా చిన్నారులకు అన్న ప్రసన్న**

**జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:



విద్యార్థుల్లో పోషక లోపం లేకుండా చేపట్టిన పోషణ పక్షం కార్యక్రమాన్ని జిల్లా లో విజయవంతం గా పూర్తి చేసారని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. సోమ వారం... కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో..జిల్లా మహిళా, పిల్లల, దివ్యాంగుల శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన పోషణా పక్షం ముగింపు కార్యక్రమానికి ..అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ..జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ..పోషణ పక్షం కింద వివిధ కార్యక్రమాలు ఈ నెల 8 నుండి 22 వరకు జిల్లా లో ఘనంగా జరిగాయాన్నారు స్వయం పరిశుభ్రత , రక్త హీనత, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు గ్రామ స్థాయిలో విస్తృతంగా అంగన్వాడీ నిర్వాహకులు అవగాహన కల్పించారన్నారు ప్రయివేట్ కి దీటుగా.. మన అంగన్వాడీ స్కూల్ లో ప్రి ప్రైమరీ బోధన చాలా మెరుగు పడిందన్నారు అంగన్వాడీ టీచర్ లు చాలా అప్ డేట్ అయ్యి చిన్న పిల్లలు లకు ఆసక్తి కరంగా బోదిస్తూన్నరన్నారు. అంగన్వాడీ సెంటర్ లో నమోదు కానీ వారు స్వయం గా వెబ్ సైట్ ద్వారా వివరాలను సమర్పించి మీకు దగ్గర గా ఉండే అంగన్వాడీ కేంద్రాల లో నమోదు కావచ్చున్నారు.ప్రభుత్వ విద్య వ్యవస్థ లో ఉన్నంత మానటరింగ్ విధానంప్రయివేట్ విద్య సంస్థ లలో లేదన్నారు.పోషకాహారం ఇవ్వడం తో పాటు ఉన్నతమైన విద్య కేవలం ప్రభుత్వ పాఠశాల లలోనే దొరుకుతుందన్నారుఅనంతరం ఈ కార్యక్రమం లో భాగంగా..జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో నమోదు చేసుకున్న గర్భిణీ లకు కలెక్టర్ దంపతులు రిజ్వాన్ బాషా, సయ్యద్ అమీన్ చేతుల మీదుగా సామూహిక శ్రీమంతం, 6 నెల లు నిండిన పిల్లలకు అన్న ప్రాసన్న, అంగన్వాడీ ప్రి ప్రైమరీ స్కూల్ లోని 3 సంవత్సరాల నుండి 6 సంవత్సరాల విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే ని నిర్వహించారు.అలాగే 9 మంది దివ్యంగులకు అర్థిక ప్రోత్సాహం కింద ఒక్కొక్కరికి 50వేలచొప్పున చెక్కులను అందించారు.ట్రాన్స జెండర్ వెల్ఫేర్ యాక్ట్ కింద జిల్లా లో దరఖాస్తు చేసుకున్న 7 గురి ట్రాన్స్ జెండర్ లకి గుర్తింపు కార్డు, ట్రాన్స జెండర్ సర్టిఫికెట్ ను అందించారు.ఈ కార్యక్రమం లో డి డబ్లు ఓ ఫ్లోరెన్స్, డిఎమ్ఎచ్ఓ మల్లిఖార్జున్, జిల్లా చేనేత, జౌలి శాఖ అధికారిని చౌడే శ్వరి, సిడిపిఓ లు, సూపర్ వైజర్లు,అంగన్వాడీ టీచర్ లు పాల్గొన్నారు.

## ప్రజావాణీ దరఖాస్తుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్**

**-జిల్లా ప్రజావాణిలో 34 దరఖాస్తులు**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



ప్రజావాణీ దరఖాస్తుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ..ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారం కోసం సమర్పించిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా, సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేసినట్లు తెలిపారు. ప్రజావాణిలో 34 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రజావాణి ప్రధాన ఉద్దేశం ప్రజల ఫిర్యాదులను స్వీకరించి త్వరితగతిన పరిష్కారం చేయడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రవి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పండ్లను కార్బైడ్ రహితంగా మగ్గించాలి

**-జిల్లా ఉద్యనవన పట్టుపరిశ్రమ అధికారి మరియన్న**

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:

పండ్ల రకాలైన మామిడి, అరటి, బొప్పాయి, సపోట, పనస తదితర కాయలను కార్బైడ్ రహితంగా మగ్గించాలని వాటి ఆవశ్యకతను జిల్లా ఉద్యానవన, పట్టుపరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో 75,609ఏకరాల్లో ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ పంటలు సాగులో ఉన్నాయని సాధారణంగా పండ్లు చెట్టుమీద తయారైన తర్వాత కోత కోస్తారు. ఇందులో మాగబెట్టడానికి అవసరం ఉన్న పండ్లు, మాగబెట్టడానికి అవసరం లేని పండ్లుగా రెండు రకాల పండ్లు ఉంటాయి.

**-పండ్లు మాగబెట్టే పద్దతులు:**వరిగడ్డి, ఎండు ఆకులు, గాలిచొరబడని గదుల్లో ఉంచి మాగబెట్టాలన్నారు. వెల్డింగ్‌లో ఉపయోగించే కాల్షియం కార్బైడ్ ద్వారా విరివిగా పండ్లను మాగబెడుతున్నారని దీని వల్ల చాలా చెడు జరుగుతుందన్నారు.

**-కాల్షియం కార్బైడ్ వాడితే కలిగే నష్టాలు:** కాయలు పక్వానికి రాకముందే చెట్లనుండి కోసి కల్షియం కార్బైడ్‌తో కృత్రిమంగా మాగబెడుతుంటారని దీని వల్ల పండ్లు లేతపసుపు రంగుతో పైపైన పక్వానికి వచ్చినట్లు కనిపించినప్పటికీ వాటిలో తీపిదనం ఉండదని, నాణ్యత లోపిస్తుందని, పుల్లగా ఉంటాయని అనారోగ్యానికి దారితీస్తాయన్నారు. కాల్షియం కార్బైడ్ నీటితో సంయోగం చెందినప్పుడు వెలువడే వాయువుతో మాగించిన పండ్లను తినడం వలన నరాల బలహీనత వచ్చే అవకాశం ఉందని, జ్ఞాపకశక్తి కోల్పోవడం, కాన్సర్ వచ్చే ప్రమాదం ఉందన్నారు. ఈ కాల్షియం కార్బైడ్‌ను సాధారణంగా పరిశ్రమలలో లూబ్రికేంట్స్ గా సుమారు 2000డిగ్రీల ఉష్ణోగ్రత కోసం వాడుతారన్నారు. తద్వారా బరువు నష్టం 10-13శాతం కంటే ఎక్కువ బరువు కోల్పోతుంది. బరువు నష్టం 7-10శాతం కంటే తక్కువ గిరాకి రోజురోజుకి తగ్గుతుంది.



మాగబెట్టడానికి ఖర్చు ఎక్కువ తక్కువ రవాణా నష్టం ఎక్కువ, తక్కువ రైతులు అధికన దిగుబడులు, నాణ్యమైన ఉత్పత్తి కొరకు మేలైన యాజమాన్య పద్ధతులైన మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా పంటల సాగు, పంటమార్పిడి, నూతన రకాల సాగు, అధిక సాంద్రత గల మొక్కలు నాటుట, కత్తిరింపులు, ఫర్టిగేషన్, వేప నూనె వాడకం, సేంద్రియ పద్ధతులు, పండ్ల కోత, సార్టింగ్, గ్రేడింగ్, ప్లాస్టిక్ బుట్టల వాడకం మొదలైనవి పాటించాలన్నారు. వాటితో పాటు కార్బైడ్ రహితంగా మాగించిన పండ్ల ఆరోగ్యానికి మేలు చేకూర్చడంతో పాటు రుచికరంగా ఉంటాయన్నారు. సమీపంలోని రైపనింగ్ చాంబర్‌లో కార్బైడ్ రహితగా ఇథలిన్‌తో మాగించాలని ఎన్‌రైప్‌ను ఉపయోగించి పండ్లను మాగించుకోవాలన్నారు. సమస్త పండ్లతోటల రైతులు, పండ్ల వ్యాపారస్థులు నిషేదం ఉన్న కాల్షియం కార్బైడ్ వాడకుండా ఇథలిన్ ఉపయోగించిన పండ్లను మాగబెట్టి ప్రజల ఆరోగ్యంకోసం పాటుపడాలన్నారు.

# పని గంటల పెంపు విరమించుకోవాలి

### -రాష్ట్ర అధ్యక్షులు మోడం మల్లేశం

నల్లబెల్లి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

మేడే దినోత్సవ స్పూర్తితో కార్మికుల పని గంటలు పెంపును కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని ఏఐఎఫ్టీయు(న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మూడు మల్లేశం డిమాండ్ చేశారు. ఈ సంరద్భంగా మండలంలోని శనిగరం శివారు భార్గవి ఇండ్రస్టీస్ ప్రాంగణంలో ఈర్ల రాజు అధ్యక్షతన జరిగిన కార్మికుల సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మల్లేశం మాట్లాడుతూ మేడే స్పూర్తితో కార్మికుల పని గంటల పెంపుకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు కోసం పోరాడుదామని కార్మికులకు సూచించారు. కార్మిక వర్గాన్ని కట్టు బానిసత్వానికి గురి చేసే విధంగా ఆర్ఎస్ఎస్ బిజెపి సర్కార్ 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చే విధానానికి వ్యతిరేకంగా కార్మిక వర్గం 139వ మేడేను ఘనంగా నిర్వహించాలని ఆయన కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రధాని మోడి సర్కార్ అనేక



సంవత్సరాలుగా కార్మికులు పోరాడి సాధించుకున్న 44 రకాల కార్మిక చట్టాలను రద్దు చేయడం బాదాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మణికంఠలను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా 12 గంటలుగా మార్చుటకు లేబర్ కోడ్‌లు ముందుకు తెచ్చిందని ఇది కార్మికులకు మోసం చేయడంలో బిజెపి ప్రభుత్వం చేసిన కుట్ర అని ఆయన దుయ్యబట్టారు. నేడు దేశంలోని అసంఘటిత రంగ కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి కనీసం పని భద్రత ఎలాంటి సౌకర్యాలు లేవని, ఎన్నో ఇబ్బందులు ఉన్నప్పటికి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్టతరమైన జీవితం కొనసాగిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు లేబర్ కోడుల అమలు వల్ల కార్మికుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని పేర్కొన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ స్కీం వర్కర్లను క్రమబద్ధీకరించి సుప్రీం కోర్టు తీర్పుకు అనుగుణంగా కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని సమాన పనికి సమాన వేతన చట్టాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అసంఘటిత కార్మికులకు సమగ్రమైన చట్టాన్ని తీసుకరావాలని హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. మోడి ప్రభుత్వం అనుసరితస్తున్న కార్మిక రైతు ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె దేశ కార్మిక వర్గం నిర్వహిస్తుందని ఈ సమ్మెలో కార్మికులు ఉద్యోగులు అన్ని తరగతిలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, పిండి రాజు, ఈర్ల రవి, దేవరాజు, కొమాండ్ల రమేష్, వైనాల రవి, జన్ను రవి, తాళ్లపెల్లి రవి, సిద్ద లింగమూర్తి, కోమల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

### -సొసైటి చైర్మన్ రవి

చెన్నారావుపేట, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

వరి ధాన్యం అమ్మకంలో రైతులు మధ్య దళారులను నమ్మి మోసపోవద్దని అమీనాబాద్ సొసైటి చైర్మన్ మురహరి రవి అన్నారు. రబీసీజన్‌లో భాగంగా అమీనాబాద్ సహకార సంఘం ఆధ్వర్యంలో మండలంలోని అమీనాబాద్, ఎల్లాయిగూడెం, పాపయ్యపేట, బోజర్వు, తిమ్మరాయినిపహాడ్ గ్రామాల్లో సోమవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. కేంద్రాలను ప్రారంభించిన అనంతరం సొసైటి చైర్మన్ మాట్లాడుతూ రైతుల ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందన్నారు. మద్దతు ధరతో పాటు అదనంగా బోనస్ రూపాయలు రూ.500 వస్తున్నాయన్నారు. ఇలాంటి క్రమంలో రైతులు అడ్డి వ్యాపారులకు వెళ్లేకంటే కొనుగోలు కేంద్రాలకే ధాన్యాన్ని



తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి వీరారెడ్డి, మాజీ సర్పంచ్‌లు రమేష్, స్వామి, నోడల్ ఆఫీసర్ విమల, ఏవో గోపాల్‌రెడ్డి, ఏఈవో కళ్యాణి, తిరుపతి, జ్యోతి, సొసైటి వైస్ చైర్మన్ మల్లయ్య, వెంకటరెడ్డి, ఐలయ్య, హుస్సేన్, సొసైటి సీఈవో రమేష్, సిబ్బంది ఎల్లయ్య, ప్రవీణ్, అశోక్ పాల్గొన్నారు.

చెన్నారావుపేటలో....

చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.



పాతసొసైటి ఆవరణంలో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని ఏవో గోపాల్‌రెడ్డితో కలిసి మార్కెట్ డైరెక్టర్ కోరె కుమారస్వామి ప్రారంభించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్, సొసైటి సీఈవో చిట్టె రవి, కిసాన్‌సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మధుసూధన్‌రెడ్డి, నన్నెబోయిన రమేష్‌యాదవ్, బండి పద్మ, తాళ్లపెల్లి నర్సయ్యగౌడ్, కృష్ణారెడ్డి, జున్నుతుల మహేందర్‌రెడ్డి, బొంత శ్రీనివాస్, చెవ్వ వెంకన్న, ఈర్యానాయక్, సిబ్బంది శ్రీనివాస్, సలీం, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బైండోవర్ ఉల్లంఘించిన వ్యక్తికి జరిమానా

నర్సంపేట, ఏప్రిల్ 28, ప్రభాతవార్త



బైండోవర్ ఉల్లంఘించిన వ్యక్తికి జరిమానా విధించినట్లు ఎక్సైజ్ సిఐ నరేష్‌రెడ్డి పేర్కొన్నారు. నాటుసారా నియంత్రణలో భాగంగా విస్తృతంగా తనిఖీలు నిర్వహించగా మల్లంపల్లి రోడ్డులో ఏలేటి కృష్ణ అనే వ్యక్తి ఎక్సైజ్ అధికారులకు నాటుసారా అమ్ముతూ పట్టుబడినాడు. అతడు గతంలో తహసీల్దార్ ఎదుట బైండోవర్ అయినందున బైండోవర్ నిబంధనలను ఉల్లంఘించి తిరిగి నాటుసారా అమ్మినందున అతడిని తహసీల్దార్ రాజేష్ ఎదుట బైండోవర్ చేయగా అతనికి 50వేల జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐ శార్వాణి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే తనిఖీ

చెన్నారావుపేట, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

సోమవారం అధికారులు ఇందిరమ్మ ఇండ్ల సర్వేను తనిఖీ చేశారు. ఎంపికైన లబ్ధిదారుల వివరాలు తెలుసుకునేందుకు కార్యదర్శులు ఆయా గ్రామాల్లో అమలు చేస్తున్నారు. చెన్నారావుపేట, ఈర్యతండాల్లో ఎంపిడివో శ్రీవాణి ఎంపివో శ్రీధర్‌రాజు, ఏఈ రణదీర్‌లు సందర్శించారు. కార్యదర్శుల సర్వే ఎలా చేస్తున్నారో స్వయంగా పరిశీలించారు. జాబితాలో ఉన్న లబ్ధిదారులతో మాట్లాడి పలు విషయాలను తెలుసుకున్నారు. సర్వే పారదర్శకంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా చేయాలని పేర్కొన్నారు.

## గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి

దుగ్గొండి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యవంతమైన శిశువులకు జన్మనిస్తారని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు, బీపీ షుగర్, రక్తపూత పరీక్షలు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం, రవాణా సౌకర్యం, మందులు ప్రభుత్వం అందిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సిబ్బంది గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించాలన్నారు. ఈ వేసవి కాలంలో వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. గర్భిణీస్త్రీల నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డా.భరత్‌కుమార్, సీహెచ్‌వో సలోమి, హెచ్ఈవో సాంబయ్య, సూపర్‌వైజర్ సంధ్యారాణి, ఆశాలు శ్రీదేవి, విజయలక్ష్మి, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

## జయముఖి విద్యార్థుల స్వచ్ఛ భారత్

చెన్నారావుపేట, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

జయముఖి కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సోమవారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టారు. ముగ్ధుంపురం గ్రామంలో వారం రోజుల పాటు ఏర్పాటు చేసిన ఎన్ఎస్ఎస్ క్యాంపులో భాగంగా విద్యార్థులు గ్రామంలో వాడవాడన తిరుగుతూ పరిసరాల పరిశుభ్రతపై వారికి అవగాహన కల్పించారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా విద్యార్థులు రహదారుల వెంట ఉన్నటువంటి చెత్తను సేకరించి నర్సంపేట మున్సిపాలిటి సిబ్బందికి చేరవేశారు. అనంతరం పర్యావరణం, పారిశుద్ధ్య నివారణ వంటి వాటిపై గ్రామస్తులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రహీమ్‌పాషా, ప్రోగ్రాం ఆఫీసర్ అశ్వినికుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయ్యేలా చేయాలి



దుగ్గొండి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయ్యేలా చేయాలని జిల్లా ప్రోగ్రాం అధికారి డా.అర్చన అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలించారు. గర్భిణీ స్త్రీల నమోదు చేయాలన్నారు. అయోడిన్ లేని ఉప్పు వాడవద్దన్నారు. మాత శిశు సంరక్షణ రికార్డుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. చిన్నపిల్లలకు సరైన సమయంలో వేయించాలన్నారు. గర్భిణీ స్త్రీలు ఎండకు వెళ్లవద్దన్నారు. ఈ కార్యక్రమంలో డా.కిరణ్‌రాజు, డా. భరత్‌కుమార్, సిహెచ్‌వో సలోమి, హెచ్ఈవో సాంబయ్య, సూపర్‌వైజర్ సంధ్యారాణి, స్టాఫ్ నర్సు సబిత, ఫార్మసిస్టు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అమీనాబాద్ గ్రామైఖ్య సంఘం పలువురికి ఆదర్శం



చెన్నారావుపేట, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

మండలంలోని అమీనాబాద్ గ్రామంలోని సరస్వతి గ్రామైఖ్య సంఘం జిల్లాలోనే పలు సంఘాలకు ఆదర్శంగా నిలుస్తుందని డిస్ట్రిక్ ప్రాజెక్టు మేనేజర్ దయాకర్ అన్నారు. గ్రామాఖ్య సంఘం సర్వసభ్య సమావేశం అధ్యక్షురాలు నాంపెల్లి శిరీష అధ్యక్షతన సోమవారం ఏర్పాటు చేశారు. సభలో సంఘానికి సంబంధించిన ఆర్థిక లావాదేవీలు, పలు అంశాలపై చర్చించారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న డీపీఎం మాట్లాడుతూ ఈ సంఘం ఆర్థిక, సామాజిక, సంక్షేమ పథకాలు అమలు చేయడంలో క్రియాశీలక పాత్ర పోషిస్తుందన్నారు. రుణాలు తీసుకొని తిరిగి చెల్లించడంతో పాటు ఆర్థిక చైతన్యం కలిగి ఉందన్నారు. ఇట్టి సంఘం రాభోయే రోజుల్లో విద్యార్థులకు ఏకరూప దుస్తూలు అందించి ఆర్థిక చైతన్యం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం ముక్కెర ఈశ్వర్, సీసీ మాణిక్యం, కళ్యాణి, రజిత, వీవోఏ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ స్కీం క్రింద సీట్లు కేటాయించాలి




చెన్నారావుపేట, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

నెక్కొండ మండల కేంద్రానికి చెందిన విద్యోదయ హైస్కూల్‌లో బెస్ట్ అవైలబుల్ స్కీం క్రింద 2025-2026 క్రింద విచారణ చేపట్టిన అనంతరం సీట్లు కేటాయించాలని లంబాడ స్టూడెంట్ ఫెడరేషన్ మండల అధ్యక్షుడు బానోతు ప్రసాద్‌నాయక్ కలెక్టర్‌కి ఫిర్యాదు చేశారు. నెక్కొండ మండల కేంద్రంలో నడుస్తున్న విద్యోదయ హైస్కూల్‌లో విద్యార్థులకు గత కొన్ని సంవత్సరాల నుంచి బెస్ట్ అవైలబుల్ స్కీమ్ ద్వారా సీట్లు పొందిన విద్యార్థులు సరైన విధంగా ఆహారము, మినరల్ వాటర్, విద్యార్థులు స్నానాలు చేయడానికి మురికి నీరు, బాయిలో ఉన్నటువంటి నీటిని వాడవలసిన పరిస్థితి ఏర్పడింది. విద్యార్థులు అనేకమైన సమస్యలతో అనారోగ్య భారిన పడిన సందర్భాలు ఉన్నాయి. వెంటనే విచారణ చేపట్టాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. విచారణ చేపట్టిన అనంతరం బెస్ట్ అవైలబుల్ స్కీం కింద సీట్టు కేటాయించాలని కోరారు.

## రాశి సీడ్స్ వారి రాశి స్విఫ్ట్ ప్రత్తి పై రైతు సమృద్ధి సదస్సు

*చిట్యాల, ఏప్రిల్ 28,ప్రభాతవార్త:*



రాశి సీడ్స్ వారు ప్రత్తి పంట పై రైతు సమృద్ధి సదస్సు భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం జూకల్ గ్రామంలో నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమం లో రాశి కంపెనీ రీజినల్ మేనేజర్ ప్రదీప్ కుమార్ , టి ఎస్ ఎం పవన్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్తి పంటలను ఆశించే చీడపీడలు , తెగుళ్ల పై అవగాహన కల్పించారు . అలాగే కొత్త రకమైన రాశి స్విఫ్ట్ హైబ్రిడ్ గురించి రైతులకు వివరించడం జరిగింది అలాగే గత సంవత్సరం రాశి స్విఫ్ట్ పండించి అధిక దిగుబడులు పొందిన రైతులను సన్మానించి ప్రశంశ పత్రాలు అందించడం జరిగింది . ఈ కార్యక్రమం లో రైతులు మాకు తొందరగా పంట చేతికొచ్చి రెండవ పంట వేయడానికి అనుకూలంగా ఉందని ,ఎకరానికి 12నుంచి 15 క్వింటళ్లు దిగుబడి వచ్చిందని, ఎర్ర పురుగు లేని ప్రత్తి పంట పొందామని చెప్పారు . ఈ రకం రసం పీల్చే పురుగులను తట్టుకుని ,ప్రత్తి ఏరడానికి సులువుగా ఉందని , పెట్టుబడి ఖర్చు బాగా తగ్గిందని చెప్పారు . ఈ కార్యక్రమం లో 350 మంది రైతులు కంపెనీ సిబ్బంది శ్రీనివాస్ చందర్ రావు దేవేందర్ రామచందర్ , డిస్ట్రిబ్యూటర్స్ , డీలర్స్ పాల్గొని కార్యక్రమని విజయవంతం చేసారు .

## స్వయంకృషి మండల సమాఖ్య పాలకవర్గం ఎన్నిక

*దంతాలపల్లి ఏప్రిల్ 28 ప్రభాతవార్త*



స్థానిక మండల కేంద్రంలో స్వయంకృషి మండల సమైక్య లో సోమవారం నూతన బైల విధానంతో నూతన పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా అనుకున్నట్లు డి ఆర్ డి ఏ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఏపిఎం సంఘ ఉపేందర్ తెలిపారు. నూతన పాలకవర్గ ఎంపికలో గున్నేపల్లి గ్రామం నుండి మద్దుల కవిత అధ్యక్షురాలు,బొడ్లాడ గ్రామం నుండి అక్కెర రమాదేవి కార్యదర్శి ,బీరిశెట్టి గూడెం గ్రామం నుండి మొగలగాని రజిత కోశాధికారిగా ఎంపిక కావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎం శ్రీనివాస్, సీసీలు ధర్మారపు వెంకన్న, గుర్రాల రమణమ్మ, బానోతు వెంకన్న, మహిళలు పాల్గొన్నారు.

## అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో తాహాశీల్దార్ కి వినతి

*దంతాలపల్లి ఏప్రిల్ 28 ప్రభాతవార్త*

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య.తెలంగాణ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఊడుగుల ఐలేష్ యాదవ్..స్థానిక మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య విగ్రహ ప్రతిష్టాపన కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగా సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకు ఖమ్మం వరంగల్ జాతీయ రహదారికి ఆనుకొని శివాలయం వైపు వెళ్లే దారిలో గ్రామ పంచాయతీ నుండి విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకు అనుమతి తీసుకొని ఏప్రిల్ మూడవ తేదీన గ్రామ ప్రత్యేక అధికారి మండల తహసిల్దార్ చంద్ర రాజేశ్వర్, ఎంపీడీవో వివేక్ రాం, ఎస్సై పి.రాజు, మండల అధికారుల చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి, విగ్రహ ఏర్పాటుకు పనులు నిర్వహిస్తున్న క్రమంలో కొంతమంది వ్యక్తులు అక్కడ విగ్రహాన్ని ఏర్పాటు చేయకూడదని చేస్తున్న ఆరోపనలపై తెలంగాణ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఐలేష్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో రజాకారులకు, విసునూరు దొరల ఆరాచకాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో భూమికోసం, భుక్తి కోసం, తెలంగాణ రైతాంగ విముక్తి కోసం జరిగిన సాయుధ పోరాటంలో అమరుడైన తొలి వ్యక్తి దొడ్డి కొమరయ్య విగ్రహాన్ని అడ్డుకోవడం దుర్మార్గమైనటువంటి చర్య అన్నారు. అనంతరం విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్న స్థలాన్ని పరిశీలించి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకునటకు సహకరించవలసిందిగా మండల తహశీల్దార్ సునీల్ రెడ్డికి అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విగ్రహ ప్రతిష్టాపన కమిటీ ప్రధాన కార్యదర్శి!! కాంగ్రెస్ పార్టీ యువజన జిల్లా కార్యదర్శి ఆవుల సురేష్ యాదవ్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తొరూర్ డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న యాదవ్, విగ్రహ ప్రతిష్టాపన కమిటీ ఉపాధ్యక్షులు మాజీ ఉపసర్పంచ్ బొల్లు వీరన్న యాదవ్, బహుజన సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి!! మాల మహానాడు నాయకులు ఎడ్ల శ్రీనివాస్,కమిటీ సభ్యులు బెల్లి సంపత్ యాదవ్, మంగి సంపత్ యాదవ్, సందు ఐలయ్య యాదవ్, కొండ సాయి యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# యువత మావోయిస్ట్ల మాయ మాటలు నమ్మవద్దు

**-సన్మార్గంలో పయనించి మంచి పేరు తీసుకురావాలి..**

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

**-పలిమెలలో ప్రజా భరోసా వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*






యువత సన్మార్గంలో నడవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో అంతర్ రాష్ట్ర సరిహద్దు జిల్లాలు గడ్చిరోలి, బీజాపూర్ మరియు ములుగు, భూపాలపల్లి జిల్లాల పరిధిలోని క్రీడాకారులకు ప్రజా భరోసా వాలీబాల్ టోర్నమెంట్ పోటీలను పలిమెల మండలకేంద్రంలో సోమవారం జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారుతో కలిసి ఎస్పీ వాలీబాల్ ఆడారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. క్రీడలతో మానసిక ఉల్లాసం, ఉత్సాహం లభిస్తాయన్నారు. సరిహద్దు ప్రజలు, యువతతో మమేకమవ్వడమే ప్రజా భరోసా టోర్నమెంట్ ముఖ్య ఉద్దేశమని ఎస్పీ పేర్కొన్నారు. పలిమేల మండలంలో త్వరలోనే మెగా వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఎస్పీ తెలిపారు. యువత మావోయిస్ట్ల మాయ మాటలు నమ్మవద్దని, సంఘవిద్రోహులకు దూరంగా ఉండాలని అన్నారు. యువత చెడు వ్యసనాలకు, బెట్టింగ్లకు దూరంగా ఉండాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు పాల్గొంటే బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు . ఈ టోర్నీలో మహారాష్ట్ర గచ్చిరోలి, ఛత్తీస్ఘడ్ బీజాపూర్, ములుగు, భూపాలపల్లికి చెందిన మొత్తం 105 టీంలు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బోనాల కిషన్, ఏఆర్ అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్, కాటారం డిఎస్పి గడ్డం రామ్మోహన్ రెడ్డి, మహదేవపూర్, కాటారం సిఐలు, రామచందర్ రావు, నాగార్జున రావు, పలిమేల ఎస్సై రమేష్, మహదేవపూర్ ఎస్సై పవన్ కుమార్, కాళేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి, మహాముత్తారం ఎస్సై మహేందర్ కుమార్, కొయ్యూర్ ఎస్సై నరేష్, కాటారం ఎస్సై శ్రీనివాస్, వాలీబాల్ క్రీడాకారులు, ప్రజలు పాల్గొన్నారు.

# చరిత్ర సృష్టించిన సిఎం రేవంత్ రెడ్డి

**బిఆర్ఎస్ పార్టీకి విఆర్ఎస్ తప్పదు**

*జనగామ, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:*



వరంగల్లో నిన్న జరిగిన సభలో కెసిఆర్ ప్రసంగం పేలవంగా ఉందని,తెలంగాణ ప్రభుత్వం ఏం చేస్తుంది, ప్రతిపక్ష పార్టీగా తను ఏం విమర్శించాలనే విషయంలో కూడా స్పష్టత లేదని పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి , లకావత్ లక్ష్మి ౖ నారాయణ నాయక్ అన్నారు. టిఆర్ఎస్ నాయకులు కేటీఆర్ ,హరీష్ రావు రోజు మాట్లాడే అబద్దాలని మరొక్కసారి కెసిఆర్ వేదిక మీద చెప్పిండు. దీంతో చాలా కాలంగా పార్టీని కాపాడతాడని, పోయిన ప్రతిష్టను తిరిగి నిలబెడతాడని ఎదురుచూసిన టిఆర్ఎస్ కార్యకర్తలకు నిరాశలే మిగిలాయి. కెసిఆర్ మాటలో గాని నడకలో గానీ దమ్ము లేదు.ఈ సభ ద్వారా బిఆర్ఎస్ పార్టీ చరిత్రలో కాలగర్భంలో కలిసిపోవడం తప్పదని అన్నారు. ప్రస్తుతం ఉన్న పార్టీ క్యాడర్ కూడా నిలబడకపోవచ్చు. ఓీ.ది వర్గీకరణ కోసం అహర్నిశలు కృషి చేసిన ఫలితం లేకపోగా ఈనాడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధైర్య సాహసంతో ముందుకు తీసుకువచ్చి ఎస్సీ వర్గీకరణ బిల్లు రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టి, బిల్లును ఆమోదింపు చేసిన నాయకుడన్నారు. అలాగే బిసి కులగలను అనేక ప్రతిష్టాత్మకమైన పథకాలను నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించిన చరిత్ర రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో రేషన్ కార్డుల ద్వారా బడుగు బలహీన వర్గాల ప్రజలను సన్న బియ్యం పంపిణీ చేయడం దేశ చరిత్రలో ప్రథమం ఈ స్కీమ్ ని ఏ రాష్ట్రంలో లేదని ప్రజలు గుర్తించాలని అన్నారు. భారతదేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని అనేక సాహసోపేతమైన పనులను చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఒక్కొక్క హామీని అమలు చేసుకుంటా పోతుంటే ఏ హామీ అమలు చేయటం లేదని చెప్పిడం కేసీఆర్ మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. 24 గంటల కరెంటు కాంగ్రెస్ ఇస్తున్న విషయం కూడా ఆయనకు తెలవదు,ఆర్టీసీ ఆయన హయాంలో మూసి వేసే పరిస్థితి నుంచి కోలుకొని ఇవాళ కొత్త బస్సులు కొని కొత్త రిక్రూట్మెంట్ స్థాయికి ఎదిగిందన్నారు. .రాష్ట్రంలో పేద ప్రజలందరూ సన్న బియ్యం తింటున్న సంగతి కేసీఆర్ కు తెలవధా, రైతులకు ఇచ్చిన 22 వేల కోట్లు ఆయనకు అర్థం కాలేదు. ఆరోగ్యశ్రీ పథకాన్ని నీరు కార్చిన విషయాన్ని ఆయన మర్చిపోయాడన్నారు. ఆరోగ్యశ్రీ పథకం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇవాళ ఐదు లక్షల నుంచి పది లక్షలకు పెంచి అన్ని రకాల రోగాలు కవరింగ్ లో వచ్చేటట్టు చేసిన విషయం కూడా కెసిఆర్ కు తెలవదు,బహుశా ఆయన ఫామ్ హౌస్ లో ఎవరికి కలవకుండా ఒక్కడే ఉండడంతోనే బయట జరుగుతున్నటువంటి విషయాల పట్ల ఆయనకు స్పష్టత లేదనే విషయం అర్థం అయిపోయిందన్నారు. ఆయన నిరాశలో ఉన్నాడని,ఇంకా ఓడించిన ప్రజల్ని మర్చిపోలేకపోతున్నాడు అని అన్నారు.ప్రజలదే తప్పని భావనలో ఉన్న కేసీఆర్ గత పది సంవత్సరాల తన పాలనలో ప్రజలకు చేసిన ద్రోహానికి తెలంగాణ ప్రజలు శిక్షి ంచారనే విషయంలో ఆయనలో ఏ మార్పు రాలేదుకాబట్టి బిఆర్ఎస్ అనే పార్టీ తెలంగాణ చిత్రపటం నుంచి విఆర్ఎస్ తీసుకోక తప్పదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి జాయింట్ సెక్రటరీ గొలుసుల దుర్గేష్ పాల్గొన్నారు.

# భూపాలపల్లి సిసిఎస్ కానిస్టేబుల్ రాజుకు రివార్డు

**-డీజీపీ చేతుల మీదుగా రివార్డు అందుకున్న భూపాలపల్లి కానిస్టేబుల్ రాజు**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా సీసీఎస్ విభాగంలో కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్న ఉప్పుల రాజుకు మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ చేతుల మీదుగా రివార్డు అందుకున్నారు. అవార్డు పొందిన రాజును జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అభినందించారు.

# తెలంగాణ ప్రజలు బిజెపినే కోరుకుంటున్నారు... కోన సంతోష రెడ్డి

*ప్రభాతవార్త సుబేదారి:*

సోమవారం రోజు హనుమకొండ హంటర్ రోడ్ దీన్దయాల్ నగర్లోని బీజేపీ జిల్లా కార్యాలయంలో బిజెపి హన్మకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క సమావేశంలో బీజేపీ బీజేపీ హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి, మాజీ ఎంపీ సీతారాం నాయక్, ఎమ్మెల్యేలు మర్తినేని ధర్మారావు, కొండేటి శ్రీధర్, వన్నల శ్రీరాములు, డా.టి.రాజేశ్వర్ రావు, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి, ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు వల్లభ వెంకటేశ్వర్లు, పరకాల నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసిన డా.పగడాల కాళిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.!!!

కేంద్ర ప్రభుత్వం తెలంగాణ కోసం లక్షల కోట్లపైగా నిధులు ఇవ్వటం జరిగింది.!!!

మీరు కొన్ని స్కీమ్ లు ఇస్తే ల్యాండ్ ఇవ్వలేదు.. సైన్స్ కు సంబందించిన ఒక 1000 కోట్ల ప్రాజెక్టు ఇస్తే ల్యాండ్ ఇవ్వలేదు.. ఎయిర్ పోర్ట్ కోసం అడిగితే ల్యాండ్ ఇవ్వలేదు. అప్పుడు ల్యాండ్ కోసం 20 లక్షలు సరిపోయేది.. ఇప్పుడు 2 కోట్లు కావాలి. జ్ఞానం లేకుండా ఏ స్కీమ్ ఇచ్చిన తీరిశి కి పేరు వస్తుందని ల్యాండ్ ఇవ్వకుండా తెలంగాణ నాను వెనుకబడేలా చేశాడు.!!!

సైనిక పాఠశాలలు వరంగల్ లో ల్యాండ్ ఇవ్వలేదు 650 కోట్లు నేషనల్ హైవే కు నిధులు విడుదల చేయటం జరిగింది.!!!

వచ్చే ఎన్నికలలో తీరిశి నే తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారు.

**బిజెపి హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షురాలు శ్రీమతి రావు పద్మ రెడ్డి గారి కామెంట్స్:!!!**

మహిళలకు కేసీఆర్ క్షమాపణ చెప్పాలి..!!!

మహాలక్షి ృ స్వరూపలైనా ఆడపిల్లలను ఆడపోరీలు అని అవమాన పరిచాడు...!!!

తెలంగాణ ఆడపడుచులను అవమానించిన కేసీఆర్...!!!

తక్షణమే కేసీఆర్ తెలంగాణ మహిళలకు క్షమాపణ చెప్పాలి.. లేకపోతే నీ సంగతి చూస్తాం...!!!

తెలంగాణ మహిళ కమిషన్ వెంటనే స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.!!!

తెలంగాణ అనడైనా ఈనాడైన విలన్ నెంబర్ 1 కాంగ్రెస్ అని కెసిఆర్ అంటున్నారు. !!!

విలన్ 02....? ( కేసీఆర్ ) అని తెలంగాణ ప్రజలు అంటున్నారు..!!!

నిన్న జరిగిన సభతో కేసీఆర్ అసలు రంగు బయటపడింది.. ఆపరేషన్ కగార్ను ఆపాలని ఇప్పుడు అంటున్నావ్.... నక్సలైట్లు అమాయకపు ప్రజలను, భద్రత దళాలను చంపినప్పుడు సోయిలేదా... అప్పుడు అధికారంలో ఉన్నపుడు మాట్లాడని కేసీఆర్ ఇప్పుడు వాళ్ళకు వత్తాసుగా మాట్లాడటం చూస్తుంటే విడ్డురంగా ఉంది... నీ అభిప్రాయం నీ పార్టీ మీటింగులో కాదు.. వెళ్ళి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ను కలిసి చెప్పు...!!!

నక్సలైట్ల మనస్తత్వం కెసిఆర్ది అందుకే అమాయకపు తెలంగాణ ప్రజలను 10 ఏళ్ళు, పిడించి, హింసించారు..!!!

11 ఏళ్లల్లో తెలంగాణ కేంద్రం ఇచ్చిన నిధులపై లెక్కలు చెప్పడానికి మీము సిద్ధం.!!!

ఎప్పుడు...? ఎక్కడికి...? రావాలో టైమ్, ప్లేస్ నువ్వే డిసైడ్ చేసి చెప్పు మీము ఆధారాలతో సహా వస్తాం..!!!

అధికారంలో ఉన్నప్పుడు ఇలాంటి పిచ్చి కూతలు కుస్తేనే ప్రజలు ఫామోస్ లో కూర్చోబెట్టారు..!!!

అయిన అలాంటి అబద్దాలు ఇంకా చెప్పి తన పార్టీ కార్యకర్తలను మోసం చేస్తున్నాడు.!!!

నిన్నటి సభలో కొండా లక్ష్మణ్ బాపూజీ, జయశంకర్ సార్ కు కనీసం నివాళులు కూడా అర్పించకుండా అవమానించిండు కేసీఆర్. కనీసం వాళ్ళ ఫోటోలు కూడా పెట్టలేదు.!!!

ఎల్కతుర్తిలో సభ పెట్టి వరంగల్ లో సభ అని చెప్పుకోవడం సిగ్గు చేటు..!!!

ప్రజలు రాలేదు అంటే ఇజ్జతి పోతుంది అని పోలీసులు అడ్డుకున్నారని, వాళ్లపై నింద వేసాడు. నిన్నటి సభలో పసలేని కెసిఆర్ ఉపన్యాసం.

!!! తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో తెలంగాణ చిన్నమ్మ సుష్మస్వరాజ్ గారి పాత్ర మరువలేనిది.... అది చిరస్మరణీయం..

!!! నీ మోసపూరిత ఉపన్యాసాలతో 1600 మంది విద్యార్థులు ఆత్మబలిదానం చేసుకున్నారు.

!!! ఎలాంటి కొరివిలు పెట్టలేదు.. జనాభా ప్రతిపాదికన ప్రాంతాల యొక్క సహజ వనరుల ప్రాతిపాదికన బడ్జెట్ కేటాయించి మరి రాష్ట్రాలను ఏర్పాటు చేసిన ఘనత బిజెపిది.

!!! మోడీ గురించి మాట్లాడే అర్హత నీకు లేదు కేసీఆర్. ఇంకోసారి మాట్లాడితే తస్మాత్ జాగ్రత్త...

!!! తీళీళీ అయ్యా కొడుకుల పార్టీ అయ్యింది.

!!! నిన్న వేదికపైన, వేదిక ముందు, వేదిక బయట మొత్తం అయ్యాకొడుకులే !!! అల్లుడు హరీష్, కూతురు కవితను.. అయ్యకొడుకులు కలిసి ఖతం పట్టించే పనిలో ఉన్నారు.

!!! అసెంబ్లీకి రాకుండా ప్రజల పక్షాన మాట్లాడతా.. కొట్లాడుతానడం విడ్డూరంగా ఉంది.

!!! ప్రతిపక్ష నాయకుడు మాట్లాడేసింది అసెంబ్లీలో.. పార్టీ సభలలో కాదు.

!!! పార్టీ పెట్టిన నాడు నీ పక్కకు ఉన్నోళ్లు.. నిన్నటి సభలో నువ్వు నీ కొడుకు తప్ప.. ఆ రోజు ఉన్నవాళ్లు నీ పక్కకు ఒక్కరు కూడా లేరు. బిజెపి నాయకులు మాజీ ఎమ్మెల్యే శ్రీ మార్థినేని ధర్మారావు గారి కామెంట్స్: అబద్ధలకు నిలయం రీదిళి ఆపరేషన్ కాగర్ కొనసాగుతుంది.. దానిలో తేడా లేదు. వేలాదిమంది సాధారణ పౌరులను, అపాయకులను గిరిజనులను పొట్టన పెట్టుకున్న మొవోహిస్ట్ టెర్రరిజం దాని 31 ఏప్రిల్ 2025 డెడ్లయిన్ మార్పు లేదు... మాజీ ముఖ్యమంత్రి, మాజీ ముఖ్యమంత్రి పోటీ పడుతన్నారు ఈ విషయం లో మీ క్రెడిబులిటి ఏంటి. నిన్నటికీనిన్న పాకిస్తాన్ బర్డర్ టెర్రరిజం ప్రోత్సహిస్తుంటే ఈ ప్రాంతీయ పార్టీ, జాతీయ పార్టీ మాట్లాడదు. 47914 మంది స్వాతంత్రం కోసం చనిపోయారు..

బిజెపి నాయకులు మాజీ ఎంపీ శ్రీ సీతారాం నాయక్ గారి కామెంట్స్:

నువ్వు నిన్న సభ ఎందుకు పెట్టినావు.. గిళీళీ పుట్టి 25 సంవత్సరాలు అయ్యిందా లేక తీళీళీ పుట్టి 25 సంవత్సరాలు అయ్యిందా... నీకు నోరు ఉందని శికరు కుక్క అని ని వెనుక పని చేసినం.. ని పక్కన ఎవరు కూర్చున్నారు.. సిగ్గు లేదు నీకు.. ఎన్నాళ్ళు బుకాహిస్తావ్ తెలంగాణ ప్రజలను.. 22 న కాశ్మీర్ లో అమాయక టూరిస్ట్ లు చనిపోతే 5 రోజుల నుండి సోయి లేదు నీకు.. ఫేమహోజ్ లో కూర్చుండి ఎం చేసినవ్.. బయటకు రావు... ఐదు రోజుల తరువాత సభ పెట్టి అక్కడ నివాళులు అర్పిస్తావా.. ఈ దేశానికి 80 దేశాలు మరణాహోమానన్ని కండించి మద్దతు తెలిపితే నువ్వు తెలంగాణ జాతిపిత అని చెప్పుకుంటున్నావ్.. లీ‌ిలీ పార్టీ అభ్యర్థి లీలిది గా నిలబడితే నువ్వు ఎందుకు తప్పించుకున్నావ్ నువ్వు ముస్లిమ్స్ కు సపోర్ట్ చేస్తున్నావా.. హిందువులకు సపోర్ట్ చేస్తున్నావా తెల్చుకో అసలు ని మేనల్లుని రామ్ చేస్తున్నావ్.. 11 కోట్లు ఇవ్వలేదు అన్నావ్ గిరిజన యూనివార్సిటీ కి 900 కోట్లు ఇచ్చారు.. రామప్ప కు 60 కోట్లు ఇచ్చారు. 240 కోట్లు పెట్టి రోడ్లు.. టెక్స్ టైల్స్ పార్క్ కు 200 కోట్లు ఇచ్చాడు.. తెలంగాణ వచ్చాక నీకు వచ్చిన సీట్లు 65 నిన్ను తలదాన్నే పార్టీ తీరిశి పార్టీ... కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తే నువ్వు మోసం చేస్తే వాడు నీమీద నువ్వు వానిమీద నిందలు.. రాష్టంలో 15 ప్రాజెక్టు లు మోడీ గారు ఇచ్చారు వద్దంటే 33 మెడికల్ కాలేజీ లు పెట్టినావు డబుల్ ఇంజన్ సర్కార్ ఎక్జాడా ఉన్నారు.. తి.లీళీ ఎవరిచ్చారు... నర్సంపేట లో మెడికల్ కాలేజ్ కి హరీష్ రావు పౌండషన్ వేయలేదా..



# మర్కజీ ఉన్నత పాఠశాలలో 5 రోజుల ఉచిత వేసవి శిక్షణా శిబిరం

*ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం ఏప్రిల్ 28:*

జన విజ్ఞాన వేదిక, హన్మకొండ జిల్లా బాధ్యులు మర్కజీ ఉన్నత పాఠశాల యందు వారి సౌజన్యంతో తేదీ 30.4.2025 (బుధ వారం) నుండి 4.5.2025 ( శని వారం) వరకు వేసవి శిక్షణా శిబిరం నిర్వహించనున్నారు ఈ శిబిరం ఉదయం 8 నుండి 11.30 వరకు 6 వ తరగతి నుండి 10 వ తరగతి విధార్థులకు ఉద్దేశింపబడింది. ఈ వేసవి శిక్షణా శిబిరంలో భౌతిక ,గణిత, జీవ శాస్త్ర మెలకువలు, ఆరిగామి, మ్యాజిక్, శాస్త్రవేత్తలచే ముఖాముఖి, యోగ మొదలగు అంశాలలో బోధన ఉంటుంది. చివరగా జూపార్క్ మరియు సైన్స్ సెంటర్ సందర్శన ఉంటుంది. ఈ వేసవి శిబిరంకు హాజరయ్యే విధార్థులు ఒక నోట్ బుక్, ఒక పెన్ను, ఒక నీళ్ల బాటిల్ తమ వెంట తెచ్చుకోవాలి. ఆసక్తి కలిగిన విద్యార్థినీ విద్యార్థులు హాజరు కావడానికి ఈ క్రింది జె వి వి జిల్లా బాధ్యులను సంప్రదించి తమ పేర్లు నమోదు చేసుకోగలరు. కాజీపేట పురుషోత్తం, ప్రెసిడెంట్ (8328026266) మరియు రామంచ బిక్షపతి, ప్రధానకార్యదర్శి (9701681985)

# కెసిఆర్ ఒక నియంతల వ్యవహరిస్తున్నాడు.

**టిఆర్ఎస్ పై ధర్మ యుద్ధం చేద్దాం......**

**బీసీ ఎస్సీ ఎస్టీ ల ప్రజలు బిఆర్ఎస్ పార్తిని సమాధి చేయండి....**

**ధర్మ సమాజ్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యదర్శి బొంకూరి రాజు**

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ధర్మ సమాజ్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యదర్శి బొంకూరి రాజు మాట్లాడుతూ..పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో దళితులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోయారు దళిత ముఖ్యమంత్రి చేస్తానని నమ్మించి మోసం చేశారు మూడెకరాల భూ పంపిణీ చేయడంలో విఫలమయ్యారు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని అమలు చేయకపోగా నిధులను ప్రక్క దారి పట్టించారు రాష్ట్రవ్యాప్తంగా దళిత బంధు అమలు చేయక దళితులను నిరాశపరిచారు పదేళ్లు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం నిరుపేదలు ఎదురు చూసి మనోవేదనకు గురయ్యారు బీసీ ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ ద్వారా యువతకు స్వయం ఉపాధి కల్పించలేకపోయారు బీసీ రిజర్వేషన్స్ 33 శాతం నుండి 23 శాతానికి తగ్గించి బీసీలకు అన్యాయం చేశారు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్స్ అమలు చేసి బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలకు తీరని అన్యాయం చేసింది బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు బహుజన ప్రజలకు ఇంత అన్యాయం చేసిన బిఆర్ఎస్ పార్టీ ఎల్కతుర్తి కేంద్రంలో ఆ పార్టీ నిర్వహించుకున్న రజతోత్సవ సభకు బీసీ, ఎస్సీ ఎస్టీ ప్రజలను లారీలలో బస్సులలో పశువుల సంతకు తరలించినట్టుగా తరలించి శక్తి ప్రదర్శన చేసుకోవడం అత్యంత హేయమైన చర్య అని అన్నారు బహిరంగ సభలకు మా బహుజన ప్రజలు కావాలి కానీ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవికి కీలక పదవుల్లో నాయకత్వానికి పాతికేళ్లలో కనీసం ఒక్కసారి కూడా బీసీ ఎస్సీ ఎస్టీ నాయకులకు ఇవ్వకపోవడాన్ని బట్టి బిఆర్ఎస్ పార్టీలో రాజకీయ ప్రజాస్వామ్యం లేదని అది కుటుంబ పార్టీ అని విమర్శించారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేసిన ఉద్యమంలో విద్యార్థులు బహుజన ప్రజల ఆత్మ బలిదానాల పునాదుల మీద టిఆర్ఎస్ పార్టీ ప్రాణం పోసుకుంది ఈ సందర్భంగా అన్నారు. డాక్టర్ విశారదన్ మహరాజ్ నాయకత్వంలో బహుజన ప్రజల సమస్యలపై నిరంతరం ప్రభుత్వంపై పోరాటం చేస్తూ ప్రజాక్షేత్రంలో ఒక లక్ష కిలోమీటర్ల రథయాత్ర ప్రారంభించి అణగారిన వర్గాల ప్రజలతో మమేకమై చైతన్య పరుస్తూ బహుజన ప్రజలచే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సిద్ధాంతంతో కాన్సిరాం యుద్ధ విధానంతో లభిస్తుందని ఈ సందర్భంగా బొంకూరి రాజు అన్నారు.



# కాశ్మీర్ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేయాలి

**సిఐటియు ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ**

**సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్**

*ఏప్రిల్ 28, ప్రభాతవార్త హనుమకొండ టౌన్ :*

జమ్మూ కాశ్మీర్ లోని పహేల్గా లో 28 మంది పర్యాటకులను అతి దారుణంగా కాల్చి చంపిన ఘటన పై సమగ్ర దర్యాప్తు జరిపించి, ఉగ్రవాదులను కఠినంగా శిక్షి ంచాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పహేల్గంలో ఉగ్రవాదుల చేతిలో మరణించిన మృతులకు సోమవారం రాత్రి హనుమకొండ చౌరస్తా నుండి అశోక జంక్షన్ వరకు క్యాండిల్ ర్యాలీని నిర్వహించి నివాళులు అర్పించారు.. హింస వద్దు శాంతి ముద్దు, ఉగ్రవాదం నశించాలి, ప్రపంచ శాంతి వర్ధిల్లాలి, అంటూ దారి పొడుగునా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాగుల రమేష్ మాట్లాడుతూ బాధిత కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. కాశ్మీర్ ఘటనలో ఇంటెలిజెన్స్, భద్రతా నిఘా వైఫల్యం వల్లనే ఈ ఘటన జరిగిందని దీనికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. ఉగ్రవాద నిర్మూలనకు బిజెపి చెపుతున్న మాటలకు సంబంధం లేదని దీంతో అమాయకమైన పర్యటకులు, ప్రజలు బలవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, సిఐటియు జిల్లా అధ్యక్షులు టి ఉప్పలయ్య మాట్లాడుతూ కాశ్మీర్ లో శాంతి భద్రతలను నెలకొల్పడంలో బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు, తక్షణమే కాశ్మీర్లో శాంతి భద్రతలు నెలకొల్పాలని కాశ్మీర్ లో ఉగ్రవాదుల దుశ్చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఆఫీస్ బేరర్స్ బొట్ల చక్రపాణి, మెట్టు రవి, బి.మహేష్, ఎన్.రజిత, యాస బాబు, మంద మల్లేశం, బోట్ల కుమార్, ఎండి యాకూబ్, తదితరులు పాల్గొన్నారు.

